

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**టీడీపీ హయాంలోనే ముస్లింలకు భద్రత, సంక్షేమం**

- ఇఫ్తార్ విందులో చంద్రబాబు

5



# సునీత ప్రశ్నలపై జగన్ నోరు విప్పాలి

## కదిరి ప్రజాగళం సభలో చంద్రబాబు సవాల్

- చైతన్యవంతులైన రాష్ట్రప్రజలు హత్యారాజకీయాలను క్షమించరు
- పరదాల మాటున బస్సు యాత్ర చేస్తే ప్రజల సమస్యలు తెలుస్తాయా?
- రాష్ట్రాన్ని కాపాడుకునే లక్ష్యంతోనే టీడీపీ, జనసేన, బీజేపీల పొత్తు
- జగన్‌రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని కూలదోయడానికి జనమంతా సిద్ధం

2

72

### కౌంట్‌డౌన్ కామెంట్రీ



నా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ముందా జగన్? అంటూ రాప్తాడు ప్రజాగళం వేదికనుంచి చంద్రబాబు విసిరిన సవాళ్లతో జగన్ ఆత్మరక్షణలో పడినట్టయ్యింది. 'మేమంతా సిద్ధం' సభల నుంచి జగన్ సమాధానమిస్తాడో, ముషిముషి నవ్వుల్తో సరిపెడతాడో చూడాలి.

జ.మో.రె పాలనపై
చంద్రబాబు ప్రశ్నలు!
జలగన్నకు గుండెలలో
దిగునుకదా గుణపాలు!!

ఏ మాటకు ఆ మాటే
జగను నోట లేదు మాట!
ఆ-మాటా.. ఈ-మాటపై
'షాడో'లదె స్పందనట!!

వెర్రిమొహాలన్ని ఎగిరి
ఎవరెస్టును తాకలేవు..
'గాలి'గాళ్ల సవాళ్లన్ని
బాబు ముందు నిలవబోవు..!!

ఓటమినే వెతుక్కుంటు
వెళ్తున్నడు ఒంటరి!
విధ్వంసపు వైరాగ్యం
ముసురుకున్న డింగరి!!

-మహాదేవ

## దొంగలే దొంగ.. దొంగ అని అరుస్తున్నారు



- దొంగ పాలకులను రానున్న ఎన్నికల్లో ఓడించాలి
- చంద్రబాబు వస్తేనే రాష్ట్రానికి మంచిరోజులు
- నూజివీడు పర్యటనలో భువనేశ్వరి

6

సీమకు గోదావరి

## జలాలిస్తా

- జగన్ కట్టుకథలు నమ్మితే మునిగిపోతాం
- రాప్తాడు ప్రజాగళంలో తెదేపా అధినేత చంద్రబాబు

3

## దళిత ద్రోహి జగన్

- దళితుల సంక్షేమ పథకాలు నిర్వీర్యం
- దగా, దోపిడీలపై ప్రతి గడపా చర్చించాలి
- 'ప్రజాగళం' సభలో చంద్రబాబు పిలుపు

- వివరాలు 4 పేజీలో..

ఎన్నికల అక్రమార్కులపై

## కూటమి నేతల ఫిర్యాదు

తాయిలాల గిడ్డంగులపై మౌనం వహిస్తున్న తిరుపతి కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలనిని సీఈఓకు వినతి

- వివరాలు 9 పేజీలో..

## ఓటమి భయంతోనే అవాకులు చెవాకులు

- సజ్జలపై మండిపడ్డ టీడీపీ నేత షరీఫ్
- సీఎం క్యాంపు కార్యాలయానికి కంటెయినర్ ఎందుకు వెళ్లిందో ఈసీ విచారణ జరపాలి

- వివరాలు 8 పేజీలో..

తుస్సుమన్న

## జగన్ బస్సు యాత్ర

- ప్రసంగం మొదట్లోనే పారిపోతున్న ప్రజలు
- బలవంతంగా బస్సుల్లో తెచ్చినా హాజరు పలచన
- చేసింది చెప్పుకోలేక ప్రతిపక్షాలపై ఆరోపణలు

- వివరాలు 7 పేజీలో..

చైతన్యరథం

# సునీత ప్రశ్నలపై జగన్ నోరు విప్పాలి

## కదిరి ప్రజాగళం సభలో చంద్రబాబు సవాల్

- చైతన్యవంతులైన రాష్ట్రప్రజలు హత్యారాజకీయాలను క్షమించరు
- పరదాల మాటున బస్సు యాత్ర చేస్తే ప్రజల సమస్యలు తెలుస్తాయా?
- రాష్ట్రాన్ని కాపాడుకునే లక్ష్యంతోనే టీడీపీ, జనసేన, బీజేపీల పొత్తు
- జగన్‌రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని కూలదోయడానికి జనమంతా సిద్ధం

కదిరి(చైతన్యరథం): వైఎస్ వివేకా కుమార్తె సునీత తెలంగాణ హైకోర్టు వద్ద విలేకరుల సాక్షిగా అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము, ధైర్యం జగన్‌రెడ్డికి ఉన్నాయా అని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సూటిగా ప్రశ్నించారు. శ్రీసత్యసాయి జిల్లా కదిరిలో గురువారం ప్రజాగళం సభకు భారీగా తరలి వచ్చిన ప్రజలనుద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ... పులి వెందులలో వైఎస్ వివేకాపై వేసిన గొడ్డలి వేటు శబ్దం సమీపంలో ఉన్న కదిరికి వినిపించింది... వివేకాను ఎవరు, ఎందుకు, ఎలా చంపారో ఆనాటి ఆక్రందనలు విన్న కదిరి ప్రజలే సాక్ష్యం అన్నారు. చిన్నాన్న అంటే తండ్రితో సమానం, బంధాలు, బంధుత్వాలకు మీకు అర్థం తెలుసా? చిన్నాన్న చనిపోతే ఆ చావు వెనక ఉన్న కుట్రలను ఇప్పటి వరకు నిర్ధారించలేదు. న్యాయం కోసం పోరాడుతున్న చిన్నాన్న కుమార్తె పైనే నిందలు వేయడం న్యాయమా? మీ చెల్లి కోర్టు చుట్టూ తిరుగు తుంటే అన్నగా మీకు బాధ్యత లేదా? చిన్నాన్న చని పోయి ఐదేళ్లవుతున్నా మీ ప్రభుత్వం ఏం చేసింది? అధికారంలో ఉన్న మీరు చేయాల్సిన పని సరిగా చేయకపోవడం వల్లే ఆమెకు న్యాయం చేయాలని నేను మాట్లాడాల్సి వస్తోందని చంద్రబాబు అన్నారు.

### వివేకా హంతకులకు జగన్ రక్షణ

వివేకాను హత్య చేసిన వారికి ముఖ్యమంత్రి రక్షణ కల్పిస్తున్నారు. వివేక హత్య వెనుక అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ఉన్నారని ప్రధాన నిందితుడు చెబుతున్నారు. గతంలో మీరు సీబీఐ విచారణ కోరారు... ఇప్పుడు మీరే వద్దంటున్నారు. చిన్నాన్నను చంపిన నిందితుడికి ఓటు వేయమని అడగడం తప్పు కదన్నా అని చెల్లి మిమ్మల్ని అడుగుతోంది. నేను పోరాడేది న్యాయం కోసం, మీలాగా పదవుల కోసం కాదని సొంత చెల్లి సునీత అడిగే ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలి. జగన్ రెడ్డి నేరాలు, ఘోరాలు చేసి వాటిని మన పైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నాడు... చైతన్యవంతమైన రాష్ట్రప్రజలు జగన్ హత్యా రాజకీయా లను క్షమించరు...వాటిపై పోరాడేందుకు మనమంతా సిద్ధం కావాలి, అన్యాయానికి గురైన ఆడబిడ్డకు మన మందరం అండగా నిలబడాలని చంద్రబాబు పిలుపు నిచ్చారు. చిన్నాన్నను చంపేశారంటూ మళ్లీ నంగనాచి లా మాట్లాడుతూ జగన్ కొత్త డ్రామా మొదలెట్టాడు. బాబాయిని చంపింది ఎవరో రాష్ట్రప్రజలందరికీ తెలుసు. జగన్‌రెడ్డి మాత్రం బాబాయిని చంపిందెవరో దేవుడికే తెలుసంటున్నాడు. ఇడుపులపాయలో వైఎస్ సమాధి వద్దకువెళ్లి, చిన్నాన్నను చంపిన వాడిని పక్కన పెట్టుకుని జగన్ రెడ్డి అబద్ధాలు ఆడాడు. ఇలాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా మనకు కావాలా అని చంద్రబాబు ప్రశ్నించారు.



### మైనారిటీల విషయంలో
### దుష్ప్రచారాన్ని నమ్మొద్దు!

మైనారిటీల విషయంలో కూటమిపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దు. ఇది రంజాన్ మాసం. దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్. ఖురాన్ పేదలకు సహాయం చేయమని చెబుతోంది. ఆ సిద్ధాంతాన్నే తెలుగుదేశం నమ్ముతోంది. ఎన్డీఏలో వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 13 జిల్లాలలో ఉర్దూను రెండవ అధికార భాషగా చేశాం. హైదరాబాద్‌లో ఉర్దూ యూనివర్శిటీ తీసుకొచ్చాం. హజ్‌హౌస్ కట్టి జిద్దాకు విమాన సౌకర్యాలు ఏర్పాటు చేశాం. మైనారిటీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన నేత నందమూరి తారక రామారావు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వచ్చిన తర్వాత కర్నూలు వేదికగా ఉర్దూ యూనివర్శిటీ కట్టాం. కడప, విజయవాడలో హజ్‌హౌస్‌లు నిర్మిం చాం. మైనారిటీ విద్యార్థులు విదేశాల్లో చదువు కునేందుకు కొన్ని వేల కోట్లు ఖర్చు చేశాం. మైనారిటీ ఆడబిడ్డల పెళ్లిళ్లకు రూ.176 కోట్లు ఖర్చు చేసి 33 వేల మందికి ఆర్థిక సహాయం చేశాం. రంజాన్ తోఫా, దుల్హన్, దుకాన్, మకాన్ పథకాలు తీసుకొచ్చాం. మైనారిటీలకు ఆర్థికసహాయం చేశాం. ఈ రాష్ట్రాన్ని కాపాడు కోవడానికే బీజేపీ, జనసేనలతో జతకట్టాం. జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది. రూ.12 లక్షల కోట్లు అప్పు చేశారు. రాష్ట్రాన్ని బాగు చేయాలంటే అందరం కలిసుండాలి. అందుకే అందరం కలిసి మీ ముందుకొచ్చాం. ఐదేళ్లపాటు కేంద్రంలో ఎన్డీఏకు అన్ని విధాల సహకరించి ఇప్పుడు జగన్ నాటకాలాడుతు న్నాడు. తెలుగుదేశం ఎన్డీఏలో ఉన్నప్పుడు మైనారిటీలకు ఏనాడూ అన్యాయం జరగలేదు. ఎప్పుడో 4 శాతం రిజర్వేషన్లు పెట్టి వదిలేస్తే, 2014 నుంచి అనేకమంది లాయర్లను పెట్టి వాటిని కాపాడేందుకు కృషి చేసిన పార్టీ తెలుగుదేశం. కదిరిలో ముస్లింలు, హిందువులు అందరూ ఉన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే బీజేపీతో మా కలయిక అని చంద్రబాబు స్పష్టం చేశారు.

### కదిరిని పారిశ్రామికంగా అభివృద్ధి చేద్దాం

కదిరిని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం. ఇక్కడి ప్రజలు బెంగళూరు, చెన్నైకు ఉద్యోగాల కోసం వలస వెళ్లకుండా వారు ఇక్కడే ఉద్యోగాలు చేసుకునేలా చర్యలు తీసుకుంటాం. యువకులకు వర్క్ ఫ్రం హోం విధానం తీసుకొస్తాం. వారు ఇంటి దగ్గర కూర్చుని ప్రపంచ కంపెనీలలో పనిచేసే విధంగా చేస్తాం. మండల హెడ్ క్వార్టర్‌లలో వర్క్ స్టేషన్లు పెడుతాం. ఉద్యోగాల కోసం ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేదు. వర్క్‌వల్ విధానం తీసుకొస్తాం. కదిరి బైపాస్ రోడ్డును పూర్తి చేస్తాం. పాలిటెక్నిక్ కాలేజీ నుంచి రాయచోటి రోడ్డు మీదుగా మదనపల్లి రోడ్డుకు అనుసంధానం చేసి కదిరి ఔటర్ రింగ్ రోడ్డు కూడా తీసుకొస్తాం. కదిరిలో అసంపూర్తిగా ఉన్న ఉర్దూ, మైనార్టీ పాఠశాలను, పాలిటెక్నిక్ కళాశాలను పూర్తి చేస్తాం. మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, హాస్టల్ నిజాంవలీ కాలనీ, ఫారెన్ స్కూల్ సమీప నిర్మాణాలను వాడుకలోకి తెస్తాం. కదిరిలో సీసీ రోడ్ల నిర్మాణ పనుల పెండింగ్ బిల్లులు చెల్లిస్తాం.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడతాం. ఆధునిక వసతులతో హిందూ శ్మశానవాటిక నిర్మిస్తాం. కదిరిలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి నిరుద్యోగాన్ని నిర్మూలిస్తాం. కోల్డ్ స్టోరేజ్, టమోటా ప్రోసెసింగ్ యూనిట్లు ఏర్పాటును పరిశీలిస్తాం. కదిరిలో ఇంజనీరింగ్ కాలేజీ, నంబులపూలకుంట, గాండ్లపెంటలో జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేస్తాం. వ్యవసాయకూలీలకు ఉపాధిహామీ పథకంతో అనుసంధానం చేసే అంశంపై కేంద్రంతో మాట్లాడుతాం. ఉద్యోగస్తులకు మొదటితారీఖునే జీతం ఇస్తాం. జిల్లాలో మొట్టమొదటిసారిగా వడ్డెర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వడ్డెర సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించాం. భవిష్యత్తులో వడ్డెర్లకు చట్టసభల్లో ప్రాతినిథ్యం కల్పిస్తాం. ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. మీరు కూడా 46 రోజులు కష్టపడి దోపిడీ చేసే వైసీపీ పాలను తరిమికొట్టి మీ ద్వారా సంపద సృష్టించి పేదలకు అండగా నిలిచేది ఎన్డీఏ కూటమి. పేదవాళ్లను అప్పుల ఊబిలోకి నెట్టే పార్టీల వల్ల ఎలాంటి ఉపయోగం లేదు. ఈ రాష్ట్రంలో గత ఐదేళ్లలో జగన్ మోహన్ రెడ్డి తప్ప ఎవరూ బాగుపడలేదు. ఇసుక, మద్యంలో ముడుపులు, ఖనిజ సంపద దోపిడీ, ఎక్కడ చూసినా సెటిల్మెంట్లు. ఇవన్నీ ఆలోచించి ఓటేసి ఎన్డీఏ కూటమిని అఖండ మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

### విచ్చలవిడిగా గంజాయి జగన్‌రెడ్డి పుణ్యమే

కదిరిలో సైతం గజాయి విచ్చలవిడిగా దొరకడం జగన్ రెడ్డి పుణ్యమే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో కదిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా గంజాయి లేకుండా చేసే బాధ్యత తీసుకుంటా. మెగా డీఎస్సీపై నా మొదటి సంతకం చేస్తా. రెండు, మూడు నెలల్లో డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేసి ఉద్యోగాలు ఇస్తా. ముఖ్యమంత్రిగా 14 ఏళ్లు ఉంటే 8 సార్లు డీఎస్సీ ఇచ్చి 1.50 లక్షల టీచర్ ఉద్యోగాలు ఇచ్చా. ఎన్టీఆర్ మూడు సార్లు డీఎస్సీలు ఇచ్చారు. కానీ జగన్ రెడ్డి ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ ఇవ్వలేదు. యువత తరపున నేనడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం జగన్ రెడ్డికి ఉందా? మహిళలకు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ఆస్తిలో సమాన హక్కు ఇచ్చింది ఎన్టీఆర్. మహిళల కోసం పద్మావతి యూనివర్శిటీ ఏర్పాటు తెచ్చారు. పొదుపు సంఘాలు, వంట గ్యాస్, కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. మరలా ఇప్పుడు మహిళలను ముందుపెట్టి వారి ద్వారా కుటుంబాలను పైకి తీసుకొస్తాం. మహిళలు చదువుకుంటే ప్రపంచాన్ని శాసిస్తారు. అన్నదాత కింద ప్రతీ రైతుకు రూ.20 వేలు ఇస్తాం. బిందు సేద్యం, సబ్సిడీలు, హార్టికల్చర్ కు ప్రోత్సాహం ఇస్తాం. జగన్ రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు. జగన్ రెడ్డి అహంకారానికి త్వరలో ఫుల్ స్టాప్ పడుతుంది. తాడేపల్లిప్యాలెస్ పాపాలపుట్టను త్వరలో ప్రజలు బద్దలు కొడతారని చంద్రబాబు స్పష్టం చేశారు.





### నేటి చంద్రబాబు 'ప్రజాగళం' యాత్ర షెడ్యూల్

అమరావతి, చైతన్యరథం: ఎన్నికల ప్రచారంలో భాగంగా 'ప్రజాగళం' యాత్ర నిర్వహిస్తున్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం నంద్యాల, నెల్లూరు జిల్లాల్లో పర్యటించనున్నారు. గురువారం రాత్రి కదిరిలో బస చేసిన చంద్రబాబు శుక్రవారం ఉదయం 10.10 గంటలకు హెలీ కాఫ్టర్‌లో బయల్దేరి నంద్యాల జిల్లా బనగానపల్లె చేరుకుంటారు. ఉదయం 11 గంటల నుండి 12.30 గంటల వరకు బనగానపల్లెలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ సెంటర్‌లో సభ నిర్వహిస్తారు. అనంతరం అక్కడ నుండి బయల్దేరి మధ్యాహ్నం 2గంటల 50 నిమిషాలకు నెల్లూరు జిల్లా కావలి చేరుకుంటారు. మధ్యా హ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలున్నర గంటల వరకు కావలిలోని బేకరి సెంటర్‌లో ఎన్టీయార్ విగ్రహం వద్ద సభ నిర్వహిస్తారు. అనంతరం అక్కడ నుండి బయల్దేరి సాయంత్రం 5 గంటల 20 నిమిషాలకు నెల్లూరు జిల్లాలోని వింజమూరు గ్రామానికి చేరుకుంటారు. సాయంత్రం 5 గంటల 30 నిమిషాల నుండి రాత్రి 7గంటల 30నిమిషాల వరకు వింజమూరు బస్‌స్టాండ్ వద్ద నిర్వహించే బహిరంగసభలో పాల్గొంటారు.అనంతరం వింజమూరులోని ఎస్.వి.కన్వెక్షన్ సెంటర్‌లో రాత్రికి బస చేస్తారు.

# సీమకు గోదావరి జలాలిస్తా

- ఉద్యానపంటలతో అద్భుతాలు సృష్టిద్దాం
- అనంతను ప్రపంచంతో అనుసంధానిస్తా
- 90శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్
- రైతును రాజు చేసే పూచీ నాదీ..
- సాగునీటి ప్రాజెక్టులకు పూర్తి ప్రాధాన్యత
- బాబు వస్తే.. జాబు గ్యారెంటీ
- యువతకు 5 ఏళ్లల్లో 20 లక్షల ఉద్యోగాలు
- మెగా డీఎస్సీపైనే తొలి సంతకం పెడతా
- బీసీల బాగుకు సిద్ధమైన 'డిక్లరేషన్'
- జగన్ కట్టుకథలు నమ్మితే మునిగిపోతాం
- రాప్తాడు ప్రజాగళంలో తెదేపా అధినేత చంద్రబాబు



రాప్తాడు (చైతన్య రథం): రాళ్లసీమగా మారిన రాయలసీమపై గోదావరి గలగలలు వినిపిస్తానని తెలుగుదేశం జాతీయాధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అచెంచల విశ్వాసంతో ప్రకటించారు. గోదావరి జలాలు రాయలసీమకు తీసుకువచ్చి, ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే బాధ్యత టీడీపీ, ఎన్డీయే తీసుకుంటుందని హామీ ఇచ్చారు. 'నీళ్లొస్తే పరిశ్రమలొస్తాయి. ఉద్యానపంటలొస్తాయి. పంట ఫలాలతో రైతు ఆదాయం పెరుగుతుంది. దాంతో ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆ సొమ్మును సంక్షేమానికి ఖర్చు చేయొచ్చు. సంపద సృష్టించడం తెలిసినపార్టీ టీడీపీ విజన్ ఇదీ' అని చంద్రబాబు అశేష జనవాహిని కేరింతల మధ్య ప్రకటించారు. రాష్ట్రానికి సంపద వరప్రదాయిని పోలవరం ప్రాజెక్టును దాదాపు పూర్తిచేస్తే, మిగిలిన పనులు కూడా పూర్తిచేయలేని అసమర్థ జగన్ ప్రభుత్వం ప్రాజెక్టును గోదారి పాల్జేసిందని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాగళం ఎన్నికల యాత్రలో భాగంగా గురువారం తొలి సభను రాప్తాడులో నిర్వహించారు. ప్రజాగళానికి పోటెత్తిన జనాన్ని ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ -సీమ సమస్యలు సంపూర్ణంగా పరిష్కారం కావాలంటే సైకిల్‌కు, దాని మిత్రపక్షాలను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతపురం నుంచి మహబూబ్‌నగర్ వరకూ తీవ్ర కరవు నెలకొని ప్రజలు వలసలు పోతున్న దైన్యాన్ని చూడలేకే - దివంగత ఎన్టీఆర్ హంద్రీనీవాను ప్రారంభించారని గుర్తు చేశారు. సీమ జిల్లాల కరవును ఎదుర్కోడానికి తెలుగుదేశం పార్టీ ఆదినుంచీ నీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కృష్ణా జలాలు అనంతపురానికి తెచ్చే ఆలోచనతో 2014లోనే జీడిపల్లి, చెర్లోపల్లి, మారాల ప్రాజెక్టు పూర్తిచేశామని గుర్తుచేశారు. నీటి సౌకర్యంలేని రాష్ట్రానికి ఎలా వచ్చేదంటూ కియా యాజమాన్యం ప్రశ్నించినపుడు-ఆర్నెల్ల కాలంలో యుద్ధప్రాతిపదికన గొల్లపల్లి ప్రాజెక్టు పూర్తిచేసి.. కియా కార్ల పరిశ్రమ ఇక్కడ వేళ్లూనుకునేలా చర్యలు తీసుకున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని చంద్రబాబు స్పష్టం చేశారు. పేరూరు సహా ప్రతిజిల్లాలో ప్రతీచెరువుకూ నీళ్లివ్వాలనుకోవడం తప్పా? అని చంద్రబాబు నిలదీశారు. ఉద్యాన(పండ్ల తోటలు,కూరగాయలు) పంటలను అభివృద్ధిచేసి అనంతను ప్రపంచంతో అనుసంధానించే ఉద్దేశంతో 90శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్‌ను అందుబాటులోకి తెచ్చింది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. అందుకోసం ఎన్నో చెక్‌డ్యాంలు, పంటకుంటలు తవ్వించామని, అవన్నీ వైసీపీ ప్రభుత్వంలో ఉన్నాయా అని ప్రశ్నించారు. 2019లో పోటుగాడు వస్తాడని నమ్మి మోసపోయారన్నారు. 52 స్థానాల్లో 49స్థానాలు వైసీపీకి ఇస్తే.. ఆ ప్రభుత్వం ఏం ఒరగబెట్టిందని నిలదీశారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం టీడీపీ హయాంలో నీటి ప్రాజెక్టుల కోసం 68వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెబుతూ.. ఒక్క సీమ ప్రాజెక్టులకే 12వేల కోట్లు వెచ్చించిన విషయాన్ని గుర్తు చేశారు. ఐదేళ్ల పదవిలో వున్న జగన్ 2వేల కోట్లు కూడా వెచ్చించలేదని వివరిస్తూ..సాక్షిపత్రిక ప్రకటనకు ఇచ్చినమొత్తంపాటి సొమ్ములు కూడా సీమ రైతుల కోసం ఖర్చుచేయని దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని దుయ్యబట్టారు. సీమవాసులు పునరాలోచన చేసి, 52స్థానాల్లోనూ టీడీపీని గెలిపించాలని చంద్రబాబు విజ్ఞప్తిచేశారు. జగన్‌రెడ్డి ఒక సైకో అయితే,సీమ సెగ్మెంట్లలో పిల్లసైకోలు తయారయ్యారని..ఫ్యాన్‌కు ఓటేసిన వాళ్లు నేడు అదే ఫ్యాన్‌కి ఉరేసుకోవాల్సిన పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు.

## జగన్ ఏం ఉద్ధరించాడు..?

ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానని ఢంకాబజాయించిన జగన్-అధికారంలోవున్న ఐదేళ్లలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి బిల్లులు డబుల్ చేశాడన్నారు. ఐదేళ్లలో ఒక్కో కుటుంబంపై గరిష్టంగా 30వేల రూపాయల భారం పడిందన్నారు. తెదేపా హయాంలో ఒక్కసారీ విద్యుత్ ఛార్జీలు పెంచలేదన్నారు. సమర్థ పాలనకీ, అసమర్థుడికీ అదే తేడా అంటూ జగన్‌ను ఎద్దేవా చేశారు. జగన్ హయాంలో మోటార్లకు మీటర్లు బిగించి రైతు మెడకు ఉరితాడు తగిలిస్తే.. కూటమి ప్రభుత్వ పాలనలో రైతుకు మంచి రోజులు వస్తున్నాయని ధైర్యం చెప్పారు. అవసరమైతే పొలాల్లోనే విద్యుదుత్పత్తి సాగించి, మీరు వాడుకోగా మిగిలింది ప్రభుత్వానికి అమ్ముకునే అద్భుతప్రణాళికలు అమలు చేయనున్నట్టు చెప్పారు.

మద్యపాన నిషేధం తరువాతే ఓటడుగుతానని దాంబికాలు పలికిన జగన్-ఐదేళ్ల పాలనలో నాసిరకం మద్యంతో ప్రజారోగ్యంతో చెలగాటమాడిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. తాగుడుని తగ్గించడానికే ధరలు పెంచానని కొత్త నిర్వచనాలు చెప్పిన జగన్, నాసిరకం మందుపోసి ఒక్కో వ్యక్తినుంచి ఏడాదిలో రూ.18 నుంచి 36వేలు అదనంగా గుంజుకున్నాడని లెక్కలు వివరించారు. జనం రక్తాన్ని జలగలా పీల్చేసిన జగన్.. మహిళల తాళిబొట్లు తెంచిన దుర్మార్గుడని దుయ్యబట్టారు. మద్యం అలవాటున్న కుటుంబాలు పునరాలోచన చేయాలన్నారు. ప్రకృతివరమైన ఇసుక నుంచీ 'తైలం' పిండుకున్న వైకాపా దొంగలు..ఐదేళ్ల దోపిడీతో భవన నిర్మాణ రంగాన్ని కుదేలుపర్చారన్నారు. బతుకు దెబ్బతిన్న కూలీలు, చిన్నచిన్న కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకున్న ఉదంతాలున్నాయని,ఇలా రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు దెబ్బతిన్నాయన్నారు. జగన్ అసమర్థ నిర్ణయాల కారణంగా పెట్రోల్, డీజిల్ ఆదాయం పొరుగు రాష్ట్రాలకు పోతోందన్నారు. నిత్యావసరాల ధరలు దారుణంగా పెరిగాయని, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ హామీలిచ్చి ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. అనంతపురంలో ఒక పరిశ్రమ పెట్టారా? ఒక్కరికైనా ఉద్యోగం ఇచ్చారా? అంటూ వైసీపీ సర్కారు వైఫల్యాలపై చంద్రబాబు విరుచుకుపడ్డారు. అందుకే చెప్తున్నా-జాబు రావాలంటే బాబురావాలి అని ధైర్యంగా ప్రకటించుకున్నారు.

తెదేపాహయాంలో కియామోటార్లు వచ్చింది. వైసీపీ హయాంలో జాకీ పరిశ్రమ పారిపోయింది. అదీ-తెదేపాకు,వైసీపీకివున్న వ్యత్యాసమంటూ వ్యాఖ్యానించారు. దేశంలోని నిరుద్యోగుల్లో ఎక్కువశాతం ఏపీలోనే ఉన్నారని, బిడ్డకు మంచి ఉద్యోగంరావాలని ఏ తల్లిదండ్రులైనా ఆశపడతారని, అయితే నేడు యువతకు ఉద్యోగాలు కరవైన దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. నాలెడ్జ్‌లో ప్రపంచానికి తెలుగువారిని పంపిన ఘనత తెలుగు దేశానిదైతే, నిరుద్యోగులను పెంచినఘనత జగన్‌రెడ్డిదంటూ ఎత్తిపొడిచారు. యువత ఉన్నతమైన కలలు కంటుంటారు. వాటిని నెరవేర్చుకునే అవకాశం మనం కల్పించకపోతే, నిరుత్సాహానికి గురై వ్యసనాలబారిన పడతారని చంద్రబాబు హెచ్చరించారు. అలాంటిపరిస్థితి జగన్‌పాలనాహయాంలో చూశామని అంటూ.. జాతిని నిర్వీర్యం చేసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని దుయ్యబట్టారు.

## ఇవీ ప్రభుత్వ వరాలు..

ఆడబిడ్డ నిధి పథకం కింద ప్రతి కుటుంబంలోని ఆడబిడ్డకూ ప్రతి నెలా రూ.1500 అందిస్తామన్నారు. ఒక కుటుంబంలో ఎంతమంది ఆడబిడ్డలుంటే అందరికీ పథకంకింద సాయం అందుతుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే-ప్రతి కుటుంబంలో ప్రతి విద్యార్థికీ తల్లికి వందనం పథకం కింద ఏటా రూ.15వేలు ఇస్తామన్నారు. ఎంత మంది విద్యార్థులుంటే అందరికీ ఇది వర్తిస్తుందని చెబుతూ.. అమ్మఒడి పథకం కింద జగన్‌రెడ్డి ఇదే తరహా హామీనిచ్చి దారుణంగా దగా చేశాడని గుర్తు చేశారు. జనాభా మన సంపద, మీరు పిల్లల్ని చదివిస్తే ప్రపంచాన్ని జయిస్తారు. కుటుంబాలను కళ్లలో పెట్టుకుని చూసుకునే శక్తి మాతమ్ముళ్లకుంది అంటూ చంద్రబాబు సభికులను ఉత్సాహపర్చారు. దీపం పథకం కింద ఏటా 3 సిలెండర్లు మహిళలకు ఇస్తామని, ఎర్రబస్సుల్లో ఉచితప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని మహిళా శక్తిని ప్రపంచంలోనే అత్యంత శక్తివంతంగా తీర్చిదిద్దే ప్రణాళిక అమలు చేస్తామని, పరిశ్రమలు తీసుకువచ్చి ఏటా 4లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగం వచ్చే వరకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని, తొలి సంతకం మెగా డీఎస్సీ మీదే పెడతా నని, అనంతపురానికి వెళ్లే పనిలేకుండా రాప్తాడులోనే పనిచేసేలా ఉద్యోగ పథకాలు రూపొందిస్తామని హామీఇచ్చారు. మంచి నీటి రక్షణపథకం కింద కుళాయి ద్వారా నీళ్లిస్తామన్నారు. బీసీలంటే అత్యంత ప్రీతి పాత్రం. 50ఏళ్లకే పెన్షన్, బీసీలకు రక్షణచట్టం, బీసీల కోసం స్పెషల్ సబ్ ప్లాన్, ఆంక్షలు లేకుండా మొదటి తారీఖున రూ.4వేలు పింఛన్ ఇచ్చే 'డిక్లరేషన్' సిద్ధం చేసి ఉంచామన్నారు. పింఛన్ పథకాన్ని ఎన్టీఆర్ ప్రారంభిస్తే.. రూ.200 నుంచి రూ.2000 పింఛన్ పెంచింది తెలుగుదేశం పార్టీయేనన్నారు. రైతులందరికి డ్రిప్ ఇరిగేషన్, సబ్సిడీ పథకాలు తిరిగి అమల్లోకి తెస్తానని, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి రైతును రాజు చేసే బాధ్యత తీసుకుంటామన్నారు.

## ఎవ్వరినీ వదలను..

రాయలసీమకు అన్యాయం చేసిన వాళ్లను ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని చంద్రబాబు హెచ్చరించారు. మా తమ్ముళ్లు పడిన కష్టాలకు వడ్డీతోసహా చెల్లించే బాధ్యత టీడీపీదంటూ, అన్ని ఎంక్వైరీ చేయించి దోషులను శిక్షించే బాధ్యత తీసుకుంటానన్నారు. తోపుదుర్తి బ్రదర్స్ కమీషన్ల దందాను ప్రస్తావిస్తూ..రూ.15 కోట్లకు కక్కుర్తి పడి జాకీ పరిశ్రమను తెలంగాణ పంపేశారన్నారు. అది వచ్చివుంటే వందల మంది మహిళలకు ఉద్యోగాలు వచ్చి ఉండేవన్నారు. ఆటోనగర్ భూములు కబ్జా చేసే కుట్రకుతెరతీశారని, మహిళాడెయిరీలో అవినీతికి పాల్పడ్డారని దుయ్యబట్టారు. ఒకప్పుడు అభివృద్ధిలో ముందున్న రాప్తాడు నేడుఅవినీతి, భూదందాలు, ఇసుక, మట్టి మాఫియాతో కుతకుతలాడిపోతుంది. రాష్ట్రంలో కాంట్రాక్టర్ అవతారం ఎత్తి పనులు చేయకుండా డబ్బులు తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరూరు చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత టీడీపీ తీసుకుంటుందని,అనంతపురంలో సాగునీటి ప్రాజెక్టులనుపూర్తి చేస్తామన్నారు. సోమరవాండ్లపల్లి ప్రాజెక్టుకు భూములిచ్చిన వారికి నష్టపరిహారం అందే చర్యలు తీసుకుంటామని, టమోటా,వేరుశనగ, చీనిలాంటి వాణిజ్యపంటలకు సబ్సిడీ కల్పిస్తామన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటపల్లి సమీపంలో దేవరకొండ ప్రాజెక్టు విషయంలో రైతులకు న్యాయం చేస్తామని,సత్యసాయి శ్రీరామరెడ్డి తాగునీటి పథకం కార్మికులకు జీతాలు చెల్లిస్తామని హామీఇచ్చారు. 'రాబోయేది ఎన్డీఏ ప్రభుత్వం. కేంద్రంలో 410 ఎంపీ సీట్లు, రాష్ట్రంలో 160కిపైగా ఎమ్మెల్యే సీట్లు,25ఎంపీ సీట్లు గెలుస్తాం. జట్టు కట్టింది కూడా రాష్ట్రభవిష్యత్‌ను కాపాడాలనే' అన్నారు. 'ఎన్నికల్లో ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలబడాలి. మీబిడ్డల జీవితాలు బాగుపడాలి. జగన్‌రెడ్డి కట్టుకథలకు మోసపోకుండా.. కూటమిని గెలిపించండి' అంటూ చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## దమ్ముందా జగన్?

**నా ప్రశ్నలకు సమాధానం చెప్పు**

**రాప్తాడు సభలో నిలదీసిన చంద్రబాబు**

సీమలో పుట్టిపెరిగి సీమకే ద్రోహం చేసిన జగన్‌రెడ్డీ.. నేనడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ముందా? అంటూ రాప్తాడు సభలో చంద్రబాబు సవాల్ విసిరారు. తెలుగుదేశంపార్టీ రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా మారిస్తే.. మాఫియాలను పెంచిపోషించి సైకో రాజ్యంగా మర్చింది నువ్వు కాదా? అని ప్రశ్నించారు. 95 శాతం హామీలు అమలు చేశానని చెప్పుకుంటున్న గొప్పలలో వాస్తవముందా? అని ప్రశ్నించారు. అధిక పార్లమెంట్ స్థానాలు అప్పగిస్తే కేంద్రం మెడలువొంచి ప్రత్యేకహోదా తెస్తానని ప్రకటించి, మాటతప్పడం విశ్వసనీయతా? అని నిలదీశారు. దశలవారీగా సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేసిగాని, ఎన్నికలలో ఓట్లడుతానని చెప్పి మడమ తిప్పడం నిజంకాదా? అని ప్రశ్నించారు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పిందీ నువ్వే. యేటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్నదీ నువ్వే. మెగా డిఎస్సీ హామీలు గుప్పించిందీ నువ్వే. విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని డాంబికాలు పలికిందీ నువ్వే. వీటిలో ఏ ఒక్కటైనా నెరవేర్చావా? అని చంద్రబాబు నిలదీశారు. ఇదేగా పదే పదే నువ్వు చెప్పుకుంటున్న విశ్వసనీయత. అసలు నీ మాటలోనైనా విశ్వసనీయత ఉందా? అని చంద్రబాబు తీవ్రస్వరంతో జగన్‌ను నిలదీశారు.

## తమ్ముళ్లా.. పోట్లగిత్తలా!

**యువతలో ఉత్సాహాన్ని నింపిన చంద్రబాబు**

**ప్రసంగానికి యువతరం కేరింతలు**

ఎన్నికల యుద్ధానికి రాప్తాడు రంకె వేస్తోందా? అని సభలోని యువతరాన్ని ఉద్దేశంచి చంద్రబాబు వ్యాఖ్యానించడంతో -కుర్రకారు కేరింతలు కొట్టారు. గంభీరంగా, ఉత్సాహంగా సాగిన చంద్రబాబు ప్రసంగానికి ప్రతిస్పందిస్తూనే ఉన్నారు. 'తెలుగు తమ్ముళ్ల పౌరుషానికి ప్రజల మద్దతు తోడయ్యింది. ఇక తమ్ముళ్లను ఆపడం ఎవరితరం? పోట్లగిత్తల్లా దూసుకుపోతారు?' అంటూ చంద్రబాబు యువతరాన్ని ఉత్సాహపర్చారు. 'ఇది పసుపుజెండా పౌరుషం. తెలుగుదేశం పార్టీ మీకిచ్చిన గుండె ధైర్యం. పరిటాల రవీంద్ర నేర్పిన పోరాట తెగింపు. ఈ సందర్భంలోనే -నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలిచ్చిన పరిటాల రవీంద్రను స్మరించుకుందాం' అని చంద్రబాబు అనగానే పెద్దపెట్టున సభ హర్షధ్వానాలు ప్రకటించింది. 'ఇంక 46 రోజులే ఉంది. మీరంతా రాష్ట్రాన్ని కాపాడే బాధ్యత భుజస్కంధాల మీద పెట్టుకోవాలి' అన్నారు. ప్రజాగళం ఎక్కడ చూసిన సూపర్ డూపర్ హిట్. జగన్‌రెడ్డి 'మేమంతా సిద్ధం' సభలు ఫ్లాప్ షోలు. రాప్తాడులో జగన్ ఎండలో సభ పెడితే ఇంతమంది వస్తారా? డబ్బులు, మద్యం ఇచ్చినా జగన్ సభలకు వైసీపీ కార్యకర్తలు రావడం లేదు -అంటూ బాబు ఎద్దేవా చేశారు. ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకం. అందుకే మూడు పార్టీలు కలిసి బరిలోకి వచ్చాం. రాష్ట్రం కోసం, 5 కోట్ల మంది ప్రజల భవిష్యత్ కోసం కలిశాం. దెబ్బతిన్న రైతాంగం కోసం, మీ బిడ్డల ఉద్యోగాల కోసం, మహిళల రక్షణ కోసం, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం కలిశాం. విధ్వంసమైన రాష్ట్ర పునర్నిర్మాణం కోసం మాకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం. ప్రజా ప్రభుత్వం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. మొన్నటి వరకు బెదిరించారు. కేసులు పెట్టారు. ఇప్పుడు ఎన్నికల కమిషన్ వచ్చింది. ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదు. మీ ప్రాణానికి నా ప్రాణం అడ్డు. జగన్‌ను ఇంటికి పంపుదాం. రాష్ట్రాన్ని బాగుచేసుకుందాం -అని చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసి పేదలను నిరుపేదలుగా మార్చిన అహంకార దుర్మార్గుడి అంతం మాద్దాం అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

చైతన్యరథం

# దళిత ద్రోహి జగన్





- ఊచకోతతో 180మంది దళితుల హత్య
- దళితుల సంక్షేమ పథకాలు నిర్వీర్యం
- దళితుడిని చంపేసి డోర్ డెలివరీ చేస్తారా
- జగన్ హయాంలో దళితజాతికే అవమానం
- మే 13న జగనాసుర వధ తథ్యం
- పోటెత్తిన శింగనమలను చూసి చెప్తున్నా..
- పసుపు గెలుపు, ప్రభుత్వ ఏర్పాటు ఖాయం
- ఐదేళ్ల విధ్వంసాన్ని గుర్తెరిగి ఓటేయండి
- బటన్ నొక్కినదెంత? జగన్ బొక్కినదెంత?
- దగా, దోపిడీలపై ప్రతి గడపా చర్చించాలి
- 'ప్రజాగళం' సభలో చంద్రబాబు పిలుపు

శింగనమల (చైతన్య రథం): ఐదేళ్ల జగన్ పాలనలో దళితజాతి నిర్వీర్యమైపోయిందని, దళితులను ఊచకోత కోసిన జగన్‌ను క్షమించకూడదని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. జగన్‌ను దళిత ద్రోహిగా అభివర్ణించారు. 'ప్రజాగళానికి పోటెత్తిన శింగనమల జనాన్ని చూసి చంద్రబాబు రెట్టించిన ఉత్సాహంతో ప్రసంగించారు. దళితులకు ద్రోహం చేసిన జగన్‌పై తీవ్రస్వరంతో విరుచుకుపడ్డారు. దళితులకు న్యాయం చేసే సంకల్పంతో వర్గీకరణను తీసుకొస్తే, దాన్ని రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. వర్గీకరణకు కేంద్రంలోని ఎన్డీయే ముందుకు రావడం సంతోషకరమన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడివున్న పార్టీ తెలుగుదేశం అంటూనే.. దళితులకు న్యాయం చేస్తానని జగన్‌రెడ్డి ఊచకోత కోసిన విషయాన్ని గుర్తెరగాలని పిలుపునిచ్చారు. దళితులకు తెదేపా అమలు చేసిన 27 సంక్షేమ పథకాలు రద్దు చేయడమే కాదు, సబ్ ప్లాన్ నిధులనూ దారి మళ్లించాడన్నారు. కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి, బెస్ట్ అవైలబుల్ పథకాలను నిర్వీర్యం చేశాడని జగన్‌పై విరుచుకుపడ్డారు. వైసీపీ హయాంలో దళితులకు స్వాతంత్ర్యం కరవైందని, దాడులు దౌర్జన్యాలకు బలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై ఆరువేలకు పైగా తప్పుడు కేసులు బనాయిస్తే, 180మంది దళితులు హత్యకు గురయ్యారని గుర్తు చేశారు. కాకినాడలో వైసీపీ ఎమ్మెల్సీ.. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేశాడంటే వైసీపీ మూకలు ఎంతకు తెగించాయి, ఆ మూకలను నాయకుడు ఎంత ప్రోత్సహిస్తున్నాడో అర్థం చేసుకోవాలన్నారు. దళితులకు న్యాయం చేసే పార్టీ తెలుగుదేశం అన్నారు.

'జగన్ అహంకారాన్ని ప్రజాపాదంతో తొక్కే రోజు మే 13. పోటెత్తిన శింగనమలను చూస్తుంటే స్పష్టంగా అర్థమవుతుంది.. అదేరోజు జగనాసుర వధ తథ్యమని' అని తెదేపా అధినేత చంద్రబాబు తీవ్రస్వరంతో ఉద్ఘాటించారు. 'జగన్‌రెడ్డీ, సిద్ధంగావుండు. నీ అహంకారం కుప్పకూలుతుంది. పెత్తనం బద్దలవుతుంది. అక్రమాలకు ముగింపుపడుతుంది. తాడేపల్లి ప్యాలెస్ బద్దలు కొడతాం. సిద్ధం అంటూ రోడ్డెక్కిన నిన్ను ఓడించడానికి ప్రజలంతా సిద్ధం. కాస్కో' అంటూ చంద్రబాబు ఉద్వేగంతో హెచ్చరించారు. 'రావణుడు కూడా నాకంటే గొప్పోడు లేడన్నారు. కానీ, చివరికి రాముడి చేతుల్లో ఏమయ్యాడో తెలుసుకో' అంటూ హితోక్తి పలికారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. అందరం వైసీపీ బాధితులమే. మనం మనం చేతులు కలపాలి. జగన్‌రెడ్డి అరాచకంపై ఉద్యమించాల్సిందే అని బాబు పిలుపునిచ్చారు. మేధావులు, సామాజిక వేత్తలు, రాష్ట్రంలోని ఆడబిడ్డలు ఆలోచించంచాలని, భవిష్యత్ కోసం బాధ్యతగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఓటింగ్ రోజున గ్రామాలన్నీ ఏకం కావాలని, ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు సమాయత్వం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ ఇంటింటికెళ్లి సైకిల్ గుర్తుకు ఓటేసేలా ఒప్పించాలని, భవిష్యత్‌కు మనమే గ్యారెంటీ కల్పించుకోవాలన్నారు. రాష్ట్రంలో నష్టపోయిన ప్రతిరంగం వృద్ధిలోకి రావాలంటే -తిరిగి తెలుగుదేశం అధికారంలోకి రావాల్సిన అవసరాన్ని గుర్తించమని బాబు విజ్ఞప్తి చేశారు.

బీసీలను ప్రస్తావిస్తూ.. పార్టీకి వెన్నెముకగా అభివర్ణించారు. బీసీల అభ్యున్నతికి రూపొందించి అమలు చేసిన 30 పథకాలను జగన్ గద్దెనెక్కగానే రద్దు చేశాడని చంద్రబాబు గుర్తు చేశారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసిన బీసీ ద్రోహి జగన్ అన్నారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే అమలు చేయడానికి బీసీ డిక్లరేషన్ సిద్ధం చేశామని, బీసీలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

## బాబాయి హత్యోదంతంపై జగన్ నాటకాలు

నిన్న పులివెందులలో సభ నిర్వహించిన జగన్‌రెడ్డి -బాబాయి గొడ్డలివేటుపై మళ్లీ నాటకాలు మొదలెట్టాడని దుయ్యబట్టారు. వివేకా హత్యోదంతాన్ని వివరిస్తూ -'2019 మార్చి 15న సాక్షి టీవీలో గుండెపోటు అన్నారు. తర్వాత రక్తపు వాంతులు అన్నారు. ఆ తర్వాత గొడ్డలిపోటు అన్నారు. చివరగా నా చేతిలో గొడ్డలి పెట్టి దొంగ సాక్షిలో బొమ్మ వేశారు. తర్వాత బెంగళూరులో ఆస్తికి సంబంధించి సెటిల్మెంట్లే హత్యకు కారణం అన్నారు. అప్పట్లో ఏపీ పోలీసులపై నమ్మకం లేదు, సీబీఐ విచారణ కావాలన్నాడు. హైకోర్టుకు వెళ్లి గ్యాగ్ ఆర్డర్ తెచ్చుకున్నాడు. అధికారంలోకి రాగానే.. సీబీఐ విచారణ వద్దు అంటూ వేసిన పిటిషన్ విత్ డ్రా చేసుకున్నాడు. కానీ సునీత పోరాటం ఆపలేదు. తండ్రి హంతకుల్ని పట్టుకోవాల్సిందేనని పోరాడుతోంది. వివేకా హత్యకు రెండో వివాహమే కారణమన్నారు. ఆస్తిలో అల్లుడితో విరోధమే కారణమన్నారు. తర్వాత కూతురే హత్య చేసిందన్నారు. తర్వాత సునీల్‌యాదవ్ తల్లిని లైంగికంగా వేధించినందునే చంపేశారన్నారు. ఇన్ని కట్టుకథలు అల్లుకుంటూ వచ్చిన జగన్ టీం -నిన్న పులివెందుల వచ్చిన జగన్ రెడ్డి.. బాబాయిని ఎవరో చంపేసి దాన్ని వారిమీదకు నెట్టేస్తున్నారని బీరాలు పోతున్నాడు. ఇద్దరు చెల్లెల్లని నేను మేనేజ్ చేస్తున్నానంటూ కథలు చెబుతున్నాడు. అన్ని రాజకీయ పార్టీలను నేనే మేనేజ్ చేస్తున్నానని, ఆయన ఒంటరి వాడని మాట్లాడుతున్నాడు. ఇన్ని కట్టుకథలు అల్లే వ్యక్తిని నమ్మగలమా? అని చంద్రబాబు ప్రశ్నించారు. 'ఊళ్లోకి పిచ్చికుక్క వస్తే తరిమేస్తాం. జగన్ వ్యవహారం చూస్తుంటే అలాగేవుంది. అందుకే -రాష్ట్రానికి పట్టిన శనిగ్రహాన్ని వదిలించుకోవడానికి అంతా ఏకం కావాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## జగన్ చూస్తే ఇవీ గుర్తుకొచ్చేది..

జగన్‌ని చూస్తే విధ్వంసం గుర్తుకొస్తుందని చంద్రబాబు ఎద్దేవా చేశారు. దారుణమైన రోడ్లు చూస్తే జగన్ గుర్తొస్తాడు. కొట్టుకుపోయిన సాగునీటి ప్రాజెక్టులు చూస్తే గుర్తొస్తాడు. పాడుబడిన రాజధాని చూస్తే గుర్తొస్తాడు. పూర్తికాని పోలవరం చూస్తే జగన్ గుర్తొస్తాడు. గంజాయి, డ్రగ్స్, మాఫియాలను చూస్తే జగన్ గుర్తొస్తాడు. ప్రజల జీవితాలను నాశనం చేసిన వాడంటే జగన్ గుర్తొస్తాడు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి సంగనాచిలా మాట్లాడుతున్నాడు. రాయలసీమలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఒక్క రూపాయి ఖర్చు పెట్టని ద్రోహి జగన్ అన్నారు. తెదేపా హయాంలో సీమ ప్రాజెక్టుల కోసం రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తే, హంద్రీనీవా కోసమే ఏకంగా రూ.5800 కోట్లు ఖర్చు చేశామన్నారు.

శింగనమలలో దెంతులూరు వద్ద సెంట్రల్ యూనివర్శిటీ పనులు నిలిచిపోయాయి. కేంద్రంతో మాట్లాడి పనులు పూర్తి చేయిస్తానన్నారు. గార్లదిన్నె మండలంలో అన్న క్యాంటీన్ పెట్టి ప్రతి ఒక్కరి ఆకలితీర్చే బాధ్యత తీసుకుంటా. రాష్ట్రమంతా విరివిగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తా. ఉల్లికల్లు ఆర్ అండ్ ఆర్ చాగళ్లు రిజర్వాయర్లకు రూ.168 కోట్లు కేటాయించి పనులు చేస్తానని చెప్పిన జగన్ దాన్ని విస్మరించాడు. దాన్ని నేను వచ్చాక పూర్తి చేస్తా. శింగనమలలో 10 నెలల క్రితం అంబేద్కర్ విగ్రహం కడతానన్నాడాడు కట్టాడా? మిడ్ పెన్నార్ నిర్వహణకు రూ.3 కోట్లు ఇస్తానన్నాడు. ఇచ్చాడా. గండికోట, సుబ్రయాన్‌సాగర్, పొట్లూరు మండలానికి నీటి పైపులైన్ల కోసం రూ.250 ఇస్తానన్నాడు. ఇచ్చాడా? జగన్ మాటలు కోటలు దాటతాయి. చేతలు గడప కూడా దాటవు. కోల్డ్ స్టోరేజీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తానని దగా చేశాడు. గార్లదిన్నె, శింగనమలలో షాదీఖానా 95 శాతం పనులు పూర్తైపోయినా.. ఐదేళ్లలో 5శాతం పనులు పూర్తి చేయలేదు. చిన్ని పనులు కూడా చేయలేనివాడు మూడు రాజధానులు కడతానంటున్నాడు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని చంద్రబాబు విరుచుకుపడ్డారు.

## ఎమ్మెల్యే పెద్ద మేతగాడు..

స్థానిక ఎమ్మెల్యే దోపిడీకి కేరాఫ్ అడ్రస్‌లా మారాడని, ప్రభుత్వ భూములు, వివాదాలున్న భూములు మొత్తంగా 500 ఎకరాలు, కోడుమర్తి గ్రామంలో 2.50 ఎకరాల శ్మశానం భూమిని కబ్జా చేశాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. విండ్, సోలార్ మిల్లుల యజమానుల్ని బెదిరించి డబ్బులు దండుకుంటున్నాడన్నారు. బండారు శ్రావణిశ్రీ చదువుకున్న అమ్మాయి. సీనియర్ నాయకులు కేశవరెడ్డి, సీనియర్ నాయకులు నరసయ్య, రామలింగారెడ్డిలాంటి ఎంతోమంది ఉన్నారు. ప్రజాసేవకు నిమగ్నమైన బండారును గెలిపించి తెదేపా బలం పెంచుకోవాలన్నారు. జగన్‌ను తరిమికొట్టి, తెదేపాను గెలిపించటంలో శింగనమల కొత్త చరిత్ర రాయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఒంటిమిట్టలో చేనేత కార్మికుడి భూమి రికార్డుల్ని వైసీపీ నేతలు ఆన్‌లైన్లో మార్చేశారు. చివరికి దిక్కుతోచని స్థితిలో కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. మళ్లీ జగన్‌రెడ్డి అధికారంలోకి వస్తే.. మన ఇళ్లు మనవికావు. మన పొలాలు మనకుండవు. రాష్ట్రమే సర్వనాశనం అవుతుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. మన ప్రభుత్వం వస్తే అందరూ బాగుంటారు. 46 రోజులపాటు పని చేయండి. తెలుగుదేశం పార్టీని గెలిపించండి అంటూ చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.





# టీడీపీ హయాంలోనే ముస్లింలకు భద్రత, సంక్షేమం



- రాష్ట్రం కోసమే ఎన్డీఏలో చేరామన్న చంద్రబాబు
- కదిరిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీడీపీ అధినేత
- ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు



కదిరి (చైతన్యరథం): టీడీపీ హయాంలోనే ముస్లింలకు మేలు జరిగిందని పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్నప్పటికీ తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింల సంక్షేమానికి, భద్రతకు ప్రాధాన్యత ఇచ్చానని చెప్పారు. శ్రీసత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని ఎస్ఆర్ఎస్ఎన్ కళాశాల మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి టీడీపీ అధినేత చంద్రబాబు గురువారం సాయంత్రం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ... రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది...చిత్తశుద్ధితో ముస్లిం సోదరులు దీక్షలు చేస్తారు. ప్రజలు గెలిచి, రాష్ట్రం నిలిచేందుకు మీ అందరి సహకారం కోరుతున్నా. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని టీడీపీ, జనసేన ఎన్డీఏలో చేరాయి. ముస్లింల అభివృద్ధికి కృషి చేసింది... చేసేది టీడీపీయే.

1995-2004 మధ్యకాలంలో ఉమ్మడిరాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింలకు అనేక పథకాలను ప్రవేశపెట్టాం. హజ్ హౌస్‌ల నిర్మాణం, హజ్ యాత్రకు ప్రయాణ సౌకర్యం కల్పించడంతోపాటు ఉర్దూను రెండో అధికార భాషగా ప్రకటించాం. 2014లో అధికారంలోకి వచ్చాక కడప, విజయవాడలో హజ్ హౌస్‌ల నిర్మాణాన్ని చేపట్టాం. 90 శాతం మనం పూర్తి చేస్తే జగన్ ప్రభుత్వం మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయకుండా వదిలేసింది. టీడీపీ హయాంలో కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. మౌజన్, ఇమామ్ లకు గౌరవ వేతన విధానాన్ని తీసుకొచ్చాం. పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందించాం. భవిష్యత్తులోనూ ముస్లిం సోదరులకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తాం. రాష్ట్రాన్ని ఐదేళ్లలో జగన్ కోలుకోలేని దెబ్బ తీశారు. రాష్ట్రాన్ని కాపాడేందుకే టీడీపీ, జనసేన బీజేపీ కలిసి పోటీ చేస్తున్నాయి. అందరి కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నా... ఆశీర్వదించాలని చంద్రబాబు కోరారు.

# చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన కదిరి నేతలు

కదిరి (చైతన్యరథం): కదిరి నియోజకవర్గానికి చెందిన పలువురు ముస్లిం నేతలు, ఇతర సామాజిక వర్గాల నేతలు గురువారం టీడీపీలో చేరారు. వీరికి చంద్రబాబు నాయుడు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కదిరి పట్టణ వైసీపీ కన్వీనర్ బావుద్దీన్, కౌన్సిలర్లు కృష్ణప్ప, ఏం.ఎన్.ఫయాజ్, రంగారెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎ.వెంకటరమణారెడ్డి, సర్పంచ్ సి.సుధాకర్, వడ్డెర సంఘం ముఖ్యనాయకులు వల్లెపు సోమశేఖర్, పూసల సంఘం అధ్యక్షులు కుళ్లాయప్ప, నలుగురు వార్డ్ సభ్యులు, తదితరులు ఉన్నారు.















# ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి షాక్ ఇచ్చిన వైసీపీ నాయకులు

- చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన ఆత్మకూరు మండల నాయకులు
- ప్రకాష్ రెడ్డి తీరుతో విసిగిపోయామని వెల్లడి



రాప్తాడు (చైతన్యరథం): రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి చంద్రబాబు సమక్షంలోనే సొంత మండల నాయకులు షాక్ ఇచ్చారు. ప్రజా గళం కార్యక్రమంలో భాగంగా రాప్తాడుకు వచ్చిన చంద్రబాబు సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన వైసీపీ నాయకులు ఆవుల మాధవరెడ్డి, ఎస్.శివారెడ్డి, సి.భూసిరెడ్డి, ఏ.శ్రీరామ్‌రెడ్డి, ఏ.పోతిరెడ్డి, జి.వెంకట్రామిరెడ్డి తదితరులు పరిటాల సునీత ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. వీరందరికీ చంద్రబాబు స్వయంగా కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. గత 40 సంవత్సరాలుగా వీరంతా కాంగ్రెస్, వైసీపీలలో ఉన్నారు. అయితే ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తీరుతో విసిగిపోయి తాము తెలుగుదేశం పార్టీలో చేరినట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీలో తమలాంటి వారికి గౌరవం ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా చంద్రబాబు కూడా వారికి హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పని చేయాలని మీకు సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా రాప్తాడులో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తామని వారు అన్నారు. పార్టీలోకి వచ్చిన నాయకులకు పలువురు సీనియర్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.



# దొంగలే దొంగ.. దొంగ అని అరుస్తున్నారు

## దొంగ పాలకులను రానున్న ఎన్నికల్లో ఓడించాలి / నూజివీడు పర్యటనలో భువనేశ్వరి వ్యాఖ్యలు



ఆగిరిపల్లి (చైతన్యరథం): వైసీపీ పాలనలో దొంగలే దొంగ... దొంగ.. అని అరుస్తున్నారని, అమాయకులను, ప్రతిపక్ష నేతలను కక్షపూరితంగా దొంగలుగా చిత్రీకరించేందుకు అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి వ్యాఖ్యానించారు. ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గంలో గురువారం నిజం గెలవాలి పర్యటనలో కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన అనంతరం తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన కార్యకర్తలు, పార్టీ అభిమానులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడుతూ... గంజాయి, డ్రగ్స్, ఇసుకమాఫియా, భూకబ్జాలతో రాష్ట్రాన్ని దోచుకుంటున్న వారు.. తమను ప్రశ్నించే వారిని దొంగలుగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని తప్పుబట్టారు. వైసీపీ నేతల అక్రమార్జనను నిలదీస్తున్నారనే కక్షతో టీడీపీ అధినేత చంద్రబాబును ఆధారాలు లేని తప్పుడు కేసులో ఇరికించి రూ.3వేల కోట్లు దోచుకున్నారని తొలుత ఆరోపించి చివరికి రూ.27కోట్లు అని చెబుతున్నారన్నారు. కానీ నెలలు గడిచినప్పటికీ చంద్రబాబు ప్రజాధనాన్ని దోచుకున్నారని నిరూపించలేకపోయారన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని గంజాయి మత్తులో ముంచుతున్నారు. మహిళలకు కూడా వైసీపీ నాయకులు గంజాయిని అలవాటు చేసి ఆ మత్తులో వారిపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైంది. చిత్తూరుజిల్లా, పూతలపట్టు నియోజకవర్గంలో హంస వేణి అనే మహిళ నీళ్లు కావాలని అడిగినందుకు ఆమె రెండుకళ్లను వైసీపీ కిరాతకులు పీకేశారు. నేడు హంస వేణి కుటుంబాన్ని పోషించేవారు లేక వాళ్లు అనాథలయ్యారయ్యారని భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు.

### రాజధాని లేకుండా చేశారు

రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారు. చంద్రబాబు పాలనలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి ప్రోత్సహించారు. వైసీపీ పాలనలో ఏపీకి ఒక్క పెట్టుబడి రాలేదు. ఒక్క కంపెనీ రాలేదు. టీడీపీ పాలనలో వచ్చిన కంపెనీలన్నీ ప్రస్తుత పాలకుల విధానాల కారణంగా ఏపీని వదిలి పక్కనున్న రాష్ట్రాలకు పారిపోయాయి. దీనివల్ల యువతకు ఉద్యోగావకాశాలు పోయాయి. చంద్రబాబు ప్రారంభించిన అమరావతిని వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసింది.. మూడు రాజధానులు పెడతామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రానికి కనీసం ఒక్క రాజధాని కూడా లేకుండా చేసి ప్రజలను, రాష్ట్రాన్ని అవమానపరుస్తున్నారు. అమరావతికి భూములిచ్చిన రైతులపై వైసీపీ ప్రభుత్వం అత్యంత కర్కశంగా వ్యవహరించింది. మహిళలు అని కూడా చూడకుండా అమరావతి రైతులను పోలీసులతో కొట్టించారు. అయినా వాళ్లు ఎక్కడా వెనక్కి తగ్గకుండా 1,600 రోజులుగా తమ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నారని భువనేశ్వరి అన్నారు.

### చంద్రబాబు వస్తేనే మహిళలకు రక్షణ

రాష్ట్రం బాగుండాలంటే, భావితరాల భవిష్యత్తు నిలబడాలంటే, మహిళలకు రక్షణ కావాలంటే చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలి. ఒక కుటుంబం అభివృద్ధి చెందాలంటే ఆ కుటుంబానికి పెద్దదిక్కు ఎంత అవసరమో...ఏపీ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోవడం కూడా అంతే అవసరం. మహిళా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించారు. అధికారంలోకి వచ్చాకవాటిని తప్పకుండా అమలుచేస్తారు. దొంగల పాలనను అంతం చేయాలంటే రాష్ట్రంలోని పౌరులందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని భువనేశ్వరి పిలుపు ఇచ్చారు.

## కష్టం వస్తే ఆదుకునేందుకు

# ఎంత దూరమైనా వెళతాం

- కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ
- రూ. 3 లక్షల చొప్పున ఆర్థికసాయం పత్రాలు అందజేత





నూజివీడు, గుడివాడ, పెనమలూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని నారా భువనేశ్వరి అన్నారు. టీడీపీ కార్యకర్తల్లో పార్టీ పట్ల ఎనలేని నిబద్ధత ఉంటుందన్నారు. పార్టీ కోసం ఎలాంటి త్యాగం చేసేందుకైనా కార్యకర్తలు సదా సిద్ధంగా ఉంటారన్నారు. అలాంటి కార్యకర్తల కుటుంబాలకు కష్టం వస్తే ఆదుకునేందుకు ఎంత దూరమైనా వెళతామని భువనేశ్వరి స్పష్టం చేశారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనస్తాపానికి గురై, గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఓదార్చి, ధైర్యం చెప్పి, కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గురువారం భువనేశ్వరి ఉమ్మడి కృష్ణా జిల్లా నూజివీడు, గుడివాడ, పెనమలూరు నియోజకవర్గాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యకర్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. గురువారం మొత్తంగా ఎనిమిది మంది కార్యకర్తల కుటుంబాలను కలిసి భువనేశ్వరి ఓదార్చారు.

నూజివీడు నియోజకవర్గం, అగిరిపల్లి మండలం, తోటపల్లి గ్రామంలో గత ఏడాది అక్టోబర్ 20న మృతి చెందిన బెజవాడ రామారావు(80), అగిరిపల్లిలో గత ఏడాది సెప్టెంబర్ 15న మృతి చెందిన కడవకొల్లు శ్రీరాములమ్మ (76), అదే గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 10న మృతి చెందిన పలగాని చంద్రయ్య (78), నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 11న మృతి చెందిన వెనిగళ్ల పూర్ణచంద్రరావు(70), గుడివాడ నియోజకవర్గం, గుడివాడ రూరల్ మండలంలో గత ఏడాది సెప్టెంబర్ 11న మృతి చెందిన యార్లగడ్డ శ్రీనివాసరావు (40), గుడ్లవల్లేరు మండలం, అంగలూరు గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 19న మృతి చెందిన చేబ్రోలు కోటేశ్వరరావు (62), గుడ్లవల్లేరు మండలం, పొలిమేట్ల గ్రామంలో గత ఏడాది అక్టోబర్ 25న మృతి చెందిన అట్లూరి వీర లక్ష్మణ సంజీవరావు (63), పెనమలూరు నియోజకవర్గం తాడిగడప మున్సిపాలిటీ కానూరులో గత ఏడాది సెప్టెంబర్ 10న మృతి చెందిన వేమూరి పార్థసారథి (73) కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు.













# తుస్సుమన్న జగన్ బస్సు యాత్ర

- ప్రసంగం మొదట్లోనే పారిపోతున్న ప్రజలు
- బలవంతంగా బస్సుల్లో తెచ్చినా హాజరు పలచన
- ఒంటిరిగాడిని అంటూ సానుభూతి కోసం ప్రయాస
- చేసింది చెప్పుకోలేక ప్రతిపక్షాలపై ఆరోపణలు

ఐదు సంవత్సరాల పాటు తాడేపల్లి ప్యాలెస్ లోనే పబ్జీ ఆడుతూ కాలక్షేపం చేసి మధ్యమధ్యలో అరకొరగా పరదాల మాటున బటన్ నొక్కుడు అంటూ ప్రజల్లోకి వచ్చి పలచబడిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి బస్సుయాత్ర చేపట్టిన మొదటి రెండు రోజుల్లోనే ప్రజల మనస్సుల్లో ఆయన స్థానం ఏంటో వెల్లడైంది. ప్రొద్దుటూరు, ఆళ్లగడ్డల్లో మొదటి రెండు రోజుల్లో 'మేం సిద్ధం' పేరుతో జరిగిన జగన్ సభలు పేలవంగా మిగిలిపోయాయి. ఆర్టీసీ బస్సుల్లో జనాన్ని బలవంతంగా తీసుకొచ్చినా... ఆశించిన హాజరులేకపోవడంతో జగన్ బస్సు యాత్ర ఉసూరుమంటూ కొనసాగుతోంది. అయిష్టంగా వచ్చిన వారు జగన్ ప్రసంగం ప్రారంభం కావడంతోటే పారిపోవడానికి దారులు వెతుక్కుంటున్నారు. వారిని అపడం పోలీసులకు తలనొప్పిగా మారింది. ముఖ్యమంత్రి సభల కోసం ఆర్టీసీ బస్సులను తరలించడంతో ప్రజలు ఇబ్బందులకు గురికావడం కొనసాగుతోంది.



### సానుభూతి కోసం ప్రయాస

బస్సు యాత్రకు ముందే పలువిధాలుగా బయట పడిన ప్రభుత్వ వ్యతిరేకత మేం సిద్ధం సభల్లో మరో మారు వెల్లడై... జగన్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అన్న సందేశం రూఢీ అవుతోంది. దీంతో జగన్ శిబిరంలో కలవరం నెలకొంది. కంగారుకు గురైన ముఖ్యమంత్రి ప్రజల సానుభూతి కోసం నానా పాట్లు పడుతున్నారు. తాను ఒక్కడినేనని... తనకు వ్యతిరేకంగా పలు శక్తులు ఏకమైయ్యాయని నిర్వేదంతో మాట్లాడుతున్నారు. సింహంలా తాను సింగల్ గా వస్తానని తరుచు ప్రగల్భాలు పలికే జగన్... మొదటి రోజు జరిగిన ప్రొద్దుటూరు సభలో తనకు అండగా ప్రజలే సింహల్లా కదిలి వస్తారని రూటు మార్చారు. దీంతో సింగిల్ గా వచ్చే సింహం కథకు ఆయనే తెరదించి తన బేలతనాన్ని ప్రదర్శించుకున్నారు.

### చెప్పిందే చెబుతూ...

గత ఐదేళ్లుగా తన పాలనతో నవ్యాంధ్రను విధ్వంసం చేసిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ప్రజలకు ఏం చెప్పుకోవాలో తెలియక ప్రతిపక్షాలపై గతంలో చేసిన ఆరోపణలనే మళ్లీమళ్లీ వల్లెవేస్తూ సభలకు వచ్చిన వారికి విసుగు పుట్టిస్తున్నారు. గత ఎన్నికల ముందు 730హామీలు ఇచ్చి వాటిలో 85 శాతం ఏమాత్రం అమలు చేయకుండా... మద్యపానాన్ని నిషేధించిన తరువాతే తిరిగి ఓట్లు అడుగుతానన్న జగన్ రెడ్డి... విశ్వసనీయతకు తానే మారుపేరు అంటూ విలువలు లేని మాటలు కొనసాగిస్తున్నారు. చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చే పథకం ఒక్కటీ లేదంటూ ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తూ... ఈ ప్రక్రియలో తనపేరు చెబితే ప్రజలకు ఏం గుర్తుకు వస్తుందో ఆలోచించేలా చేసి అభాసుపాలవుతున్నారు.

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పేరు చెబితే ప్రజల మనస్సుల్లో స్ఫురించే విషయాలను గురించి ప్రజల్లో చర్చ మొదలైంది. అవేమంటే...

1. ప్రజావేదిక విధ్వంసంతో ప్రారంభమైన జగన్ పాలన
2. రాజధాని లేని రాష్ట్రం.. గోదాట్లో మునిగిన పోలవరం
3. గుంటల మయంగా మారిన రహదారులు
4. అధిక ధరలు, పన్నుల భారీ పెంపుతో బాదుడే బాదుడు
5. అవినీతిని, దుష్పరిపాలనను ప్రశ్నించిన వారి అక్రమ అరెస్టులు, నిర్బంధం
6. ప్యాలెస్ కే పరిమితమై ప్రజల గోడును పట్టించుకోని నిర్లక్ష్యం
7. నిలిచిపోయిన పెట్టుబడులు, రాష్ట్రం నుంచి పారిపోయిన పరిశ్రమలు
8. హామీల విషయంలో మాట తప్పుడు, మడమ తిప్పుడు
9. ముందెన్నడూ లేని విధంగా సంక్షోభంలో కూరుకుపోయిన సంక్షేమం
10. నవ మోసాలుగా మిగిలిపోయిన నవరత్నాలు
11. ఎంత వెతికి చూచినా కనిపించని అభివృద్ధి జాడలు
12. అవకాశాలు లేక నైరాశ్యంలో మునిగిపోయిన యువత
13. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలపై కొనసాగుతున్న దాడులు, హత్యలు-స్పందించని ముఖ్యమంత్రి
14. అప్పుల కుప్పగా మారిన నవ్యాంధ్ర
15. చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రిగా రావాలని ఎదురుచూస్తున్న ప్రజలు

### చంద్రబాబు 'ప్రజాగళం' యాత్రకు రాయలసీమ నీరాజనం

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పేలవ బస్సు యాత్రకు విరుద్ధంగా గత రెండు రోజులుగా సాగుతున్న చంద్రబాబు 'ప్రజాగళం' యాత్రకు రాయలసీమ ప్రజలు నీరాజనం పట్టారు. ఇప్పటివరకు జరిగిన ఆరు సభల్లో ప్రజలు భారీ ఎత్తున హాజరై మార్పుకోసం వారెంతగా ఎదురు చూస్తున్నారో... జగన్ పట్ల ఎంత వ్యతిరేకత ఉందో వెల్లడించారు. రాయలసీమకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేసిన ద్రోహం...గత తేదేపా ప్రభుత్వం సీమకు చేసిన మేలు చంద్రబాబు వివరించినప్పుడు ప్రజల్లో భారీ స్పందన వ్యక్తమయింది. దాదాపు అన్ని సభల్లోనూ సూపర్ సిక్స్ పథకాలను చంద్రబాబు వివరించినప్పుడు ప్రజలు చప్పట్లతో స్వాగతించారు. జగన్ చేసిన పలు అక్రమాలు వివరించి... ప్రజల అభిప్రాయాలు తెలపాలని చంద్రబాబు కోరగా అవునంటూ ప్రజలు పెద్ద ఎత్తున స్పందించారు. సభలకు హాజరైన ప్రజల ఉత్సాహాన్ని గమనించిన చంద్రబాబు ఈ ప్రభంజనంలో జగన్‌రెడ్డి కొట్టుకుపోవడం తథ్యమని... ప్రజలు గెలవాలంటే జగన్ ఓటమి అవసరమని... దీని కోసం ప్రజలంతా తమవంతు కృషిచేయాలని కోరారు. అధికార ప్రతిపక్ష పార్టీల అగ్రనేతలు ఇద్దరూ ఒకేసారి దీర్ఘకాలం ప్రజల మధ్యలో ఉండటం అరుదని... సభలు సాగుతున్న తీరును ప్రజలు నిత్యం బేరీజు వేసుకుంటారని... ఇది ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి భారీ నష్టాన్ని కలిగిస్తుందని పరిశీలకుల అభిప్రాయం.

## ఘనస్వాగతం



నూజివీడు నియోజకవర్గంలో భువనేశ్వరికి అగిరిపల్లి మండలం, నెక్కలం గొల్లగూడెం సెంటర్‌లో టీడీపీ అభ్యర్థి కొలుసు పార్థసారథి, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. తెలుగు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. తనకు సంఘీభావం తెలిపి, స్వాగతం పలికేందుకు వచ్చిన వారికి భువనేశ్వరి కృతజ్ఞతాపూర్వకంగా అభివాదం చేశారు.





## మీతోనే మేమంతా..



నిజం గెలవాలి పర్యటనలో ఉన్న నారా భువనేశ్వరిని సిద్ధాంతం గ్రామం వద్ద పార్టీ టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీకి విశేష సేవలందించిన అదుసుమిల్లి శశికళ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శశికళను భువనేశ్వరి ఆప్యాయంగా పలకరించారు. మీతో మేమున్నాం... ధైర్యంగా ముందుకెళ్లండి... విజయం మనదే అని భరోసా ఇస్తూ భువనేశ్వరిని శశికళ ఆప్యాయంగా హత్తుకున్నారు.



# జగన్‌రెడ్డి పెద్ద అబద్ధాలకోరు

- వివేకా హంతకులకు రక్షకుడు జగన్‌రెడ్డే
- హంతకులను పక్కనే పెట్టుకుని నంగనాచి కబుర్లు
- వివేకాను చంపిందెవరో అందరికీ తెలుసు
- ఇంకా జనాన్ని నమ్మించేందుకు జగన్ మొసలి కన్నీరు
- ధ్వజమెత్తిన టీడీపీ నేత వర్ల రామయ్య



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్ద అబద్ధాలకోరని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ జగన్ చొక్కా విప్పినంత అవలీలగా అబద్ధాలు చెప్పగలడన్నారు. వివేకానంద రెడ్డిని చంపిన హంతకులు బయట తిరుగుతున్నారని ప్రొద్దుటూరు సభలో జగన్ ఆవేదన వ్యక్తం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. బాబాయిని చంపిన హంతకులు జగన్ పక్కనే ఉన్నారనే విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు.

వివేకా హంతకులు జగన్ మాటలకు చప్పట్లు కొడుతూ పక్కనే ఉంటే, బయట తిరుగుతున్నారని జగన్ అనడమేమిటని వర్ల తప్పుబట్టారు. బాబాయిని చంపిందెవరో జగన్ కుటుంబ సభ్యులతో పాటు రాష్ట్ర ప్రజానీకం మొత్తానికి తెలుసు. అయినా జగన్ ప్రజల్ని మభ్య పెడుతున్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి జగన్ లాంటి అబద్ధాల కోరు సీఎంను ఎప్పుడూ చూడలేదు. బాబాయిని చంపింది ఎవరో జగన్ కు బాగా తెలిసి కూడా దేవుడికే తెలుసు అనటం పెద్ద అబద్ధం అని వర్ల ధ్వజమెత్తారు.

### గుండెపై చేయివేసుకొని చెప్పగలరా?

బాబాయిని ఎవరు చంపారో తెలియదని జగన్ గుండెలమీద చేయి వేసుకొని చెప్పగలరా? మేనిఫెస్టో సమావేశంలో ఉండగా బాబాయిని నరికి చంపారని ఫోన్ వస్తే ఎవరైనా దానిని కొనసాగిస్తారా? వివేకాపై గొడ్డలివేటు వేయించింది అవినాష్‌రెడ్డే అనే విషయం జగన్‌కు ముందే తెలుసు. అందుకే తాపీగా సమావేశం కొనసాగించారు. వేరే ఎవరైనా సరే ఆగమేఘాలమీద మృతదేహాన్ని చూడటానికి పరిగెత్తుతారు. అన్నీ తెలుసు కాబట్టి జగన్ నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్నారు. చంద్రబాబుపై ఆరోపణలు చేసి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు జగన్ ముందుగానే పథకం వేశారని వర్ల అన్నారు.

### అడుగడుగునా ఆటంకాలే

బాబాయిని చంపినవారిని పట్టుకోవాలనే ఉద్దేశం జగన్‌కు ఏ కోశానా లేదు.వెంటనే బాబాయి హంతకులను పట్టుకొని చట్టానికిఅప్పగించాలని చెప్పాల్సిన జగన్ సీబీఐ దర్యాప్తుకు అడుగడుగునా ఆటంకాలు కల్పించారు. పినతల్లి కన్నీరు తుడవాలని జగన్‌కు లేదు. చంద్రబాబు వేసిన సిట్‌ను జగన్ ఎందుకు మార్చారో చెప్పగలరా? అభిషేక్ మహంతిని ఎందుకు ట్రాన్స్‌ఫర్ అయ్యారో చెప్పగలరా? వివేకాను హత్య చేసిన అసలు ముద్దాయిని ఎక్కడ బయటికి తెస్తారో అని జగన్‌కు భయం. దస్తగిరి అప్రూవర్‌గా మారినందుకు అతన్ని ముఖ్యమంత్రి వేధించలేదా? కేసుదర్యాప్తు చేస్తున్న సీబీఐ ఎస్పీ రాంసింగ్‌పై కేసుపెట్టించింది మీరు కాదా? రక్తపు కూడు తింటున్నాడు మా అన్న అని సొంత చెల్లి షర్మిల చెబితేసమాధానం చెప్పలేదు.హూ కిల్డ్ బాబాయ్ అని ప్రశ్నిస్తే అన్ని వేళ్లు జగన్ వైపే చూపిస్తున్నాయనేది వాస్తవం కాదా? మీ బాబాయిని చంపిందెవరో మీకు తెలుసు, ఎందుకు చంపారో మీకు తెలుసు, ఎలా చంపారో కూడా జగన్‌కు తెలుసు, కావాలని అబద్ధాలతో మొసలి కన్నీరు కారుస్తున్నారని వర్ల దుయ్యబట్టారు.

### సీబీఐ ఎంక్వైరీ కోరి వెనక్కి తీసుకోలేదా?

జగన్ ప్రతిపక్ష నేతగా గవర్నర్ వద్దకు వెళ్లి వివేకా హత్యపై సీబీఐ ఎంక్వైరీ కావాలనికోరారు.ప్రతిపక్ష నేతగా ఉండి హైకోర్టులో పిటిషన్‌వేశారు. ముఖ్యమంత్రి అవగానే పిటిషన్ వెనక్కితీసుకున్నారు.వివేకా కుమార్తె సునీతమ్మ ఎంతోకష్టపడి సీబీఐ ఎంక్వైరీవేయిస్తే.. సీబీఐ ఎంక్వైరీకి అడుగడుగునా ఆటంకాలు సృష్టించారు. జగన్ నటుడని తెలుసుగానీ ఇంత పెద్ద నటుడని తెలియదు.బేరం కుదిరినప్పటి నుండి వారితో గొడ్డలి వేటు వేయించినంతవరకు అందరినీ కాపాడేందుకే జగన్ మొదటినుంచీ ప్రయత్నించారని వర్ల అన్నారు. ఇప్పటికీ ప్రజల్ని ఏదో ఒకరకంగా మభ్యపెట్టాలనే చూస్తున్నారు. జగన్‌కు చిత్తశుద్ధి ఉండి వుంటే ఈపాటికే కేసు విచారణపూర్తయి, నేరస్థులకు ఉరిశిక్ష పడివుండేదని వర్ల అన్నారు.

### ఎంత బుకాయించినా జనం నమ్మరు

జగన్ ఎంత బుకాయించినా జనం మాత్రం నమ్మరు. తప్పించుకోవాలని చూస్తే కుదరదు.జగన్ అడ్డుపడకపోతే వివేకా హత్యకేసు సూత్రధారులు, పాత్రధారులు అందరూ కటకటాల వెనక్కి వెళ్లిఉండేవారు. అబద్ధాల కోరు జగన్ మాటల్ని నమ్మొద్దని ప్రజలు వర్ల రామయ్య విజ్ఞప్తి చేశారు.

---

అమరావతి ఉద్యమం దక్షిణాదిలోనే

## అతిపెద్ద రైతు పోరాటం

- భూములిచ్చిన రైతులపై దమనకాండ దురదృష్టకరం
- జస్టిస్ ఎన్వీ రమణ వ్యాఖ్యలు



విజయవాడ: అమరావతి ప్రాంత రైతుల ఉద్యమం దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద రైతు పోరాటమని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. రాజధాని నిర్మాణం కోసం గత టీడీపీ ప్రభుత్వానికి రైతులు భూమి ఇచ్చారని తెలిపారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు నేరం చేయలేదని.. కానీ జగన్ ప్రభుత్వం వారిపై దమనకాండ సాగించడం దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు విజయవాడ వచ్చిన ఆయనను గన్నవరం విమానాశ్రయంలో రాజధాని రైతులు కలిసి వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా జస్టిస్ రమణ మాట్లాడుతూ రాజకీయ పార్టీలను రైతులు నిలదీయాలన్నారు. న్యాయవ్యవస్థ రైతులను తక్కువగా చూస్తోందని మండిపడ్డారు. రైతుకు భూమికి ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోలేని వాళ్లు న్యాయవ్యవస్థలో ఉన్నారన్నారు. రైతులు తమ భూమిని కోల్పోతే కుటుంబాన్నే కోల్పోయినట్లు భావిస్తారని చెప్పారు. రైతు సంఘాలు చైతన్యవంతం కావాలని.. రైతులకు న్యాయం జరగాలనేదే తన కోరిక అని చెప్పారు. చట్టప్రకారం రావాల్సిన రక్షణలేవీ రైతులకు దక్కడం లేదని వివరించారు. చట్టసభల్లో రైతు ప్రతినిధులెవరూ సభ్యులుగా లేరన్నారు. రైతు నాయకులను రాజకీయ పార్టీలు గుర్తించడం లేదని చెప్పారు. పారిశ్రామికవేత్తలు, ఉన్నత ఉద్యోగులు, ధనవంతులకే చట్టసభల్లో ప్రాతినిధ్యం లభిస్తోందని అన్నారు. దక్షిణాదిలో రైతు సంఘాల్లో ఐక్యత తక్కువని.. అదే ఉత్తరాది రాష్ట్రాల్లో రైతు సంఘాల ఐక్యత ఎక్కువని అన్నారు. ఏడాదిపాటు రైతులు ఢిల్లీలో పోరాడి కేంద్రం తెచ్చిన మూడు రైతు చట్టాలను అమలు కాకుండా ఆపగలిగారని ఎన్వీ రమణ పేర్కొన్నారు.

---

## ఓటమి భయంతోనే అవాకులు చెవాకులు

### సజ్జలపై మండిపడ్డ టీడీపీ నేత షరీఫ్

- సీఎం క్యాంపు కార్యాలయానికి కంటెయినర్ ఎందుకు వెళ్లిందో ఈసీ విచారణ జరపాలి
- వైసీపీ మాయ మాటలు ప్రజలు నమ్మొద్దు
- చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రెట్టింపు సంక్షేమం
- రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం



అమరావతి (చైతన్యరథం): ఎన్నికల ముందే వైసీపీకి ఓటమి ఖాయమైంది, అందుకే ఓటమి భయంతో నిస్పృహలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అవాకులు చెవాకులు పేలుతున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ విమర్శించారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు ప్రజాగళం సభలకు వస్తున్న జనస్పందన చూసి వైసీపీ నేతలు వణికిపోతూ పైకి మాత్రం చంద్రబాబు సభలకు జనం రావటం లేదంటున్నారని దుయ్యబట్టారు. మద్యం, బిర్యానీ డబ్బులిచ్చినా జగన్‌రెడ్డి సిద్ధం సభలకు వైసీపీ కార్యకర్తలు కూడా రావటంలేదు, చంద్రబాబు సభలకు ప్రజలు స్వచ్ఛందంగా పెద్దసంఖ్యలో హాజరవుతున్నారు. అందుకే వైసీపీ నేతల్లో అసహనం పెరిగిపోయిందని షరీఫ్ అన్నారు.

### ప్యాంట్రీ అయితే అంత రహస్యం ఎందుకు

ఐదేళ్లపాటు దోచిన సొమ్మంతా తాడేపల్లి ప్యాలెస్ నుంచి కంటెయినర్లలో తరలించి వైసీపీ అభ్యర్థులకు చేరవేస్తున్నారని మీడియాలో కథనాలు వస్తున్నాయి. కానీ పైకి మాత్రం అది జగన్ సిద్ధం సభలకోసం ఉద్దేశించిన పాంట్రీ కంటెయినర్ అని అబద్ధాలు చెబుతున్నారు. సజ్జల చెబుతున్నట్టు పాంట్రీతో కూడిన కిచెన్ కంటెయినర్అయితే అంత రహస్యంగా సీఎం క్యాంపు ఆఫీసులోకి వెళ్లాల్సిన అవసరం ఏంటి? మొన్న ఏపీ160363 నెంబర్‌తో ఉన్న కంటెయినర్ తాడేపల్లి సీఎం క్యాంపు ఆఫీసుకి వెళ్లింది. సాధారణంగా సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లే వాహనాలను ప్రధాన దారిలో ఉన్న మెయిన్ గేట్ వద్ద తనిఖీ చేసి వాహనం, అందులో ఉన్న వారి వివరాలు నమోదు చేస్తారు. లోపలికి వెళ్లాక అక్కడ మరో చెక్‌పోస్ట్ వద్ద సిబ్బంది ఈ వివరాలు సరిచూసుకుని వాహనాన్ని స్కానర్ మీదుగా లోపలికి పంపుతారు. కానీ మెయిన్ గేట్ వద్ద ఈ కంటెయినర్‌కి సంబంధించిన ఎలాంటి వివరాలు నమోదు చేయలేదు. రెండో చెక్‌పోస్టు ముందువైపు స్కానర్ మీదుగా వెళ్లకుండా చెక్‌పోస్ట్ వెనుకవైపు నుంచి ఈ కంటెయినర్‌ని క్యాంపు కార్యాలయంలోకి తీసుకెళ్లారు. అక్కడ ద్వారం వద్ద వాహనాన్ని వెనక్కి తిప్పి కంటెయినర్ బాగాన్ని సుమారు గంటసేపు లోపలివైపు తిప్పి ఉంచారు. సీఎం ఇంటిలోకి అన్ని నిబంధనలు అతిక్రమించి వెళ్లి వచ్చిన ఈ కంట్రైనర్ తనిఖీ ఎందుకు చేయలేదు? పాంట్రీ కంటెయినర్ అయితే అంత రహస్యంగా లోపలికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏంటి? అందులో గంటసేపు ఏమి లోడింగ్ చేశారో చెప్పాలి. దీనిపై ఈసీ విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించాలని షరీఫ్ డిమాండ్ చేశారు.

### చంద్రబాబు వస్తే రెట్టింపు సంక్షేమం

చంద్రబాబు గెలిస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని జగన్, సజ్జల, వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అమలు చేసిన సంక్షేమ పథకాలు రద్దు చేసింది వైసీపీ కాదా? అన్న క్యాంటీన్‌లు మూసివేసి పేదల కడుపు కొట్టింది ఎవరు? 26 దళిత సంక్షేమ పథకాలు రద్దు చేసి దళితులను వంచనకు గురిచేసింది ఎవరు? విదేశీ విద్య, పెళ్లికానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్, సంక్రాంతి కానుక వంటి 130 కి పైగా సంక్షేమ పథకాలు రద్దు చేసి బడుగు,బలహీన వర్గాలకు ద్రోహం చేసింది వైసీపీ కాదా? చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ఇంతకంటే రెట్టింపు సంక్షేమ పథకాలు అమలు చేస్తాం. వైసీపీ మాయ మాటలు నమ్మొద్దు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి చేసి సంపద సృష్టించి పేదలను పైకి తీసుకొస్తాం. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రాన్ని నడిపించే సత్తా చంద్రబాబు నాయుడుకే ఉంది. అసమర్థ పాలనతో రూ.12 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి రాష్ట్రాన్ని నెట్టిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే. ఉద్యోగులకు సకాలానికి జీతాలు కూడా చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే పరిశ్రమలు, పెట్టబడులు వచ్చియువతకు ఉపాధి లభిస్తుందన్న నమ్మకం ప్రజల్లో బలంగా ఉంది. వైసీపీ పని అయిపోయింది, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించి బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని షరీఫ్ స్పష్టం చేశారు.

# ప్రజాధనంతో జీతం.. వైసీపీ తరఫున ప్రచారం

## ఏపీఎండీసీ అసిస్టెంట్ మేనేజర్ హేమంత్‌కుమార్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

### సీఈఓకు టీడీపీ నేత షరీఫ్ లేఖ



అమరావతి(చైతన్యరథం): ప్రజాధనాన్ని జీతంగా తీసుకుంటూ విధులకు హాజరు కాకుండా అధికార వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఏపీఎండీసీ అసిస్టెంట్ మేనేజర్ పీ హేమంత్‌కుమార్ రెడ్డిపై చర్యలు తీసుకుని, ఆయనను విధుల నుండి తొలగించాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ)కి గురువారం షరీఫ్ లేఖ రాశారు. ప్రజల సొమ్మును జీతంగా తీసుకుంటూ హేమంత్‌కుమార్‌రెడ్డి వైసీపీ తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారని లేఖలో షరీఫ్ తెలిపారు. హేమంత్‌కుమార్‌రెడ్డి వైసీపీ యువజన విభాగం చిత్తూరు జిల్లా అధ్యక్షుడుగా సైతం వ్యవహరిస్తున్నారు. ఈ నెల 23వ తేదీన తిరుపతి నగరంలో వైసీపీ నిర్వహించిన 'మేమంతా సిద్ధం' బ్రోచర్ విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 25వ తేదీ పూతలపట్టులో జరిగిన వైసీపీ యూత్ మీటింగ్ లోను పాల్గొన్నారు. ప్రజల సొమ్మును జీతంగా తీసుకుంటూ వైసీపీకి ఎన్నికల ప్రచారం చేస్తున్న హేమంత్‌కుమార్ రెడ్డిని వెంటనే ఆ పదవి నుండి తొలగించాలని లేఖలో షరీఫ్ కోరారు.

**వక్ఫ్ బోర్డులో కోడ్ ఉల్లంఘన**

ఏపీ వక్ఫ్ బోర్డు చీఫ్ ఎక్జిక్యూటివ్ అధికారి ఎన్నికల నిబంధనలకు ఉల్లంఘిస్తున్నారని సీఈఓకు షరీఫ్ మరో లేఖ రాశారు. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా డోన్ పట్టణంలోని ఈద్గా మసీదుకు, రాష్ట్రంలోని ఇతర మసీదులకు కేర్ టేకర్ కమిటీలు ఏర్పాటు చేశారని లేఖలో షరీఫ్ పేర్కొన్నారు. మంగళగిరిలోని అంజుమన్ గవర్నింగ్ బాడీ.. అధికార వైసీపీ తరఫున ఎన్నికల ప్రచారం చేస్తోంది. గుంటూరు సిటీలోని వక్ఫ్ ఇన్‌స్టిట్యూషన్‌కు కేర్ టేకర్ కమిటీ ఏర్పాటు చేయాలంటూ గుంటూరు సిటీ వక్ఫ్ ఇన్‌స్పెక్టర్‌పై చీఫ్ ఎక్జిక్యూటివ్ అధికారి ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా వ్యవహరించ వద్దంటూ వక్ఫ్ బోర్డు చీఫ్ ఎక్జిక్యూటివ్ అధికారికి ఆదేశాలు జారీ చేయాలని సీఈఓను షరీఫ్ కోరారు.

**ఉన్నతాధికారిపై చర్యలు తీసుకోవాలి**

ప్రభుత్వ అధికారిక పత్రాలపై ముఖ్యమంత్రి జగన్ బొమ్మ యథావిధిగా కొనసాగించాలంటూ ఆదేశించిన ఉన్నతాధికారిపై చర్యలు తీసుకోవాలని సీఈఓకు షరీఫ్ మరో లేఖ రాశారు. ప్రభుత్వంలోని ఓ ఉన్నతాధికారి రాష్ట్రంలోని జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, అధికారిక పత్రాలపై జగన్ బొమ్మ యథావిధిగా కొనసాగించాలని ఆదేశించారని లేఖలో తెలిపారు. ప్రభుత్వ అధికారిక పత్రాలైన పాస్‌బుక్‌లు, భూమి పత్రాలు, ఎల్.పి.ఎం లపై జగన్ బొమ్మ, నవరత్నాల లోగోను యథావిధిగా కొనసాగించాలని ఆ అధికారి ఆదేశాలు జారీ చేశారు. ఆ అధికారి వాట్సాప్ లో టెక్స్ మెసేజ్‌లు సైతం పంపుతున్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్న ఆయనపై చర్యలు తీసుకోవాలని షరీఫ్ కోరారు.

**తాడేపల్లి -మంగళగిరి కమిషనర్‌ను బదిలీ చేయాలి**

సొంత జిల్లాలో పనిచేస్తున్న మంగళగిరి - తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నిర్మల కుమార్‌ను వేరే జిల్లాకు బదిలీ చేయాలని కోరుతూ సీఈఓకు షరీఫ్ మరో లేఖ రాశారు.

నిర్మల కుమార్ గుంటూరు జిల్లాకు చెందినవారు. గుంటూరు కలెక్టర్ సైతం ఈ విషయాన్ని ధృవీకరించారు. సొంత జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తించటంపై అభ్యంతరాలు వస్తాయనే ఉద్దేశంతో నిర్మల్ కుమార్ చేపట్టాల్సిన ఎన్నికల విధులను కార్పొరేషన్‌లో ఆడిట్ విభాగం డిప్యూటీ డైరెక్టర్‌కి అప్పగించారు. మున్సిపల్ కమిషనర్ కన్నా కింది స్థాయి అధికారికి ఎన్నికల విధులను అప్పగించడం చట్టవిరుద్ధం. మున్సిపల్ కమిషనర్ నిర్మల కుమార్‌ను సొంత జిల్లా నుంచి ఇతర జిల్లాలకు బదిలీ చేయాలి షరీఫ్ కోరారు.

**దేవాదాయశాఖ అధికారులను తప్పించాలి**

దేవాదాయ శాఖ అధికారులను ఎన్నికల విధుల నుండి తొలగించాలని కోరుతూ సీఈఓకు షరీఫ్ మరో లేఖ రాశారు. దేవాదాయ శాఖ అధికారులకు, ప్రత్యేకించి ఆలయాల ఎక్జిక్యూటివ్ అధికారులకు ఎన్నికల విధులను కేటాయిస్తున్నారు. ఇది ఆయా ఆలయాల్లో జరిగే పూజల ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుంది. అందువల్ల ఆలయాల్లో పూజా కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసేలా ఎన్నికల విధులు, బాధ్యతల నుండి దేవాదాయశాఖ అధికారులను తప్పించాలని షరీప్ కోరారు.

# ఎన్నికల అక్రమార్కులపై కూటమి నేతల ఫిర్యాదు

- తాయిలాల గిడ్డంగులపై మౌనం వహిస్తున్న తిరుపతి కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలనని సీఈఓకు వినతి
- అధికారంలోకి వచ్చాక వాలంటీర్ల వ్యవస్థను మెరుగుపరుస్తాం
- తప్పుచేసే వాలంటీర్లు ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులవుతారు
- స్పష్టం చేసిన టీడీపీ నేత వర్ల రామయ్య



అమరావతి(చైతన్యరథం): ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న, వైసీపీ అక్రమాలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) ముకేష్ కుమార్ మీనాకు ఎన్డీఏ నేతలు ఫిర్యాదు చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, బీజేపీ నేతలు డాక్టర్ పార్థసారథి, పాతూరి నాగభూషణం, జనసేన నేత చిల్లపల్లి శ్రీనివాసరావు గురువారం సీఈఓకు కలిసి ఫిర్యాదు పత్రం అందజేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడారు.

**గోడౌన్ గుట్టు రట్టు చేసినా పట్టించుకోలేదు**



ఎన్నికల కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేయడం మాకు రోజువారీ పనిగా మారిందని వర్ల రామయ్య అన్నారు. శ్రీకాళహస్తిలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు వైసీపీ నేతలు భారీ ఎత్తున తాయిలాలు దాచిన గోడౌన్‌ను మా కార్యకర్తలు గుర్తించి, అధికారులకు అప్పగిస్తే, చిత్తూరు జిల్లా కలెక్టర్ ఏ మాత్రం పట్టించుకోవటం లేదు. ఫిర్యాదు చేయడానికి కలెక్టర్ దగ్గరకు వెళ్తే మా అభ్యర్థనను వినడానికి కూడా ఇష్టపడలేదు. తిరుపతి జిల్లాకు కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నప్పుడు వైసీపీ నాయకులందరినీ ఇళ్లకు వెళ్లి మరీ కలిసి శాలువాలు కప్పిన ఘనుడు ఆ కలెక్టర్. గోడౌన్‌లో దొరికినవన్నీ ప్రచార సామగ్రి అని పంచనామాలో రాశారట! కుక్కర్లు, చీరలు, వాచీలు, ఫ్యాన్‌లు ప్రచార సామగ్రి ఎలా అవుతుందో ఆ కలెక్టర్ సమాధానం చెప్పాలి. ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత కూడా పరిపాలన ఎన్నికల కమిషన్ చేతిలో ఉందో.. లేక జగన్ రెడ్డి చేతిలో ఉందో మాకు అర్థం కావడం లేదు. కో ఆపరేటివ్ సొసైటీలకు అధ్యక్షులుగా ప్రైవేటు వ్యక్తులున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే తక్షణమే వారు ఆ బాధ్యతల నుండి తప్పుకోవాలి. కానీ వారు ఇంకా కొనసాగుతున్నారు . దీనిపైనా ఈసీకి ఫిర్యాదు చేసి వెంటనే వారిని తొలంగించాలని కోరామని వర్ల తెలిపారు.

**వాలంటీర్ వ్యవస్థకు వ్యతిరేకం కాదు**

వాలంటీరు వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదు. అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తాం. ఇంకా మెరుగైన రీతిలో వారి సేవలను వినియోగించుకుంటాం. అధికార పార్టీకి వాలంటీర్లు దాసోహమై ఊడిగం చేయకూడదు...ప్రజలకు మాత్రమే సేవ చేయాలి. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన 441 మంది వాలంటీర్లు సస్పెండ్ అయ్యారు. నెల్లూరు జిల్లాలో కొంతమంది వాలంటీర్లపై క్రిమినల్ కేసులు కూడా నమోదయ్యాయి. వాలంటీర్లు ఇటువంటి తప్పిదాలు చేసి క్రిమినల్ కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తులో వారికి ప్రభుత్వ ఉద్యోగాలు రావు. కాబట్టే నిష్పక్షపాతంగా వ్యవహరించాలని మేము వాలంటీర్లను కోరుతున్నాం. జగన్ రెడ్డి జేబులో నుంచి, కొట్టేసిన, దోపిడీ చేసిన దాంట్లో నుంచి వారికి జీతాలు ఇవ్వడం లేదు. ప్రజల డబ్బుతోనే వారికి జీతాలు ఇస్తున్నారని వాలంటీర్లు గ్రహించాలి. ప్రజాధనం నుంచి జీతాలు తీసుకుంటున్నారు కాబట్టి ప్రజలకు జవాబుదారీతనంగా వ్యవహరించాలి.. వైసీపీకి కాదని వాలంటీర్లకు వర్ల హితవు పలికారు.

**భువనేశ్వరి పరామర్శ ఎన్నికల ప్రచారం ఎలా అవుతుంది..**

టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనోవేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉన్నామని చెప్పేందుకు నేరుగా మృతుల కుటుంబసభ్యులను కలిసి నారా భువనేశ్వరి పరామర్శించి, కార్యకర్తలకు భరోసా కల్పిస్తున్నారు. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ఆర్థిక సాయం చేయకూడదనే ఉద్దేశంతో మృతుల కుటుంబాలకు ఎప్పుడో ఆర్థిక సాయం అందించాం. కానీ వైసీపీ నాయకులకు బుర్ర లేకుండా 'నిజం గెలవాలి' పర్యటనపై ఆరోపణలు చేస్తున్నారు. వీరందరిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాం. తప్పకుండా వారందరిపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని సీఈవో హామీ ఇచ్చారని వర్ల వివరించారు.

**జగన్ రెడ్డిని జనం నమ్మరు**

దోపిడీ సొమ్ముతో తాయిలాలు కొని...ఓటర్లకు పంపిణీ చేసి అధికారాన్ని నిలబెట్టుకోవాలని చూస్తున్న జగన్ ఆశలు అడియాశలవుతాయి. జగన్‌ను గద్దె దింపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఒక్క ఛాన్స్ అంటుంటే ప్రజలు గతంలో నీకు ఒక్క ఛాన్స్ ఇచ్చారు. ఎంత ప్రలోభ పెట్టినా ఈ సారి ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. ఓటర్లకు తాయిలాల పంపిణీతో అక్రమ, అవినీతి మార్గాలను అనుసరిస్తున్న జగన్ రెడ్డి పార్టీపై ఎన్నికల కమిషన్ ఉక్కుపాదం మోపాలని ఈసీని కోరామని వర్ల రామయ్య చెప్పారు.

# అబద్ధాలు వాస్తవాలను కప్పిపుచ్చలేవు!

తనను తానూ పేదల ప్రతినిధిగా చెప్పుకొంటూ మారీచుడిని మించిన మాయావి తనం ప్రదర్శిస్తూ పేద ప్రజలను ఏమారుస్తున్నాడు జగన్ రెడ్డి. కానీ ఈ సారి ఏ మాయలు, ఏ అబద్ధాలు జగన్‌ని కాపాడలేవు. జగన్ రెడ్డిది ముగిసిన చరిత్ర. గతంలో రాబిన్ హుడ్ దోచుకొనే వాడు కానీ... పేదలకు పంచే వాడు. జగన్‌కి దోచుకోవడ, దాచుకోవడమే తెలుసు. ఈ నయా పేదల ప్రతినిధి అయిన జగన్మోహన్ రెడ్డి పేదల తరపున మాట్లాడుతూ అపర కుబేరుడి అవతారం ఎత్తారు. ఇది జగన్ నీచ రాజకీయం. ఈ ఐదేళ్లలో పేదలకు పంచింది జగన్‌రెడ్డి దోచింది ఎంతో... లెక్కగట్టి నిగ్గు తేలిస్తే అసలైన పెత్తందారుడు ఎవరో బయటపడుతుంది. జగన్ బతుకంతా మోసం, అబద్ధాలే. అవి లేకపోతే ఆయన రాజకీయ బతుకు లేదు. సిద్ధం సభలో సీఎం జగన్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసానని, అనేక అబద్ధాలు ఎన్నో చెప్పారు. అంతేకాదు 14 ఏళ్ళ ముఖ్యమంత్రిగా వున్నానని చెప్పుకొనే చంద్రబాబు పేరు చెబితే ఏ ఒక్క పథకం అయినా గుర్తుకు వస్తుందా అని ప్రశ్నించారు. కానీ తమరి పేరు చెబితే ఏమి గుర్తుకు వస్తున్నాయో జగన్ తెలుసుకోవాలి. తమరి పేరు చెప్పగానే ప్రత్యేకంగా ప్రజలకు గొడ్డలి గుర్తుకు వస్తుంది. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్షకోట్ల ప్రజాధనం దోపిడీ,11 సీబీఐ, ఆరు ఈడీ ఛార్జి షీట్లు, 16 నెలలు జైలు గుర్తుకు వస్తుంది. తల్లికి, చెల్లికి వెన్ను పోటు గుర్తుకు వస్తుంది. అక్కసుతో, కుట్రతో కూల్చివేసిన ప్రజావేదిక గుర్తుకు వస్తుంది. దుర్బుద్ధితో మరణశాసనం రాసిన అమరావతి గుర్తుకు వస్తుంది. పాడుపెట్టిన అయిదు కోట్ల ఆంధ్రుల జలదేవాలయం పోలవరం గుర్తుకు వస్తుంది. అయిదు రూపాయలకే అన్నార్తుల ఆకలి తీరుస్తున్న అన్నక్యాంటీన్లను రద్దు చేసి పేదల పొట్ట కొట్టిన మీ కురస బుద్ధి గుర్తుకు వస్తుంది. మీ పేరు చెబితే విద్యుత్తు కోతలు, అంధకారం, నడ్డి విరుస్తున్న విద్యుత్తు చార్జీలు గుర్తుకు వస్తాయి. వ్యవ సాయ సంక్షోభం,రైతు ఆత్మహత్యలు, రైతులు అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలో 2వ స్థానం గుర్తుకు వస్తుంది. మీ పేరు చెబితే పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు పారి పోవడం గుర్తుకు వస్తుంది. మహిళలపై జరుగుతున్న ఘోరాలు, అఘాయిత్యాలు గుర్తుకు వస్తాయి. యథేచ్ఛ గా సహజ వనరులను దోపిడీ గుర్తుకు వస్తుంది. గుంటలు పడి చెరువులను తలపిస్తున్న రోడ్లు గుర్తుకు వస్తాయి. తమరి పాలన చూస్తే ఆఫ్ఘనిస్తాన్ లో ఆటవిక రాజ్యాన్ని ఏలుతున్న తాలిబన్ల పాలన గుర్తుకు వస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై దాడులు గుర్తుకు వస్తున్నాయి. పాఠశాల విద్యను నాశనం చెయ్యడం, నవరత్నాలు పేరుతో నవ మోసాలు చేసింది గుర్తుకు వస్తుంది. తమరి పేరు చెబితే ఇవ్వన్నీ గుర్తుకు వస్తున్నాయి జగన్‌రెడ్డి. మీరు అందంగా పరిపాలిస్తే ఇతరులను విమర్శించే అర్హత ఉంటుంది. రాష్ట్రాన్ని శిథిలం నుండి శిఖరానికి చేర్చిన చంద్రబాబుపై విమర్శలు చేయడం జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. ఇంకా ఎన్నాళ్లు ఏడుస్తావు చంద్రబాబుపై... ముందు సునీత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. వైసీపీ పునాదులు వివేకానందరెడ్డి రక్తంలో మునిగాయా లేదా? ఇంకా ఎన్నాళ్లు బుకాయిస్తావు?

## నవరత్నాల పేరుతో అరచేతిలో వైకుంఠం

తమ పార్టీ మేనిఫెస్టో బైబిల్, భగవద్గీత, ఖురాన్ తో సమానమని మేనిఫెస్టోను పవిత్రంగా భావిస్తామని, అందుకే ఇచ్చిన హామీలన్నింటిని తూ.చ తప్పకుండా అమలు చేసామని చెప్పడం పచ్చి అబద్ధం. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో ప్రతి హామీని ఉల్లంఘించి తాము చెప్పిన పవిత్ర గ్రంథాలను తుంగలో తొక్కిన ఘనుడు జగన్‌రెడ్డి. నవరత్నాలతో కూడిన వైసీపీ మేనిఫెస్టోలోనూ 730 హామీలిచ్చి వాటిలో 85 శాతం అమలు చేశానని ప్రతిరోజు అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారు. మాట తప్పని, మడమ తిప్పని, విశ్వసనీయతకు నిలువెత్తు టద్దమైన కుటుంబానికి చెందిన వాడినంటూ విన్యాసాలు చేస్తున్న జగన్ రెడ్డి మాట తప్పని, మడమ తిప్పని హామీ కానీ, అంశం కానీ లేదు. త్వరలో రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలకు మరో మేనిఫెస్టో అంటూ మరోసారి రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా పేదలను మోసం చేయటానికి సిద్ధమంటూ ప్రజల్లోకి వస్తున్నారు. మరోసారి మోసపు హామీలతో నూకలు జల్లడానికి వస్తున్నారు మోసపోకండి. బలి ఇచ్చేముందు బలంగా మేపుతారు. కావున ప్రజలు కళ్ళు తెరచి ఆలోచించాలి. తమ మేనిఫెస్టోలో పెట్టిన హామీల్లో 99 శాతం మేర నెరవేర్చేశామని. 87 శాతం కుటుంబాలకు సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు చెప్పడం ఆయన దొంగ బుద్ధికి నిదర్శనం. సంపూర్ణ మద్యపాన నిషేధం హామీని మద్యంలో ముంచాడు. గత ఎన్నికలకు ముందు మద్యపానం వలన ప్రజల జీవితాలు నాశనమవుతున్నాయని, కుటుంబ వ్యవస్థ ఛిన్నాభిన్నమవుతోందని, కనుక అధికారంలోకి వచ్చాక దశల వారీగా మద్యాన్ని నిషేధిస్తానని. మద్యాన్ని నిషేధించిన తర్వాతే 2024 ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని జగన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీని గాలికి వదలి తన అస్మదీయుల ద్వారా నకిలీ మద్యాన్ని తయారు చేయించి, నకిలీ మద్యాన్ని ఏరులై పారించి, రేట్లను భారీగా పెంచి, సంవత్సరానికి ప్రజల నుండి రూ.25 వేల కోట్లను పిండుకుంటూ, ఈ ఐదేళ్లలో రూ.1.25 లక్షల కోట్ల మేరకు జగన్ ప్రభుత్వం ప్రజల నుండి పిండుకోవడం జగన్‌రెడ్డి విశ్వసనీయతకు నిదర్శనం. అన్నదాతకు అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చారు.

రాష్ట్రంలో కోటి మంది రైతులు వున్నారని, రైతుభరోసా ద్వారా రూ 13,500 ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక 54 లక్షల మందికి కుదించారు,తరువాత కేంద్రం కిసాన్ సమ్మాన్ యోజన కింద ఇస్తున్న రూ.6000 లకు,రాష్ట్ర ప్రభుత్వం రూ. 7,500 కలిపి రూ 13,500 కలిపి ఇచ్చారు. చివరికి ఆ రూ.7,500 మూడు సార్లు ఇచ్చారు.. మరి ఈ రైతు భరోసా పథకం ఏ రైతుని ఆదుకోలేదు. ఐదేళ్లలో 3000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు.

## విశ్వసనీయత అంటూ విన్యాసాలు

అబద్ధం చెబితే అన్నం పుట్టదేమోకానీ ఓట్లు మాత్రం పడితీరతాయనే సూక్ష్మాన్ని జగన్ గుర్తించాడు. జగన్ లో నిజం అనేది అంజనం వేసి వెతికినా కమీపించదు. నోరు తెరిచి నిజంచెప్పడం మహా పాపం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇక విశ్వసనీయత అంటూ విన్యా సాలు. అదికూడా జగన్‌లో నేతి బీర చందమె. ప్రభుత్వ ఖర్చుతో నిర్వహిస్తున్న బటన్ నొక్కుడు సభల్లోనూ, వైసీపీ సమావేశాల్లోనూ, అనర్గళంగా అబద్ధాలు చెబు తూ ప్రజలను వంచిస్తున్నారు జగన్‌రెడ్డి. ప్రజా జీవి తంలో కొన్ని అబద్ధాలు సహజమే,కానీ జీవితం అంతా అబద్ధాలే అయితే ఇక ఏమని వర్ణించాలి? బడుగు, బలహీనవర్గాల ప్రజలను జగన్ ఉద్ధరించాడట, వ్యవ సాయం, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలలో పురో గతి సాధించానని, ప్రజలకు అంత చేసాను, ఇంత చేసాను అంటూ మారీచుణ్ణి మించిన మాయావి తనం తో జనాన్నిఏమారుస్తున్నారు. బూటకపు హామీలతో బురిడీ కొట్టించి అధికారంలోకి వచ్చిన జగన్... ఇచ్చిన హామీలన్నిటికి పంగనామాలు పెట్టారు. ఎన్నికలకు తామంతా సిద్ధం అంటూ మరోసారి మోసపు వలలు తీసుకొని జనంలోకి వస్తున్నారు. ప్రతి బటన్ నొక్కుడు సభలోనూ, పార్టీ సభల్లోనూ జగన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతి ఇంటికి చెప్పిన మేరకు మంచి చేశానని, 130 సార్లు బటన్ నొక్కి రూ.2.75 లక్షల కోట్లు నేరుగా ప్రజలకు అందించానని. దేవుడు ఉన్నాడని, తిరిగి అధికారం మనదేనని ఊదరగొడుతున్నారు. పేదల సంక్షేమంలో అందరికన్నా తానే మిన్న అని నిత్యం అబద్ధాల వరద పారిస్తున్న జగన్‌రెడ్డి నవరత్నాల్లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేయకుండా కనీసం పేదలకు రూ.2 లక్షల కోట్లకు పైగా మోసం చేశారు. జనం కళ్ళకు గంతలు కట్టే రాజకీయంలో జగన్ రాటు తేలారు. నవరత్నాలు అంటు కొండత రాగం తీసి అధికారంలోకి వచ్చి నవరత్నాల అమలులో నైవేద్యం పెట్టి చేతులు దులుపు కొన్నవిషయం విదితమే.

## అబద్ధాలే ప్రచారాస్త్రాలు

ఏ ముఖ్యమంత్రి అయినా ఐదేళ్లలో తానూ ఎం చేసామో చెప్పి ఓట్లు అడుగుతారు. కానీ జగన్‌రెడ్డి చేసింది ఏమిటో చెప్పుకోవడానికి లేక అబద్ధాలే ప్రచారం చేసి నమ్మించాలని చూస్తున్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన వేదిక పైనే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిఐదేళ్లలో 6సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి పేదలపై భారాలు వేసి డబ్బు గుంజడం ఏ విధమైన ప్రజాహితమో చెప్పాలి.

ఈ విధంగా నవరత్నాలలోని కొన్ని పథకాలలోనే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పేదలకు రూ.2 లక్షల కోట్లకు పైగా మోసం చేశారు. మద్యపాన నిషేధం రూ 1,25,000కోట్లు - అమ్మఒడి రూ 31,500 కోట్లు-రైతు భరోసా రూ 21,600 కోట్లు-విద్యాదీవెన రూ 10,500 కోట్లు- పక్కా ఇళ్ల నిర్మాణం రూ 10,000 కోట్లు- చేయూత రూ 3,000 కోట్లు -వసతిదీవెన రూ 2,000 కోట్లు -పెన్షన్లు రూ 1,200-మొత్తం రూ.2,12,800 కోట్లు. ఈ విధంగా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పేదలకు రూ.2,12,800 లక్షల కోట్లకు పైగా మోసం చేశారు. ఏది ఏమైనా జగన్ తన పరిపాలనపై ఎన్ని గురివింద మాటలు చెప్పినా ప్రజలు నమ్మడానికి, మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేరు. తుగ్లక్ పాలనతో జనజీవనాన్ని అంధకారం చేసిన జగన్‌రెడ్డి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు.

## రూ.10 లక్షల కోట్ల అప్పులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి?

లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేశామని, ఇచ్చిన హామీల్లో 99.05 శాతం అమలుచేసి రికార్డు నెలకొల్పామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. 100 శాతం అమలు చేశామని చెప్పండి. అబద్ధాలకు హద్దు వుంటుంది. అబద్ధాలు చెప్పి చెప్పి జగన్ నాలుక మరింత పదు ను తేలింది. ఆయన ఇచ్చిన హామీల్లో 5 శాతం హామీలు కూడా అమలు కాలేదు. ఇప్పటి వరకు దాదాపు రూ.2 లక్షల 75 వేల కోట్లను నేరుగా ప్రజలకు అందించా మని చెప్పారు. మరి ఐదేళ్లలో మద్యం ద్వారా, విద్యుత్తు ఛార్జీలు, పన్నులు ద్వారా ప్రజలనుంచి పిండుకొన్నది ఎంత? మీరు ప్రజలపై భారాలు వేసి దోచుకొన్న దాని నుంచి, మీరు అందించింది తీసి వేస్తే ప్రజలకు దక్కింది ఎంత? మీరు చెప్పేది కొండంత. ప్రజలకు దక్కింది పిసరంత.

మీరు ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. మీరు చేసిన అప్పులో రూ.2 లక్షల 75 వేల కోట్లు పొతే మిగిలిన డబ్బు ఎవరి జేబుల్లోకి పోయింది. గత చంద్రబాబు ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ చేయగా.. జగన్‌రెడ్డి ప్రభుత్వం దాన్ని 10 లక్షలకు కుదించింది. సాయం కూడా సంవత్సరానికి రూ.30 వేల నుంచి రూ. 70 వేల వరకు అందించాల్సివుండగా ఇందులో కూడా భారీగా కోతలు విధించారు. విద్యాదీవెన కింద ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ చదివే ప్రతి విద్యార్థికి రూ.10,000, రూ.15,000, రూ.20,000 చొప్పున ప్రతి సంవత్సరం భోజనం, వసతి, ఇతర ఖర్చులకు ఇస్తానని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి వాస్తవంలో సగటున సంవత్సరానికి ఇప్పటి వరకు రూ.9 వేలే అందించి పేద విద్యార్థుల బ్రతుకులను చిందరవందర చేశారు.

పేదలకు ఐదేళ్లలో 25 లక్షల పక్కా ఇళ్లు ఉచితంగా నిర్మిస్తానని జగన్‌రెడ్డి హామీ ఇచ్చి ఇప్పటి వరకు కేవలం ఐదు లక్షల ఇళ్ల నిర్మాణం మాత్రమే చేశారు. చేయూత పథకం కింద 45-59 సంవత్సరాల వయసులో ఉన్న మహిళలకు నెలవారీ పింఛను ఇస్తామన్న హామీని గాలికొదిలిన జగన్‌రెడ్డి ప్రతి మహిళకు సంవత్సరానికి రూ.18,750 మాత్రమే ఇస్తున్నారు. ఏటా జనవరి 1న జాబ్ కేలెండర్ ఇస్తాం హామీని తుంగలో తొక్కాడు. గద్దెనెక్కిన వారంలోగా సీపీఎస్ రద్దు చేస్తామని ఉద్యోగులను వంచించేలా జీపీఎస్ తీసు కొచ్చి తడిగుడ్డతో ఉద్యోగుల గొంతు కోశారు. అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీ కరణ మమ అనిపించారు. ఇలా అనేక హామీలకు పంగనామాలు పెట్టిన పెద్ద మనిషి 99 శాతం హామీలను అమలు చేసేశామని బరితెగించి బుకాయిస్తున్నాడు.



- తొండపు దశరథ జనార్ధన్
టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు

## టూకీగా..

అలిపిరి నడక మార్గంలో

### మరోసారి చిరుత కలకలం

తిరుమల: తిరుమల అలిపిరి నడక మార్గంలో మరోసారి చిరుత కదలికలు కనిపించాయి. దీంతో కాలినడక భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమలకు ప్రతి రోజు వేలాది మంది భక్తులు వస్తుంటారు. తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి ఎక్కడెక్కడి నుంచో భక్తులు తరలి వస్తుంటారు. కొండపైకి చాలా మంది భక్తులు నడక మార్గంలో వెళ్తుంటారు. అయితే కొంత కాలంగా నడక మార్గంలో వెళ్తున్న భక్తులను చిరుతలు భయాందోళనలకు గురి చేస్తున్నాయి. గతంలో భక్తులపై చిరుతలు దాడులు చేసిన ఘటనలు అందరికీ తెలిసిందే. చిరుత దాడిలో ఒక బాలిక ప్రాణాలు కోల్పోయింది. టీటీడీ విజిలెన్స్ సిబ్బంది, ఫారెస్ట్ అధికారులు కొన్ని చిరుతలను పట్టుకుని జూలో వదిలేశారు.

తాజాగా మరోసారి తిరుమల నడక మార్గంలో చిరుత కలకలం చెలరేగింది. అలిపిరి నడక మార్గంలో చిరుత సంచరిస్తున్న దృశ్యాలు ట్రాప్ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈనెల 25, 26 తేదీల్లో చిరుత సంచరించింది. నడక మార్గానికి 150 మీటర్ల దూరంలో చిరుత సంచరించినట్టు అధికారులు గుర్తించారు. మరోవైపు రాత్రి సమయంలో భక్తులను గుంపులు గుంపులుగా మాత్రమే అధికారులు అనుమతిస్తున్నారు. కర్రలు, సెక్యూరిటీ సిబ్బంది రక్షణలో భక్తులను పంపుతున్నారు. ఉదయం 6గంటల నుంచి రాత్రి 10 వరకు మాత్రమే అలిపిరి మార్గంలో భక్తులను అనుమతిస్తున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. రాత్రి వేళల్లో భక్తులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

ఆత్మహత్యాయత్నం చేసిన

### తమిళనాడు ఎంపీ మృతి

కోయంబత్తూర్: రానున్న ఎన్నికల్లో పోటీకి టిక్కెట్ రాలేదనే మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం చేసిన తమిళనాడులోని ఈరోడ్ ఎండీఎంకే ఎంపీ ఎ.గణేశమూర్తి గురువారం కోయంబత్తూర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కన్నుమూశారు. లోక్‌సభ ఎన్నికల్లో టికెట్ రాకపోవడంతో తీవ్ర మనస్తాపం చెందిన ఆయన గత ఆదివారం క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. తీవ్ర అనారోగ్యం పాలైన ఆయనను కుటుంబసభ్యులు వెంటనే స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించారు. ఆయన ఆరోగ్యం విషమించడంతో కోయంబత్తూర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా గురువారం ఉదయం కన్నుమూశారు. క్రిమిసంహారక మందు తాగి గణేశమూర్తి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డట్లు అంతకుమునుపు కుటుంబసభ్యులు మీడియాకు తెలిపారు.

### తేజస్-ఎంకే 1ఏ యుద్ధ విమానం తొలిసారిగా పూర్తిస్థాయి గగన విహారం

బెంగళూరు: భారత్ దేశీయంగా అభివృద్ధి చేసిన యుద్ధ విమానం తేజస్. దీన్ని మరింత ఆధునికీకరించి తేజస్-ఎంకే 1ఏ వెర్షన్ కు రూపకల్పన చేశారు. ఇప్పుడీ సరికొత్త పోరాట విమానం తొలిసారిగా పూర్తిస్థాయిలో విజయవంతంగా గగన విహారం చేసింది. ఇప్పటికే ఈ తేలికపాటి యుద్ధ విమానం భారత వాయుసేన అమ్ములపొదిలో చేరింది. గురువారం బెంగళూరులో అన్ని హంగులతో, సకల అస్త్రశస్త్రాలను అమర్చుకుని సంతృప్తికరంగా గగన విహారం చేసింది. భారత రక్షణ రంగ పరిశోధన అభివృద్ధి సంస్థ డీఆర్‌డీవో అనుబంధ సంస్థ ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ఈ ఫైటర్ జెట్‌ను డిజైన్ చేసింది. తేజస్ ఎంకే1ఏ యుద్ధ విమానాలను ప్రభుత్వ రంగసంస్థ హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారుచేస్తోంది. గత కొన్నేళ్లుగా అనేకపర్యాయాలు తేజస్ యుద్ధ విమానాలకు ట్రయల్స్ నిర్వహించారు. తాజా గగన విహారం 18 నిమిషాల పాటు సాగింది. రిటైర్డ్ గ్రూప్ కెప్టెన్ కేకే వేణుగోపాల్ ఈ విమానాన్ని నడిపారు. త్వరలోనే ఈ విమానాలను వాణిజ్య ప్రాతిపదికన సరఫరా చేసే అవకాశాలున్నాయి.

# వివేకా హత్య కేసులో జగన్‌ది విలన్ పాత్ర

- హంతకులను రక్షించటంపై సునీత ఆవేదన
- జగన్‌కు చిన్నాన్న అంటే అర్థం కూడా తెలియదు
- హంతకులకు ఓటు వేయొద్దని మరోసారి ప్రజలకు విజ్ఞప్తి



హైదరాబాద్: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు చిన్నాన్న అంటే అర్థం తెలుసా అని మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత ప్రశ్నించారు. హంతకులకు ఓటు వేయవద్దని మరోమారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ హైకోర్టు వద్ద గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి సీఎం జగన్ ప్రొద్దుటూరు సభలో చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. చిన్నాన్న అంటే అర్థం తెలుసా? నాన్న తర్వాత నాన్న. అలాంటి వ్యక్తిని దారుణంగా చంపేస్తే అధికారంలో ఉండికూడా హంతకులను పట్టుకోలేకపోయారు. పైగా...చిన్నాన్న కుమార్తెపైనే నిందలు వేస్తున్నారు. చిన్నాన్న కూతురు మీద నిందలు వేయడం న్యాయమా? నేను కోర్టుల చుట్టూ, పోలీసుల చుట్టూ తిరుగుతున్నా కనీసం స్పందించావా? చిన్నాన్న చనిపోతే కనీసం న్యాయం చేయలేవా? మీ చెల్లి.. హంతకులను అరెస్ట్ చేయాలంటూ కోర్టులు, పోలీసుల చుట్టూ తిరుగుతుంటే అన్నగా మీ బాధ్యత ఏంటి? బంధుత్వాలకు అర్థం తెలుసా? చిన్నాన్నను ఎవరు చంపారో దేవుడికి తెలుసు, జిల్లా ప్రజలకు తెలుసు అంటున్నారు. అవును మీరు నిజమే చెప్పారు. వివేకాను చంపించింది ఎవరో... దేవుడికి, మీకు, జిల్లా ప్రజలకు తెలుసు. అందుకే నిందితులను అంత బాగా రక్షిస్తున్నారని సునీత తప్పుబట్టారు.

**నిందితులను రక్షిస్తున్నది మీరే**

స్వయంగా అప్రూవర్‌గా మారిన హంతకుడే చెబుతున్నాడు...వైఎస్ భాస్కర్‌రెడ్డి,అవినాష్‌రెడ్డే వివేకాను హత్య చేయించారని. అయినప్పటికీ హంతకులను జగన్ ఇప్పటికీ వెనకేసుకొస్తున్నాడు. ఐదేళ్లు మీ ప్రభుత్వం ఉండి కూడా ఏం చేశారు? నిందితులను రక్షించేది మీరు కాదా? గతంలో సీబీఐ విచారణ కోరింది మీరే... ఆ తర్వాత పిటిషన్ ఉపసంహరించుకున్నదీ మీరే. ఎన్నికలు వస్తున్నాయని ఐదేళ్ల తర్వాత చిన్నాన్న గుర్తొచ్చారా? మీరు చేయాల్సిన పని సరిగా చేయనందుకే నేను బయటకు రావాల్సి వచ్చింది. ఎవరు స్వార్థపరులు? ఎవరు పదవుల కోసం వివేకా హత్య కేసును వాడుకుంటున్నారని సునీత సూటిగా ప్రశ్నించారు.

**న్యాయం కోసం పోరాడుతున్నా**

హంతకులకు ఓటు వేయమని మీరు అడుగుతున్నారు. సినిమాలో రౌడీలు ఉంటారు, వారిని నడిపించే విలన్ ఉంటాడు. కేవలం రౌడీలను పట్టుకుంటే సరిపోతుందా? విలన్‌ను కూడా పట్టుకోవాలి కదా. ఆ విలన్ పాత్రధారి మీరేనా? పాత్రధారులు సరే.. సూత్రధారులను కూడా అరెస్ట్ చేయాలి కదా? చిన్నాన్న చనిపోయి ఐదేళ్లు అవుతోంది. మరోసారి సానుభూతి పొంది ఎన్నికల్లో ఓట్లకోసం పాకులాడుతున్నారు. తండ్రిని కోల్పోయి నేను న్యాయం కోసం పోరాడుతున్నా. హంతకులకు ఓటు వేయవద్దని మరోసారి ప్రజలను కోరుతున్నా. పదవుల కోసం పాకులాడుతున్నానని నాపై ఆరోపణలు చేస్తున్నారు. న్యాయం కోసం, ధర్మం కోసం నేను పోరాడుతున్నా. సానుభూతి కోసమే ఎన్నికల వేళ చిన్నాన్న హత్యను జగన్ తెరపైకి తెస్తున్నారు. వైసీపీ పునాదులు వివేకా రక్తంలో మునిగి ఉన్నాయని సునీత ఆవేదన వ్యక్తం చేశారు.

అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దుపై

# దస్తగిరి పిటిషన్‌ను తిరస్కరించలేం

- స్పష్టం చేసిన తెలంగాణ హైకోర్టు
- అప్రూవర్ గా మారిన దస్తగిరి పిటిషన్ చెల్లదన్న అవినాష్ తరపు లాయర్
- పిటిషన్ వేసే హక్కు అప్రూవర్‌కు ఉంటుందన్న హైకోర్టు
- తదుపరి విచారణ ఏప్రిల్ 4కు వాయిదా

హైదరాబాద్: వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దుచేయాలని కోరుతూ దస్తగిరి వేసిన పిటిషన్‌ను తిరస్కరించలేమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈకేసులో దస్తగిరి అప్రూవర్‌గా మారిన సంగతి తెలిసిందే. దస్తగిరి పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. వాదనల సందర్భంగా అవినాష్ తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ... అప్రూవర్‌గా మారిన దస్తగిరికి బెయిల్ రద్దుచేయాలని కోరే అధికారం లేదని చెప్పారు.

ఈ సందర్భంగా హై కోర్టు స్పంది స్తూ... ఇటీవలే ఎన్ఐఏ కేసులో అప్రూవర్ వేసిన పిటి షన్‌ను డివిజన్ బెంచ్ అనుమతించిందని తెలిపింది. పిటిషన్ వేసే హక్కు అప్రూవర్‌కు ఉంటుందని స్పష్టం చేసింది. దస్తగిరి పిటిషన్‌ను తిరస్కరించలేమని చెప్పింది. తరుపరి విచారణను ఏప్రిల్ 4కు వాయిదా వేసింది.

**రక్షణ కల్పించాలన్న దస్తగిరి పిటిషన్‌పై కీలక ఆదేశాలు**

తన కుటుంబ సభ్యులకు సీఎం జగన్, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిల నుంచి రక్షణ కల్పించాలంటూ దస్తగిరి వేసిన పిటిషన్‌పై కోర్టు కీలక అదేశాలు జారీ చేసింది. దీనిపై విచారణ జరిపిన సమర్పించాలని సీబీఐ-యాంటీ కరప్షన్ జోన్ డిప్యూటీ లీగల్ అడ్వైజర్‌ని నాంపల్లి కోర్టు ఆదేశించింది. తమకు అనుకూలంగా సాక్ష్యం చెప్పాలంటూ జగన్, అవినాష్ రెడ్డి అనుచరులు తన కుటుంబ సభ్యులను వేధిస్తున్నారంటూ నాంపల్లి కోర్టులో దస్తగిరి పిటిషన్ దాఖలు చేశాడు. తన తండ్రిపై విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచిన ఘటనపై ఫిర్యాదు ఇచ్చినా పోలీసులు తీసుకోవటం లేదని పేర్కొన్నాడు.

ఈ పిటిషన్‌పై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని సీబీఐ అధికారులను నాంపల్లి కోర్టు ఆదేశించింది. మాజీ మంత్రి వైఎస్ వివేకా కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి తండ్రి హాజీపీరాపై గుర్తుతెలియని వ్యక్తులు కొద్ది రోజుల క్రితం దాడి చేసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలోనే దస్తగిరి తన కుటుంబానికి రక్షణ కల్పించాలంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు.

# విధ్వంస పాలనకు ముగింపు పలికేందుకే పొత్తులు

- స్పష్టం చేసిన పురందేశ్వరి

తణుకు: రాష్ట్రంలో ఐదేళ్లుగా కొనసాగుతున్న విధ్వంస పాలనకు ముగింపు పలికేందుకే టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. ఏపీలో వైసీపీ అరాచక, విధ్వంసకర పాలన కొనసాగుతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల శ్రేయస్సు కోసం వైసీపీ పాలనకు చరమగీతం పలకాలన్నారు. వైసీపీ అరాచక పాలనకు ముగింపు పలికేందుకే టీడీపీ, జనసేనలతో బీజేపీ కలిసిందని చెప్పారు. పొత్తులో ఉన్న ఈ మూడు పార్టీలు వేరైనా... అజెండా మాత్రం ఒకటేనని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిన వైసీపీకి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెపుతారని జోస్యం చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో బీజేపీ నేతలతో పురందేశ్వరి గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. అవినీతి రహిత పాలనను అందిస్తున్నారని చెప్పారు. పేదవాడి జీవితానికి మోదీ భరోసా కల్పించారన్నారు. ఆర్టికల్



370 రద్దు, అయోధ్య రామాలయ నిర్మాణం వంటి ఎన్నో గొప్ప పనులు చేశారని చెప్పారు. మోదీ పాలనలో దేశంలో పేదరికం తగ్గుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల కూటమి విజయం సాధించి... రాష్ట్ర అభివృద్ధికి పునాది వేస్తామని చెప్పారు. కేంద్రంలో, రాష్ట్రంలో రెండు చోట్లా ఎన్డీయే ప్రభుత్వాలే వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

అచ్చెన్నాయుడికి

# హైకోర్టులో ఊరట

- *స్కిల్ కేసులో తొందరపాటు చర్యలు వద్దని ఆదేశం*
- *విచారణ ఏప్రిల్ 2కు వాయిదా*

అమరావతి: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆయనపై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్ట్ ఆదేశాలు జారీచేసింది.స్కిల్ కేసులో అచ్చెన్నాయుడు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. అదనపు వివరాలు సమర్పించేందుకు సీఐడీ తరపు న్యాయవాది సమయం కోరారు. దీంతో హైకోర్టు విచారణను ఏప్రిల్ 2కి వాయిదా వేసింది. అప్పటి వరకూ పిటిషనర్‌పై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కాగా..స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నిందితుల జాబితా క్రమక్రమంగా పెరుగుతూ పోయిన విషయం తెలిసిందే.ఈకేసులో టీడీపీ అధినేతనారా చంద్రబాబునాయుడును అరెస్టుచేసిన సీఐడీ విజయవాడలోని కోర్టులో సమర్పించిన రిమాండ్‌రిపోర్టులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్లను కూడా చేర్చింది.

జూనియర్ లెక్చరర్ల పదోన్నతులపై

# హైకోర్టు ఫైర్

- *ప్రభుత్వ ఉత్తర్వుల నిలిపివేత*
- *విచారణ ఏప్రిల్ 1కి వాయిదా*

అమరావతి: ఏపీ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. జూనియర్ లెక్చరర్లకు పదోన్నతి కల్పిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైకోర్టులో ఐదుగురు పిటిషనర్లు వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలపై హైకోర్టు గురువారం విచారణ చేపట్టింది. నాన్ టీచింగ్ స్టాఫ్‌ను ప్రిన్సిపాళ్లుగా ఎలా నియమిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ జీవో ఇచ్చిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని జైలుకు పంపించాలని మండలించింది. అసమర్థులను విద్యాసంస్థలకు అధిపతులుగా నియమిస్తే.. విద్యార్థుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించింది. ఇలాంటి ఉత్తర్వులను జారీ చేయడం ఆత్మహత్యాసదృశ్యమే అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ చర్యలను అనుమతిస్తే విద్యా వ్యవస్థ విధ్వంసానికి దారి తీస్తుందని మండిపడింది. జీవోపై వివరణ ఇచ్చేందుకు కోర్టు ముందు హాజరు కావాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించింది. జూనియర్ కాలేజీల్లో 197మంది జూనియర్ లెక్చరర్లకు ప్రిన్సిపాల్స్‌గా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 1వ తేదీకి వాయిదా వేసింది.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### ఎడాపెడా..!!

గెలుపుపై అనుమానాలు ముసిరినపుడు -వెన్నులో ఓటమి వొణుకపుతుంది. ఇది సహజం! ఓటమి ఖాయమన్న నమ్మకాలు బలపడినపుడు -గెలుపుపై కాంక్ష తెగబడుతుంది. ఇది వైసీపీ నైజం! ఎన్నికలలో ఎలాగైనా నెగ్గడానికి ఫ్యాను పార్టీ అన్వేషిస్తున్న, అనుసరిస్తున్న 'మార్గాలు' చూస్తుంటే -అగ్రనేత జగన్ చిగురుటాకులా వొణుకుతున్నాడన్న విషయం సామాన్య బుర్రలకూ అర్థమయ్యేదే. నిజానికి ఓటమి భయంకంటే.. తరువాత ఎదుర్కోవాల్సిన పరిణామాలే జగన్‌ను మిక్కిలి వొణికిస్తున్నాయని భావించడంలో తప్పేమీ లేదు. ఈ ఎన్నికలలో గెలుపుమీదే జగన్ భవిష్యత్ ఆధారపడి ఉంది. ఇప్పుడు ఓటమి ఎదురైతే -జీవితంలో 'గెలుపు' అవకాశం ఉండదని ఆయనకూ తెలుసు. గెలుపోటముల సందిగ్ధావస్థే -వైసీపీని ఉక్కిరిబిక్కిరి చేస్తోందన్నది నిజం!

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల 'కోడ్' కూసి చాలారోజులే అయ్యింది. కాని -అలాంటి వాతావరణం కనిపించట్లేదు. రాష్ట్రంలో పరిణామాలు చూస్తుంటే -ఎప్పట్లా వైసీపీ రాజ్ కొనసాగుతుందన్న భావనే కలుగుతోంది. విపక్షనేతల వాహనాలు, మరీ ముఖ్యంగా యువనేత లోకేష్ వాహనాలు ఎక్కడ కనిపిస్తే అక్కడ ఆపి సోదాలు చేస్తుండటాన్ని చూసి.. ఓహో ఎన్నికల కోడ్ అమల్లోవుందా? అనుకోవాల్సిన పరిస్థితి. అధికారపక్ష హత్యా రాజకీయాలు.. హింసాకాండ, ప్రలోభాలు, అధికారికంగా ఇల్లు చక్కబెట్టుకునే వ్యవహారాలకు మాత్రం కోడ్ వర్తించకపోవడం దురదృష్టకరం. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికలలో -అధికార వైసీపీకి వ్యవస్థలన్నీ దాసోహమంటున్న వైనం రాష్ట్ర పరువు ప్రతిష్టలను దిగజార్చేదే. సర్కారీ జీతాలు తీసుకుంటూ -వాలంటీర్ వ్యవస్థ పార్టీకి సేవలందిస్తోన్న దృశ్యాలు బహిర్గతమైనపుడు డిస్మిస్‌లు చేశారు. కాకపోతే -వాలంటీర్లను భయపెట్టి ప్రచారాల ప్రోద్భలానికి తెరలేపిన వాళ్లపై ఎలాంటి చర్యలూ లేవు. వ్యవస్థలో లక్షలాదిగావున్న వాలంటీర్లు -మరోసారి ప్రచారాలకు వెళ్లకుండా నియంత్రించే చర్యలూ మృగ్యం. ఓటమి తప్పదన్న నిర్ణయానికి ఎప్పుడో వచ్చేసిన వైసీపీ -కోడ్‌కు ముందే వ్యవస్థలను తనకు అనుకూలంగా మలచుకుంది అన్నది కాదనలేని నిజం. ముఖ్యంగా పోలీస్ వ్యవస్థను. ఏపీలో ఉన్న అధికారుల్లో అత్యధికులు ఒకే సామాజికవర్గం. ఎన్నికల నిర్వహణ వారి చేతుల మీదుగా సాగాలనే -అధికారపక్షం ముందస్తు ఏర్పాట్లు చేసుకుంది. సీఎస్, డీజీపీ, కలెక్టర్లు, ఎస్పీలు.. ఇలా ఆదేశిత స్థానాలన్నీ అనుకూలురుతో ముందస్తుగా నింపుకోవడం -వైసీపీ అనుసరించిన అతిపెద్ద అనైతిక వ్యూహం. అధికారపక్షాన్ని దైవసమానంగా భావిస్తోన్న అనుకూల యంత్రాంగం -తమ తెలివితేటల్ని ఫ్యాను పార్టీ గెలుపు మార్గాన్ని సుగమం చేయడానికే వినియోగిస్తున్న దుష్టాంతాలు లేకపోలేదు. కొంతమంది ఐపీఎస్‌లు తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలు తు.చ తప్పకుండా పాటిస్తూ -చిరుద్యోగులైన వాలంటీర్ వ్యవస్థకంటే నమ్మకంగా పని చేస్తున్నారంటూ విపక్షాలు చేస్తోన్న గగ్గోలు ఇందులో భాగమే. సాక్షాత్తూ ప్రధాని నరేంద్ర మోదీ సభను భగ్నం చేయడానికి సైతం సాహసించారన్న పొగ కమ్మిందంటే -నిప్పులేదని అనగలిగేదెవరు? విచక్షణతో వ్యవస్థలను నడపాల్సిన క్యాడరే దిగజారి -ఓటర్లను వైసీపీకి అనుసంధానించే క్యాడరుగా పని చేస్తున్నారన్న అపవాదు మోయాల్సి రావడం సిగ్గుచేటు. నిప్పులేనిదే పొగ రాదు!

రాష్ట్ర ఆర్థిక శాఖ సైతం -అధికారపక్షం గెలుపు కోసం ఇతోధికంగా పనిచేస్తుందన్న కథనాలూ గుప్పుమంటున్నాయి. ఆర్థిక శాఖ నుంచి అధికారపార్టీకి అండదండలు అందిస్తున్న కీలక అధికార్లు -చప్పుడు లేకుండా ఇల్లు చక్కబెట్టే పనులు చేస్తున్నారన్నది తాజాగా వినిపిస్తోన్న అభియోగం. ఎలాంటి పరిశీలనలు లేకుండా.. పారదర్శకతకు పాతరేసి.. మార్చి అర్థభాగంలో 2 వేల కోట్ల చెల్లింపుల పందేరాన్ని 'ప్రయోజనాత్మకంగా' సాగించారన్నది అభియోగ సారాంశం. మరీ విచిత్రమేమంటే -కోడ్ కూసిన తరువాతా కోట్ల రూపాయల పందేరం సాగుతుండటం. కోడ్‌కు ముందు వివిధ పథకాలకు బటన్ నొక్కిన ముఖ్యమంత్రి -పోలింగ్ దగ్గర పడేవరకూ పందేరం సాగేలా ప్రణాళిక సిద్ధం చేసినట్టే కనిపిస్తోంది. చేయూత, ఆసరా, విద్యాదీవెన, ఈబీసీ నేస్తం, సున్నా వడ్డీ రుణాలు, రైతు భరోసా.. లాంటి పథకాల లబ్దిదారులకు విడతల వారీగా అకౌంట్లకు జమవుతున్నాయి. పెండింగులో ఉన్న వేల కోట్లు ఏప్రిల్ నెలాఖరు వరకు ఇచ్చేలా ఆర్థికశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తే -ఆ ప్రభావం ఎన్నికల్లో అధికారపార్టీకి అనుచిత లబ్ధి కలిగించడానికే అన్నది ముమ్మాటికీ నిజం. చివరకు -విద్యా శాఖనుంచి అధికారపక్షానికి ఇతోధిక సహకారమే అందుతుందా? ఈ అనుమానాలు రేకెత్తడానికి కారణం -పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి తీసుకున్న నిర్ణయమే. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో టీచర్లు కీలకం. అలాంటి తరుణంలో -బోధన, బోధనేతర సిబ్బందితో ప్రత్యేక సమావేశాల నిర్వహణకు, విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాల నిర్వహణకు ప్రణాళిక రూపొందించడంపైనా అనుమానాలు తలెత్తుతున్నాయి. రహస్య వ్యవస్థలు ఇన్ని దన్నునిస్తున్నా -జగన్‌ను ఓటమి భయం వెన్నాడుతుందనడం అతిశయోక్తి కాదు.

## మాటకు మాట



**ఒక్క ఎర్రగుండ్ల గ్రామానికే 48.74 కోట్లిచ్చాం. అభివృద్ధిని చూస్తే మీకే అర్థమవుతుంది: జగన్**



కామన్‌మేన్: నువ్విచ్చిన 'కోట్లు' వైసీపీ లోకల్ లీడర్ల వొంటిమీదున్నాయి. తమరుచెప్పే అభివృద్ధి అదేగా..!

**జ.మో.రె: గతంలో ఎన్నడూ లేనంతగా గ్రామాలు బాగుపడ్డాయి.**

కా.మే: అదే చెప్పేది. వైసీపీ దండాబ్యాచ్ బావుంటే.. విలేజీలు బావున్నట్లేనని చెప్తున్నావ్. గ్రామాల్లో రోడ్లు చూడు బాసూ. ఆస్పత్రికి వెళ్లాల్సిన పనిలేకుండా రోడ్లమీదే కాన్పులైపోతున్నాయి. అదీ విషయం.

**జ.మో.రె: ప్రతి అక్కచెల్లెమ్మలో ఆత్మవిశ్వాసం పెరిగింది..**

కా.మే: ఔను! సునీతమ్మ, షర్మిలమ్మలో మరీనూ..

**జ.మో.రె: ఆరోగ్య సురక్షతో ఇంటిదగ్గరే వైద్యం అందిస్తున్నాం..**

కా.మే: నిజమే! మళ్లీ మళ్లీ అవసరం లేకుండా నీ వైద్యం దెబ్బకు ప్రాణాలు హరీ మంటున్నాయి. శవాలు తీసుకెళ్లే వాహనాలు లేక.. టూవీలర్లమీద తీసుకెళ్తున్నారు. ఖర్మ!

**జ.మో.రె: ఇవి మన తలరాతలు మార్చే ఎన్నికలు..**

కా.మే: కరెక్టే! కాకపోతే నీ తలరాత తెలీదుగానీ.. మా తలరాతలు బాగా మారతాయి. మాటల మనిషిని కాదు, చేతల మనిషిని ఎన్నుకోడానికి ఫిక్సైపోయాం..

తెలుగుదేశం

# చరిత్రపై చెరగని ముద్ర

చరిత్రలో చెరగని ముద్ర తెలుగుదేశం సొంతం. సామాజిక చైతన్యం, పీడిత పాలన వ్యతిరేక దృక్పధం, శ్రామిక జనపక్షపాతం, సమ సమాజ నిర్మాణ ఆకాంక్షలతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. ఆకలి, దోపిడి, అణచివేతలులేని ఉదాత్త సమాజ నిర్మాణమే ధ్యేయంగా నందమూరి తారక రామారావు గుండెల్లోనుంచి పుట్టిన తెలుగుదేశం -42 వసంతాలు పూర్తి చేసుకుంది. సామాజిక వ్యవస్థ కోసం, రాజకీయ వ్యవస్థ ఉండాలేగాని రాజకీయ వ్యవస్థ కోసం సామాజిక వ్యవస్థ ఉండకూడదనేది ఎన్టీఆర్ ఆలోచన.

సినీరంగంలో రారాజుగా వెలుగొందుతున్నప్పుడే ఎన్టీఆర్ కోటినటుల భాగస్వామ్యంతో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. రాయలసీమ క్షామం, దివిసీమ ఉప్పెన సమయంలో బాధితులకు అండగా నిలిచారు. ఆనాటి రాజకీయ అస్థిరత్వంతో ఏడాది కాలంలో కాంగ్రెస్ నలుగురు ముఖ్యమంత్రులను మార్చి తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ నడివీధుల్లో తాకట్టు పెట్టింది. ఆ బానిస శృంఖలాలను భరించలేక ఎన్టీఆర్ మార్చి 29, 1982న తెలుగుదేశం స్థాపించారు. ఆనాటి సాంఘిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితుల్లో తెలుగుదేశం ఆవిర్భావం ఒక చారిత్రక అవసరంగా ప్రజలు భావించారు. అందుకే ఎన్టీఆర్ సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అవినీతి, ఆశ్రిత పక్షపాతం, నియంతృత్వ పోకడలపై తిరుగుబాటు చేసి తెలుగోడి ఆత్మగౌరవానికి ప్రతీకగా తెలుగుదేశం విజయబావుటా ఎగురవేసింది. అత్యంత తక్కువ సమయంలోనే జాతీయ స్థాయి రాజకీయాల్లో కీలకపాత్ర పోషించి ప్రాంతీయ పార్టీనుండి జాతీయ పార్టీగా ఆవిర్భవించింది. అధికారపక్షంగా, ప్రతిపక్షంగా ఎన్నో అవరోధాలు, ఆటుపోట్లను ఎదుర్కుంటూ ఏస్థాయిలో ఉన్నా ప్రజల పక్షానే నిలిచింది. దేశంలోని అత్యంత వ్యవస్థీకృతమైన పార్టీల్లో ఒకటిగా తెలుగుదేశం గుర్తింపు తెచ్చుకుంది. జాతీయ పార్టీల్లో లేని సిద్ధాంత నిర్దిష్టత, రాజకీయ పరిణతి ఒక్క తెలుగుదేశంలోనే ఉన్నాయి. అందుకే జాతీయ పార్టీలు సైతం తెలుగుదేశం పార్టీ విధానాలను అనుకరించక తప్పలేదు.





సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని నినదించి, పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించడమే తన రాజకీయ సిద్ధాంతమని ఎలుగెత్తి చాటడమేకాక ఆచరణలో చూపించారు ఎన్టీఆర్. మొట్టమొదటి సారిగా పాలనా పగ్గాలను అందిపుచ్చుకొన్న ఎన్టీఆర్ ప్రజాభీష్టం మేరకు పాలన సాగిస్తూ అవినీతికి కళ్లెం వేస్తూ, జవాబుదారీతనాన్ని పెంచి అలనాటి రామరాజ్యాన్ని తనదైన శైలితో ప్రజలకు కళ్లారా చూపించారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించారు. వెనుకబడిన, బడుగు బలహీనవర్గాలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఆదుకొని అక్కున చేర్చుకున్నారు. పేదలను పట్టిపీడిస్తోన్న పటేల్ పట్వారీ, మునసబు, కరణాల వ్యవస్థలను రద్దుచేసి, పరిపాలనను ప్రజల ముంగిట నిలిపేందుకు మాండలిక వ్యవస్థను తెచ్చి -తిరుగులేని సామాజిక సంస్కరణలతో రాజకీయ ముఖచిత్రాన్నే మార్చేసారు ఎన్టీఆర్ .

తెలుగుభాష, సంస్కృతులకు పూర్వ ప్రాభవాన్ని తెచ్చారు. మహిళా వర్సిటీ నెలకొల్పి స్త్రీలకు సమున్నత గౌరవాన్ని ఇచ్చారు. ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించారు. రైతులకు నీటి తీరువా రద్దు చేశారు. తెలుగుదేశం పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయి. ఇప్పటికీ ఎవర్ గ్రీన్‌గా నిలిచాయి. స్వీయ బలిమి ఎంతటిదైనా శత్రువును ఏ దశల్లోను తక్కువగా అంచనా వేయకూడదనేది యుద్ధనీతి. కానీ ఎన్టీఆర్ రాజకీయమంటే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించడమే అనుకున్నారు. యుద్ధమనుకోలేదు.

ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలగొట్టే సంస్కృతికి కాంగ్రెస్ అలవాటుపడింది. ఎన్టీఆర్‌పై మంత్రి నాదెండ్ల భాస్కరరావు తిరుగుబాటు చేసేలా కొందరు హస్తినాధీశులు పురిగొల్పి తెలుగుదేశం ఎమ్మెల్యేలను చీల్చారు. అప్రజాస్వామికంగా తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఆనాటి గవర్నర్ రామ్‌లాల్‌తో రద్దు చేయించి నాదెండ్ల భాస్కరరావుతో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించడంతో ప్రజాస్వామ్యం దుర్దినంగా చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. ఎన్టీఆర్ పదవీచ్యుతుడైనందుకు ప్రజలు స్వచ్ఛందంగా ఆయనకు మద్దతుగా ఆందోళనకు దిగటంతో రాష్ట్రం అట్టుడికిపోయింది. జాతీయస్థాయిలో ఎన్టీఆర్‌కు వివిధ రాజకీయ పక్షాల మద్దతు లభించింది. ప్రజాగ్రహాన్ని గుర్తించిన నాటి కేంద్రం గవర్నర్ రామ్‌లాల్‌ను రీకాల్ చేసింది. ఆ స్థానంలో శంకర్‌దయాళ్ శర్మను నియమించింది. అసెంబ్లీలో బలనిరూపణకు ముందే నాదెండ్ల గద్దె దిగారు.

1984 సెప్టెంబర్ 20న ఎన్టీఆర్ అసెంబ్లీలో తన మెజారిటీ నిలబెట్టుకున్నారు. ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ నియంతృత్వ విధానాలపై తిరుగుబాటు చేసి తిరిగి ముఖ్యమంత్రి అయిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కింది. ఇందిర హత్య తాలూకు సానుభూతి పవనాలను తట్టుకుని 202 అసెంబ్లీ స్థానాలను, 35 పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకొని పార్లమెంటులో ప్రతిపక్ష హోదా దక్కించుకుంది. ఎన్టీఆర్ తీసుకునే సాహసోపేత నిర్ణయాలు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు విస్మయానికి గురి చేసేవి. తన మంత్రివర్గం అంతర్గత సమావేశంలో చర్చించిన అంశాలు బహిర్గతం కావడంతో మంత్రివర్గాన్నే రద్దు చేశారు. సహచర మంత్రి అవినీతికి పాల్పడ్డారని మంత్రి వర్గం నుంచి తక్షణమే ఉద్వాసన పలికారు.

1984లో మూడోసారి ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి అనంతర కాలంలో జాతీయస్థాయిలో కాంగ్రెసేతర పార్టీలను కూడగట్టి నేషనల్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. నేషనల్ ఫ్రంట్ తరపున వీపీ సింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో, యునైటెడ్ ఫ్రంట్ తరపున దేవెగౌడ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో, తరువాత ఎన్డీఏలో టీడీపీ కీలక పాత్ర పోషించింది. తరువాత 1994 అసెంబ్లీ ఎన్నికల్లో మును పెన్నడూ లేనివిధంగా 213 స్థానాలను దక్కించుకుని తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది. ఆ ఎన్నికల్లో కేవలం 26 సీట్లు దక్కించుకున్న కాంగ్రెస్ ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది.

టీడీపీలో ఏర్పడిన సంక్షోభం నుంచి బయటపడేసేందుకు, పార్టీని కాపాడుకునేందుకు చంద్రబాబు నాయుడు ముందుకొచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నందమూరి అభిమానులతో పాటు ఆయన కుటుంబ సభ్యులను సైతం సంప్రదించి విధిలేని పరిస్థితిలో చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టారు. 1995 సెప్టెంబర్ 1న ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలను స్వీకరించారు. అప్పటి నుంచి టీడీపీ చంద్రబాబు నాయకత్వంలో దిగ్విజయంగా ముందుకు సాగుతూ ప్రజాశీస్సులు పొందుతోంది. మొట్ట మొదటిగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన చంద్రబాబు తనదైన శైలిలో పాలన అందించారు. జన్మభూమి, ప్రజల వద్దకు పాలనవంటి వినూత్న కార్యక్రమాలు దేశాన్ని ఆకర్షించాయి. కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వంలో రెండవ అతిపెద్ద పార్టీగా అవతరించింది. జాతీయస్థాయిలో దేవగౌడ, ఐకే గుజ్రాల్‌లను ప్రధాన మంత్రులుగా చేయడానికి ప్రాంతీయ పార్టీలను ఐక్యంగా ఉంచడానికి జాతీయ కన్వీనర్‌గా శ్రమించారు. అబ్దుల్ కలాంను రాష్ట్రపతిగా నియమించాలని ప్రతిపాదన పెట్టిందీ చంద్రబాబే. పెను సంక్షోభాల సమయంలో సడలని నిగ్రహం, కార్యదక్షత, రాజనీతిజ్ఞత కలగలిపిన వ్యక్తిత్వం చంద్రబాబు సొంతం. తన విజనరీతో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపారు. విజన్ 2020, విజన్ 2050తో రేపటితరానికి ఏంకావాలో ముందు నుంచే ప్రణాళికలు రూపొందించారు. అందులో భాగంగానే హైదరాబాద్‌లో సైబరాబాద్, ఏపీలో అమరావతి నగరాలు వెలిశాయి. ఆ క్రమంలోనే తాత, తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని యువగళం, శంఖారావంతో ఎన్నికల శంఖారావాన్ని పూరించి అప్రతిహతంగా దిగ్విజయ యాత్ర కొనసాగిస్తున్నారు యువనేత, పార్టీ భవిత నారా లోకేష్.

అధికారంలోవున్నా లేకున్నా నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలను తీర్చడమే తెలుగుదేశం అంతిమ లక్ష్యం. ఏ ఆశయం కోసం తెలుగుదేశం స్థాపించారో, ఏ లక్ష్య సాధనకు ఎన్టీఆర్ అవిశ్రాంత పోరాటం చేశారో, ఆ బృహత్తర పవిత్ర మహా యజ్ఞంలో అందరం భాగస్వాములవ్వాలి. నవ్యాంధ్ర పునర్నిర్మాణ దిశగా అడుగులేస్తున్న తెలుగుదేశం పార్టీకి చేదోడువాదోడవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

-మన్నవ సుబ్బారావు

# ఆత్మకూరు అభివృద్ధి మా ప్రాధాన్యం: వేమిరెడ్డి

## ఆనం రామనారాయణ రెడ్డి అనుభవజ్ఞుడు - ఏఎస్ పేటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం



నెల్లూరు చైతన్యరథం: ఆత్మకూరు ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తమ ప్రాధాన్యమని నెల్లూరు టీడీపి-జనసేన-బిజెపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏఎస్ పేటలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఏ.ఎస్ పేట నాయబ్ రసూల్ దర్గాలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. భారీ గజమాలతో నాయకులు, కార్యకర్తలు వేమిరెడ్డిని, ఆనం రామనారాయణ రెడ్డిని సత్కరించారు. ఈ సందర్భంగా వేదికపై వేమిరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరులో తన తొలి ఎన్నికల ప్రచారం ప్రపంచ ప్రఖ్యాత ఏఎస్ పేట నాయబ్ రసూల్ దర్గా నుంచి ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రామనారాయణ రెడ్డి చాలా అనుభవజ్ఞుడని, రాష్ట్రానికి ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన అనుభవం ఉందన్నారు. ఆత్మకూరులో ఆయన హయాంలో చేసిన అభివృద్ధి ఇప్పటికీ కనిపిస్తుందన్నారు. యువతకు ఉద్యోగులు రావాలన్నా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కావాలన్నా, వృద్ధులు 4 వేలు పెన్షన్ అందుకోవాలన్నా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఆత్మకూరు ఎమ్మెల్యేగా రామనారాయణ రెడ్డి, నెల్లూరు ఎంపీగా తనను గెలిపించాలని కోరారు. ఎంపీగా గెలిస్తే ఏ.ఎస్ పేటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామన్నారు. చిరు వ్యాపారం నిర్వహించుకునే వారికి అన్ని వసతులు ఏర్పాటు చేసి సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని వేమిరెడ్డి అన్నారు.

# వరదరాజులరెడ్డి సమక్షంలో 200 మంది చేరిక



ప్రొద్దుటూరు చైతన్యరథం : రాష్ట్ర అభివృద్ధి కోసం టీడీపీతోనే సాధ్యం అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 30వ వార్డు గురవయ్య తోటలో చిలకల కృష్ణారెడ్డి, బాలి రెడ్డి తదితర 200 మంది యువకులు వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ నుండి టిడిపిలో చేరిన వారి వలనే టిడిపి గెలుపు స్పష్టమవుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కుంటు పడిన అభివృద్ధి తిరిగి గాడిన పడాలంటే చంద్రబాబు పాలనతోనే సాధ్యమన్నారు. మాజీ ఎంపిపి నంద్యాల రాఘవ రెడ్డి,టిడిపి నాయకులు నంద్యాల కొండారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్ నాయుడు, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఇ. వి. సుధాకర్ రెడ్డి, నాయకులు నల్లబోతుల నాగరాజు, మాజీ కౌన్సిలర్ గంజికుంట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల స్వేచ్ఛ కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించండి

**- బొజ్జల సుధీర్ రెడ్డి**



శ్రీకాళహస్తి చైతన్యరథం : శ్రీకాళహస్తి మండలం, అక్కుర్తి గ్రామం, శ్రీకాళహస్తి రాజీవ్ నగర్‌లలో బిసిల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా ఉమ్మడి పార్టీల అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ మాట్లాడుతూ బిసిలు తెలుగుదేశం ప్రభుత్వంలో గౌరవంగా ఉండేవారని, మాజీ మంత్రి దివంగత నేత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి బిసిలను శ్రీకాళహస్తి లో ఉన్నత స్థానం కల్పించారని గుర్తుచేశారు .బిసిలకు 50 సంవత్సరాలకే పెన్షన్ తెలుగుదేశం పార్టీ ఇస్తుందని తెలిపారు. రాబోయే ఎన్నికలలో గోపాలన్న ఆశయ సాధన కోసం బిసిల స్వేచ్ఛ కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన కోరారు,ఈ కార్యక్రమం లో రంగినేని చెంచయ్య నాయుడు, వెంకటాచలం, దొరై రాజ్ రెడ్డి, సతీష్, వెంకటముని, రవేంద్ర నాద్ రెడ్డి,వెంకటాచలం, నాగార్జున రెడ్డి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మైనార్టీలకు అండగా తెలుగుదేశం

**- మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**



గూడూరు చైతన్యరథం: మైనారిటీల ఆధ్వర్యంలో గూడూరు పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ.. ఉమ్మడి కూటమితో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం ఎక్కడ గెలుస్తుందోననే భయంతో, వైసిపి ప్రభుత్వం మైనారిటీలకు అన్యాయం జరుగుతుందని తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. బి.జే.పి.తో కలసి పనిచేస్తుందని ప్రభుత్వం ఇలా అసత్యపు మాటలు చెపుతుందని అన్నారు. గతంలో ముస్లింలకు మేలు జరిగిందంటే అది తెలుగుదేశం ప్రభుత్వం హయంలోనేనని, మసీదులలో పనిచేసే ఇమామ్‌లకు గౌరవ వేతనం అం దించింది, వారికి షాది మంజిల్ లను ఏర్పాటు చేసింది టి.డి.పి. అని, పేద ముస్లింల పెళ్లిళ్లకు దుల్హన్ పథకం పెట్టి వారికి కానుక అందించిది చంద్రబాబు నాయుడు ఒక్క రేనని అన్నారు. మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం. నాజారుద్దీన్, పట్టణ మైనారిటీ అధ్యక్షులు అలీ హుస్సేన్, ఔరంగ్ బాష, జహంగీర్, అబ్దుల్ రూబ్, సిరాజ్, మొబినుద్దిన్, నయీమ్, జిలాని బాష,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సంక్షేమమే టీడీపీ లక్ష్యం : కేశినేని శివనాథ్

## - ఐక్యతకు నిదర్శనం ఇఫ్తార్ విందు



తిరువూరు చైతన్యరథం: ముస్లిం సంక్షేమమే టీడీపీ లక్ష్యం అని విజయవాడ పార్లమెంటు టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. తిరువూరు నియోజకవర్గ విస్సన్నపేట గ్రామంలో కాకతీయ కమ్మ సేవా సమితి కళ్యాణ మండపంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు ఇఫ్తార్ విందుకు కేశినేని శివనాథ్, తిరువూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పదుల సంఖ్యలో కేశినేని సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. భారతీయ సంస్కృతిలో పండుగలు, ఆచారల సంస్కృతి సంప్రదాయా లను చాటిచెబుతాయి.. ఇఫ్తార్ విందులు ఐక్యతకు నిదర్శనం. రంజాన్ మాసంలో కఠినమైన ఉపవాస దీక్షల ద్వారా క్రమశిక్షణాలు పదుతుంది అని కేశినేని శివనాథ్ అన్నారు.

అనంతరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును శివనాథ్, శ్రీనివాస్ స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడుతూ అల్లా ఆశీస్సులు ఆంధ్ర రాష్ట్రంపై ఉండాలి. రాష్ట్రం, ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కేంద్ర సహకారం కోసం టిడిపి, జనసేన బిజెపితో పొత్తు పెట్టుకుంది. తెలుగుదేశం పార్టీ ముస్లిం సామాజిక వర్గానికి ఎప్పుడూ అండగానే ఉంటుందని, వారి సంక్షేమం కోసం కృషి చేస్తుంది. జగన్‌మోహన్ రెడ్డి రాజకీయాలకు అర్థాలే మార్చేశాడు.. మోస పూరిత వాగ్దానాలు, హామీలు, కుట్రపూరితమైన విధానాలతో అధికారంలోకి రాష్ట్రాన్ని సర్వనా శనం దేశాడు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం చంద్రబాబు ఎంతో కృషి చేశారని ఆయనను అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, శావల దేవదత్తు, ఏ కొండూరు మండల పార్టీ అధ్యక్షులు గద్దె కృష్ణారెడ్డి, విస్సన్నపేట మండల పార్టీ అధ్యక్షులు మట్టా వేణుగోపాల్, జనసేన పార్టీ తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎం శ్రీనివాస్, జనసేన నాయకులు షేక్ యాసీన్, ఎన్టీఆర్ జిల్లా మైనారిటీ సెల్ నాయకులు షేక్ బహదూర్ భాషా, పార్టీ మండల మైనారిటీ సెల్ నాయకులు షేక్ సుభాని, గ్రామ పార్టీ నాయకులు షేక్ బాషా, షేక్ సుభాని (డ్రైవర్), షేక్ సులేమాన్, షేక్ అలీషా, ఎస్డి షరీఫ్, ఐ టీడీపీ ఇన్‌ఛార్జ్ షేక్ ఖాదర్‌భాషా, మైనారిటీ బూత్ కన్వీనర్ షేక్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు



# కరవు పీడిత రైతుల ముఖం చూడని సీఎం అవసరమా?

### ప్రత్తిపాటి సమక్షంలో తెలుగుదేశంలో చేరిన వైసీపీ నాయకులు



చిలకలూరిపేట చైతన్యరథం: రాష్ట్రవ్యాప్తంగా కరవు కరాళనృత్యం చేస్తున్నా ప్రజలను కనీసం పట్టించుకోని జగన్ లాంటి ముఖ్యమంత్రి రాష్ట్రానికి అవసరమా మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. ఎండిన పంటలు, గొంతెండుతున్న పల్లెల గోడు కనీసమైన వినిపించుకోని వ్యక్తి సీఎం స్థానంలో ఉండడం నిజంగా రాష్ట్రం చేసుకున్న దురదృష్టమన్నారు. కరవు మండలాల ప్రకటన నుంచి ఇదే తీరుగా వ్యవహరిస్తున్నారని, కనీసం ఉపశమన చర్యలు కూడా తీసుకోలేదని ఆయన ధ్వజమెత్తారు. గురువారం చిలకలూరిపేట 6, 7 డివిజన్లకు చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్తిపాటి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరవుబాధితుల్ని పరామర్శించడానికి ముఖం చాటేసిన ముఖ్యమంత్రి జగన్ మేమంతా సిద్ధమంటూ ఊరూరా ప్రచారానికి బయల్దేరడానికి సిగ్గుండాలని తూర్పారబట్టారు. జగన్ తన అసమర్థ, చేతగాని విధానాలతో ఉన్న కొద్దిపాటి నీటివనరుల నిర్వహణలోనూ అలసత్వం వహించడంతో కరవు కష్టాలు మరింత రెట్టింపు అయ్యాయని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు.

చిలకలూరిపేట నియోజకవర్గంలో తనకు ప్రత్యర్థిగా ఎవరిని పెట్టాలో తేల్చుకోవడానికి వైకాపాకు ఇప్పటివరకు సమయం పట్టిందని, ఇక గెలుపు గురించి ఆలోచించే అవకాశం వారికి లేదన్నారు. ఎట్టిపరిస్థితుల్లో ఇక్కడ రికార్డు స్థాయి ఆధిక్యంతో గెలిచి అధినేత చంద్రబాబుకు విజయాన్ని కానుకగా ఇవ్వడంతో పాటు వైకాపా పన్నిన పన్నాగాలు అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

# హత్య రాజకీయాలు జగన్‌కే చెల్లు

**- మాజీమంత్రి అమరనాథ్ రెడ్డి**



తిరుపతి చైతన్యరథం: హత్యా రాజకీయాలు చేయడం జగన్ మోహన్ రెడ్డికే చెల్లుతుందని మాజీమంత్రి అమరనాథ్ రెడ్డి పేర్కొన్నారు. జగన్ చేపట్టిన బసు యాత్ర సభలో ప్రసంగిస్తూ చేసిన వ్యాఖ్యలపై గురువారం ఆయన స్పందిస్తూ చేసిన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బుధవారం సభలో జగన్ రెడ్డి సత్యాలు మాట్లాడడని, వివేకానంద రెడ్డి హత్య జరిగినపుడు అనేపాన్ని పూర్తిగా చంద్రబాబుపైన తోసేశాడు. ఈ 5ఏళ్లలో ఎం చేశాడో రాష్ట్రం ప్రజలందరికీ తెలుసు.. వివేకాను హత్య చేశాడని ఆరోపణలు ఏదోర్కొంటున్న వ్యక్తిని పక్కన పెట్టుకొని అదేవునికి తెలుసు.. మా చిన్నాయనకు తెలుసు ..జిల్లా ప్రజలకు తెలుసు అంటూ ఇంత కంటే విడ్డురంగా మాట్లాడే వారు ఉన్నారు. శవ రాజకీయాలు చేసి ఎన్నికల్లో లబ్ది పొందుదామనే ఆలోచనతో ఉంటే ఈ రాష్ట్రప్రజాలను ఆయన ఏమనుకుంటున్నాడో అర్థం కావడం లేదు.. ఆరోపణలున్న వ్యక్తి అరెస్ట్ అరెస్ట్ కాకుండా ఎవరు అడ్డుకున్నారో ప్రజలం దరికీ తెలుసు ...అలాంటిది బహిరంగ సమావేశంలో భగవంతునికి తెలుసు.. మా చిన్నానుకు తెలుసు అంటుంటే ...ఇక వాస్తవాలకు వాళ్ళ చిన్నాన్న వద్ద కె వెళ్లి అడిగేసి రావాలా...ఇ లాంటి దౌర్భాగ్య పరిపాలన మళ్లీ అవదరమా అని ప్రజలు ఆలో చించాలి ..ఒక సారి జగన్ రెడ్డి గతంలో ఆడిన కోడికత్తి డ్రామా,వాళ్ళ చిన్నాన్న వద్ద కె వెళ్లి అడిగేసి రావాలా..ఇలాటి దవుర్భాగ్య పరిపాలన మళ్లీ అవసరమా అని ప్రజలు ఆలోచించాలి .ఒక సారి జగన్ గతంలో ఆడిన కోడి కత్తి డ్రామా,వాళ్ళ చిన్నాన్న హత్య అంశాలను గుర్తించి కొని ఇ లాంటి వారిని శాశ్వతంగా రాజకీయాలకు ధూరం చేయాలు.

# టీడీపీతోనే యువత భవిష్యత్తు..

**టీడీపీ యువనేత పులివర్తి వినీల్**



చంద్రగిరి చైతన్యరథం: టీడీపీతో యువత భవిష్యత్తు ముడిపడి ఉందని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. గురువారం ఆయన మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి మండలం, రెడ్డివారిపల్లి, బుచ్చినాయుడుపల్లి పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో నిలిచిపోయిన పనులన్నీ పూర్తి చేసుకుందామని చంద్రగిరి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు.

ఐటీ సెక్టార్‌తో పాటు వేల కంపెనీలు రాష్ట్రానికి తెచ్చి లక్షల ఉద్యోగాలు రూపకల్పన చేసి యువకుల జీవితాల్లో చంద్రబాబు నాయుడు వెలుగులు నింపారని గుర్తు చేశారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పటికీ ఉన్నత చదువులు చదివిన యువత జీవితాలను సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని, నియోజకవర్గంలో నా తండ్రి పులివర్తి నానిని ఎమ్మెల్యే చేసి రాష్ట్రంలో సంక్షేమం, సంపూర్ణ అభివృద్ధితో నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుకున్నామని పేర్కొన్నారు.

### మదనపల్లెలో..

# టీడీపీ గెలుపు తథ్యం

**- సభను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు**

**- ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా**



మదనపల్లె చైతన్యరథం: మదనపల్లెలో తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యమంటూ కూటమి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా పేర్కొన్నారు. బుధవారం రాత్రి మదనపల్లెలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభ విజయవంతమైన నేపథ్యంలో గురువారం స్థానిక నివాసం వద్ద విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేస్తూ..తన గెలుపునకు మద్దతిచ్చి, సహకరించాలంటూ ఇదివరకే పలుమార్లు బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులను సంప్రదించినట్లు తెలిపారు. ఇందులో కొందరు గెలుపు కోసం పనిచేస్తుండగా..మరికొందరు అసమ్మతి, అసంతృప్తిలో ఉన్నారన్నారు. అయితే ఎవరొచ్చినా..రాకపోయినా అధినేత చంద్రబాబు మాటే శిరోధార్యమన్నారు. తన వెంట నడిచి వస్తున్న నాయకులు, కార్యకర్తల సమన్వయంతో పార్టీని బలోపేతం చేస్తూ..అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తానని స్పష్టం చేశారు. మదనపల్లె గెలుపును చంద్రబాబుకు బహుమతిగా అందజేస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా సభను జయప్రదం చేసిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు చెబుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సభ సూపర్ సక్సెస్ అయింద న్నారు. దీంతో చంద్రబాబు ముఖంలో చిరునవ్వు కనబడిందన్నారు. మదనపల్లె నుంచి సంతోషంగా తిరిగి వెళ్లారని.. అదే రెట్టింపు సంతోషాన్ని గెలుపు రూపంలో అందజేస్తానంటూ షాజహాన్ స్పష్టం చేశారు.

# ప్రజాగళం సభను జయప్రదం చేయండి..!

**- కావలి టీడీపీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి**



కావలి చైతన్యరథం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కావలి పట్టణంలో నేడు (శుక్రవారం) నిర్వహించే ప్రజాగళం సభను జయప్రదం చేయవలసి నదిగా కావలి టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి కోరారు.కావలి టీడీపీ కార్యాలయంలో క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి పట్టణంలోని ఏఎం బేకరీ సెంటర్ వద్ద మధ్యాహ్నం 3 గంటలకు ప్రజాగళం సభ నిర్వహిస్తున్నామని, ప్రజలు తమ సమస్యలకు సంబందించిన వినతిపత్రాలను చంద్రబాబు కి అందజేయవచ్చని తెలిపారు.కావలి నియోజకవర్గ ప్రజలు, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు.

# టీడీపీ అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ చట్టం

### - ఎన్‌డీఏ కూటమితోనే బీసీల అభ్యున్నతి - టీడీపీ రాయచోటి అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి



సంబేపల్లె చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రత్యేక బిసి రక్షణ చట్టం అమలులోకి తీసుకవచ్చి వైసిపి బానిస సంకెళ్ల నుండి బిసిలకు విముక్తి కలిగిస్తామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ, జనసేన, ఎన్డిఎ కూటమితోనే బిసిల అభ్యున్నతి సాధ్యమవుతుందని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం సంబేపల్లెలో జయహో బిసి ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డికి గ్రామ, మండల బిసిలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డిమాట్లాడుతూ టీడీపీ బిసిల ప్రభుత్వం అని బిసిల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు మరింత మెరుగుపరిచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బిసిల రిజర్వేషన్ శాతాన్ని తగ్గించి వారి రాజకీయ ఎదుగుదలకు అడ్డం పడ్డ ప్రభుత్వం వైసిపి అని గుర్తుచేశారు. గత తెలుగుదేశం పార్టీ బీసీలకు, వారి రాజకీయ ఎదుగుదలకు ప్రత్యేక భూమిక పోసించిదన్నారు. బిసిల ఆత్మగౌరవాన్ని ఎక్కడా తగ్గనివ్వం అని ఎప్పటికి వారి వెంట నిలిచి అన్నివిధాలా వారి ఎదుగుదలకు కృషిచేస్తానన్నారు. సంబేపల్లె, చిన్నమండెం మండలాలలో వ్యవసాయం పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న బిసి కుటుంబాలు ఎక్కువగా నివసిస్తున్నాయని పార్టీ అధికారంలోకి రాగానే పెండింగ్‌లో ఉన్న శ్రీనివాస రిజర్వాయర్, ఝరికొన పనులు పూర్తి చేయించి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు, త్రాగునీరు అందిస్తామన్నారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే వ్యక్తిని కాదన్న ఆయన ఏద్దేవా చేసారు. టిడిపి అధికారంలోకి రాగానే మండల బిసిలకు సింహాభాగాన్ని కేటాయిస్తామన్నారు. 4 పర్యాయాలు గెలిచిన స్థానిక వైసిపి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సంబేపల్లె మండల బిసిలకు ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే ప్రత్యేక బిసి రక్షణ చట్టం అమలులోకి తీసుకవచ్చి వైసిపి బానిస సంకెళ్ల నుండి బిసిలకు విముక్తి కలిగిస్తామని చెప్పారు. ఎవరితోనూ వ్యక్తిగతంగా తనకు ఎటువంటి విభేదాలు లేవని అనునిత్యం కార్యకర్తలకు, అభిమానులకు అండగా వున్నానని, ఎప్పుడూ ఉంటానని పార్టీ గెలుపుకోసం కష్టపడినప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుంటానని రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

# ఎన్ని కష్టాలు వచ్చినా పరిటాల కుటుంబం మీ వెంటే

- చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే మా లక్ష్యం
- రాప్తాడు ప్రజా గళం సభలో మాజీ మంత్రి పరిటాల సునీత

**రాప్తాడు (చైతన్యరథం):** మా కుటుంబానికి ఎన్ని కష్టాలు వచ్చినా.. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా.. మా ప్రయాణం తెలుగుదేశం పార్టీతోనేనని మరీ ముఖ్యంగా చంద్రబాబును సీఎం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని మాజీ మంత్రి పరిటాల సునీత స్పష్టం చేశారు. రాప్తాడులో జరిగిన ప్రజాగళం సభలో ఆమె మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గానికి టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఎంతో మేలు చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా పేరూరు ప్రాజెక్టుకు 804 కోట్ల రూపాయలు విడుదల చేశారని అన్నారు. అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రాజెక్టును పూర్తిగా పక్కకు పెట్టేసారన్నారు. కనీసం రైతులకు పరిహారం ఇచ్చిన పాపాన కూడా పోలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితంగా రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి రాప్తాడు వేదికగా నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని అలా చేయకపోతే మీసం తీయించుకుంటానని సవాల్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రకాష్ రెడ్డి దానికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు.

వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక రాప్తాడు నియోజకవర్గంలోనే అత్యదికంగా కేసులు పెట్టారని... అయినప్పటికీ పార్టీ శ్రేణులు ఎక్కడా వెనక్కు తగ్గకుండా పనిచేస్తున్నామని సునీత అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల అవినీతి వలన అభివృద్ధి ఆమడ దూరం పోయిందని విమర్శలు చేశారు. జాకీ పరిశ్రమను బెదిరించడం వలన వారు ఆ పరిశ్రమను హైదరాబాద్ తీసుకెళ్లారని అన్నారు. రాక్రీటు సంస్థ ద్వారా ఇళ్లు నిర్మిస్తామని.. సుమారు 200 కోట్ల రూపాయల వరకు అక్రమాలకు పాల్పడి పేదలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. 2019 ఎన్నికలకు ముందు ప్రకాష్ రెడ్డి తాను చినిగిన బట్టలు వేసుకున్నానని... తన పరిస్థితి బాగాలేదని ఈసారి ఎన్నికల్లో గెలవకపోతే నా ఫోటోకు దండ వేయాలంటూ సానుభూతి మాటలు మాట్లాడారన్నారు. ఆ ఎన్నికల్లో వైసిపి నాయకులు కష్టపడి గెలిపిస్తే వారిని దారుణంగా మోసం



చేశాడన్నారు. కనీసం వారిని ఇంట్లో అడుగుపెట్టనిచ్చిన పరిస్థితి కూడా లేదన్నారు. వందల కోట్లు సంపాదించుకొని కార్యకర్తలను విస్మరించిన వ్యక్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం వైసీపీ వారే ప్రకాష్ రెడ్డికి వ్యతిరేకంగా మారారన్నారు. మరోవైపు నియోజకవర్గంలో సమస్యలను అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. తాము ప్రచారానికి వెళ్లిన సమయంలో అనేక సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చారని.. వాటిని పరిష్కరించే బాధ్యత కూడా మనపై ఉందన్నారు. ముఖ్యంగా రేషన్ కార్డులు, తొలగింపు సంక్షేమ పథకాలు అందకుండా చేయడం వంటివి ఉన్నాయన్నారు.

పేరూరు, సోమరవాండ్ల పల్లి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయడంతో పాటు, రైతులకు నేటి దర ప్రకారం పరిహారం ఇవ్వాలని, గంగులకుంట చెరువుకు నీరు అందించడం, జాకీ పరిశ్రమ స్థానంలో ఇతర పరిశ్రమలు నెలకొల్పి స్థానికులకు ఉపాధి కల్పించాలని,అనంతపురం రూరల్ కాలనీలకు తాగునీరు, నడిమి వంక కాల్వ ప్రొటెక్షన్ వాల్ వంటి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు....

# పేదలకు మేలు చేసే సూపర్ సిక్స్ పథకాలు

- కడపలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆర్. మాధవిరెడ్డి

కడప (చైతన్యరథం): టీడీపీ మినీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని కడప నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఆర్. మాధవిరెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం కడప నగరంలోని 12వ డివిజన్ శ్రీనివాస నగర్‌లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ గత ఐదేళ్లు ప్రజల్ని, రాష్ట్రాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందని, రాష్ట్రాభివృద్ధి కోసమే జనసేన- బీజేపీతో తాము పొత్తుపెట్టుకోవడం జరిగిందన్నారు.

వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమిని గెలిపించాలని మాధవిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో శివ కొండారెడ్డి, రవిశంకర్ రెడ్డి, జయరాం, నరసింహా రెడ్డి, పార్వతి, నబీ కోట శ్రీనివాస్, రాజగోపాల్ రెడ్డి, శారదమ్మా, అమర్నాథ్ రెడ్డి, వీరయ్య, మణికంఠ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబును సీఎం చేసుకోవాలి

- గౌరు దంపతుల సమక్షంలో వైసీపీని వీడి 100 మంది టీడీపీలోకి చేరికలు



పాణ్యం (చైతన్యరథం): రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపిచాలని, చంద్రబాబు నాయుడును ముఖ్య మంత్రిగా చేసుకోవాల్సిన మనందరిపైనా ఉందని నియోజకవర్గ ప్రజలకు గౌరు దంపతులు పిలుపునిచ్చారు. ఓర్వకల్లు మండలం హుస్సేనపురం గ్రామ సర్పంచ్ గోవర్ధనమ్మ భర్త మాజీ కాల్వ బుగ్గ దేవస్థానం చైర్మన్ పెద్ద స్వామి మరియు గ్రామ వైసీపీ ముఖ్య నాయకులు పసుపల శీను, జొన్నల సుబ్బయ్య, సంకలి విజయ్, మల్లాపురం వెంకటరమణ, నయామతుల్లా,జాకీర్, తో పాటు 100 కుటుంబాలు గౌరు చరిత వెంకట రెడ్డి దంపతులు మరియు టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. వీరందరినీ గౌరు దంపతులు పసుపు కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. గౌరు దంపతులు మాట్లాడుతూ.. అందరూ తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని, వైసీపీ ప్రభుత్వంలో సర్పంచులకు నిధులు మంజూరు చేయక పోవడంతో, గ్రామాలలో మౌలిక వసతులకు కూడా నిధులు ఇవ్వలేనీ దుస్తితి ఈ ప్రభుత్వంది అనీ, వచ్చే ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తామని గౌరు దంపతులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి,మండల నాయకులు నన్నురు విశ్వేశ్వర రెడ్డి, పాలకొలను సుధాకర్ రెడ్డి, లక్ష్మీ కాంత రెడ్డి, కనమడకల సుధాకరయ్యా, కల్లూరు మండలం నాయకులు ప్రభాకర్ రెడ్డి,రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసీ అధ్యక్షులు శ్రీ రాములు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కుంట్రపాకం పంచాయతీలో పులివర్తి నాని ఇంటింటి ప్రచారం



చంద్రగిరి (చైతన్యరథం): తిరుపతి రూరల్ మండలం కుంట్రపాకం పంచాయతీ మాదిగపల్లి నుండి చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని.. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబుష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కుంట్రపాకం పంచాయతీ మాదిగపల్లి పర్యటించారు. ముందుగా జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు పులివర్తి నానికి శాలువాలు కప్పి, గజ మాలతో ఘనంగా స్వాగతం పలికి, మహిళలు హారతులు పట్టి సాదర స్వాగతం పలికారు. పులివర్తి నాని తో పాటు ఇంటింటి ప్రచారంలో చిత్తూరు పార్లమెంటు తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు సి.ఆర్ రాజన్ పాల్గొన్నారు. స్థానికులు అద్భుతమైన ఆదరణ చూపించారు. పులివర్తి నాని కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.

# వ్యవస్థలో, విధానాల్లో మార్పు కోరుకుంటున్న రాష్ట్ర ప్రజలు

- మీడియాతో టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్

**కడప (చైతన్యరథం):** రాష్ట్ర ప్రజలు వ్యవస్థలో, విధానాల్లో మార్పును కోరుకుంటున్నారని స్పష్టంగా అర్థమౌతుందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించబోతుందని, నియోజకవర్గంలో ప్రజలు ఆధరణ చూస్తుంటే మనవిజయం కూడా ఖాయమని, వైసీపీ ప్రభుత్వ పాలనలో ఏపీ ప్రజలు కష్టాలు పడ్డారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మన్సూర్ అక్బర్ కడప తన కార్యాలయములో మాట్లాడుతూ వ్యవస్థలో, విధానాల్లో మార్పును ఏపీ ప్రజలు స్పష్టంగా కోరుకుంటూన్నారన్నారు. మన యువత భావితకు కావాల్సిన నమ్మకం, బరోసా ఈ జగన్ మోహన్ రెడ్డి ఈ జన్మకు ఇవ్వలేదని యువత నమ్ముతున్నారన్నారు. రాష్ట్రాన్ని ముఖ్య మంత్రి అప్పులపాలు చేయడం వలన ఒకటవ తారీఖున ఉద్యోగులకు జీతాలు, పెన్షన్‌లు అందడం లేదని తెలుగుదేశం ప్రభుత్వం అధికారములోకి వస్తేనే సకాలంలో ఉద్యోగులకు జీతాలు, పెన్షన్ అందుతాయన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ చేతులు కలిపింది వ్యక్తి ప్రయోజనాలకు కాదని దివాళా తీసిన రాష్ట్రానికి జవసత్వాలు అందించాలనే లక్ష్యం తో మూడు పార్టీలు జత కట్టాయన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో 8 సార్లు కరెంట్ బిల్లులు పెంచారన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంట్ బిల్లులు పెంచమని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వస్తానే పేదవాడు కడుపు నింపే అన్నా క్యాంటీన్లు తెరుస్తామన్నారు.



ఈ ప్రభుత్వంలో పేద ప్రజల ఉసురు తీస్తున్న నాసిరకం మధ్యాన్ని అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే నిర్మూలిస్తామన్నారు. గంజాయి, డ్రగ్స్ లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను నిలబెట్టే భాద్యత తెలుగుదేశం పార్టీ తీసుకుం టుందన్నారు. ఎన్నో సాగు, తాగు నీటి ప్రాజెక్టులు, తెలుగుదేశం పార్టీ ప్రారంభించిందని గుర్తు చేశారు. ఆర్థిక అవరోదాలు ఉన్నప్పటికీ విభజన 2014 ఎన్నికల్లో గెలిచిన తరువాత ప్రత్యేక ద్రుష్టి పెట్టి ఐదు సంవత్సరాలలో టీడీపీ సాగునీటి రంగానికి 68 వేల కోట్లు ఖర్చు చేసిందన తెలిపారు. నీటి నిల్వ ఉంటేనే ఏ ప్రాంతానికైనా పరిశ్రమలు వచ్చి అభివృద్ధి చెందు తాయన్నారు. టీడీపీ అధికారము తో 20 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ మంజూరు అహమ్మద్, నాయకులు రూపన గుడి హుస్సేన్, షరీఫ్ పాల్గొన్నారు.

# దళితుల్ని అవమానిస్తున్న జగన్

- తస్సు యాత్రగా మారిన బస్సు యాత్ర
- కడపలో సైతం జగన్ కు దొరకని ప్రజాధారణ

**పులివెందుల (చైతన్యరథం):** మేమంతా సిద్ధం బస్సు యాత్రలో దళిత మహిళానైనా ఎంపిపి లక్ష్మి గాయత్రీని వైసీపీ నేతలు అవమానపరిచారని, వెంటనే దళిత మహిళకు సీఎం జగన్, ఎంపి అవినాష్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని వేంపల్లి మండల టీడీపీ కన్వీనర్ రామమునిరెడ్డి, టీడీపీ నేత ఎస్వీ జయరామిరెడ్డిలు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో బీజేపీ, జనసేన నాయకులతో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. బస్సు యాత్ర సమయంలో దళిత మహిళ ఎంపిపిని వైసీపీ నేతల అవమానపరిచారని, బస్సు యాత్ర చేపడుతున్న సీఎం జగన్ రెడ్డి... తన బస్సులో కేవలం రెడ్లకు మాత్రం అవకాశం ఇవ్వడం దుర్మార్గమన్నారు. వేంపల్లెలో సిఎం బస్సు యాత్ర చేస్తుంటే 700 మంది జనాలు లేరని అన్నారు. బస్సు యాత్ర తస్సు యాత్ర అయ్యిందని ఎద్దేవా చేశారు. జనాలు లేరనే కారణంతో 100 మీటర్ల వరకే బస్సుపై జగన్ ప్రయాణించారని అన్నారు. ప్రజల సమస్యలు వినకుండా బస్సు నుండే చేతులు ఊపుకొంటూ జగన్ వెళ్లిపోయారని, నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి అనేది లేదన్నారు. దళిత మహిళలకు వేంపల్లిలో జగన్ సమక్షంలో అవమానం జరిగిందని మండిపడ్డారు. గత పాదయాత్రలో జగన్ అందరికి ముద్దులు పెట్టుకుంటూ వెళ్ళాడని... ప్రస్తుతం మేమంతా సిద్ధం బస్సు యాత్రలో బస్సులో నుంచే చేతులు ఊపు కొంటూ వెళ్లడం శోచనీయమన్నారు. సొంత నియోజకవర్గంలో జగన్ ఏవైనా శుభవార్త చెప్తారని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూశారని... కానీ సిఎం మౌనంగా వెళ్ళి పోవడంతో ప్రజలకు నిరాశ ఎదురైందని చెప్పారు. బస్సు యాత్ర అంటే బస్సుపై నుంచి అభివాదం చేయాలే కాని బస్సులో నుంచి కాదని వ్యాఖ్యానించారు.



## ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల గ్రౌండ్‌లో వాకింగ్,

# ఇతర క్రీడలకు అవకాశం కల్పిస్తాం

– చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో వాకర్స్‌తో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఏమాత్రం ఇబ్బంది లేని సమయాల్లో వాకింగ్, ఇతర క్రీడలకు వినియోగించుకునేలా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవకాశం కల్పిస్తామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో వాకర్స్‌తో గద్దె రామ్మోహన్ మాట్లాడారు. అక్కడి వారితో కలిసి ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వాకింగ్ చేయడంతో పాటుగా వాలీబాల్, షటీల్ ఇతర క్రీడలు ఆడారు. అక్కడ ఉన్న టీ స్టాల్లో వాకర్స్తో పాటుగా టీ తాగి అక్కడి ప్రజలతో మాట్లాడారు. జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)లకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా గద్దె రామ్మోహన్ కోరారు. గద్దె రామ్మోహన్‌ను వాకర్స్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. వ్యాయామం ద్వారా ఆరోగ్యం పొందవచ్చునని వైద్యులు సూచిస్తున్నారని చెప్పారు. రోజూ ఉదయం వాకింగ్ లేదా ఇతర క్రీడల ద్వారా శారీరక శ్రమ అవసరమని అయితే ఆ వ్యాయామం లేదా వాకింగ్ చేయడానికి అనువైన మైదానాలు కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. విజయవాడ నగరంలో వాకింగ్ చేయడానికి అనువుగా ఉండే ఖాళీ స్థలాలు లేవని అందువల్ల నగరంలోని ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న మైదానాల్లో వారికి ఇబ్బంది లేని సమయాల్లో వాకింగ్, ఇతర క్రీడలకు ఉపయోగించుకునే అవకాశం కల్పించేందుకు కృషి చేయాలని వాకర్స్ కోరారని, ఆరోగ్యంపై పూర్తి స్థాయి అవగాహన, క్రీడలపై మక్కువ ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్ళి వాకర్స్ కోరిక తీర్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చెప్పారు. విజయవాడ రాజధాని అనేది మనందరి కల అని అలాంటి కలను మనం అడగకుండా చంద్రబాబు నాయుడు నెరవేర్చారని, అలాంటి మంచి అవకాశాన్ని జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి విజయవాడ అభివృద్ధిని అడ్డుకున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసుకుని మళ్ళీ విజయవాడ నగరాన్ని, రాష్ట్రాన్ని చక్కగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలిచి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కోనేరు రాజేష్, పరుచూరి అజయ్, వి.వి.రామారావు, ముమ్మనేని ప్రసాద్, పాసం సుజాత, తోట లక్ష్మీ, పామర్తి కిశోర్, దాసరి వెంకట్, వేమల సుభాషిని, పాలడుగు దుర్గా ప్రసాద్, కలగర మాలతి, వల్లభనేని సుగుణ తదితరులు ఉన్నారు.

## తుస్సుమన్న జగన్‌రెడ్డి బస్సు యాత్ర

- నరకాసుర పాలనకు అంతం పలకాలి... రాష్ట్రాన్ని కాపాడుకోవాలి
- పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



**మైలవరం (చైతన్యరథం):** సీఎం జగన్ సిద్ధం కార్యక్రమం ఫ్లాప్ షో అయిందని, డబ్బులు ఇచ్చి.. బిర్యానీలు పెట్టినా జనం రావట్లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలవనరుల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఎద్దేవా దేశారు. ఒక్క అవ కాశం అని అందరికీ ముద్దులు పెట్టి ఆ తర్వాత ప్రజలను ఇబ్బందికి గురిచేశారని మండిపడ్డారు. రాష్ట్రానికి మంచి రోజులు రావాలంటే నరకాసుర పాలనకు అంతం పలకాలన్నారు. పది రూపాయలు ఇచ్చి వంద రూపాయల దోచేశాడని విమర్శించారు. సాగునీటి రంగాన్ని నాశనం చేసి, రాయలసీమకు తీరని ద్రోహం చేశాడని ఆరోపించారు. రాష్ట్రాన్ని ఇప్పుడే కాపాడుకోవాలన్నారు. జనం రక్తాన్ని పీల్చే వైయస్ జగన్మోహన్ రెడ్డి సర్కార్ ను ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధం గా ఉన్నారన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడుకి రాష్ట్రంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు . సొంత ఇలాకాలోనే జగన్ రెడ్డిని ప్రజలు తిరస్కరించారని, ఇడుపులపాయ నుంచి మొదలైన బస్సు యాత్ర తుస్సుమందన్నారు. రోడ్ షోలో మచ్చుకైనా కనిపించని జనం లేరని, అధికార దుర్వినియోగంతో బెదిరించినా జనం రాకస భాప్రాంగణం వెలవెల బోయిందన్నారు. బాబాయిని ఎవరు చంపారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. నీ పాలనలో న్యాయం జరగదని నీ చెల్లెళ్లే ప్రజాతీర్పు కోరారని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో కలిగిన ఇబ్బందులను ప్రజలు మరవలేదని వివరించారు. ఇప్పుడు రాష్ట్రానికి చాలా కీలకమైన సమయం అని, ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఐదేళ్ల నరకాసుర పాలనకు చెక్ పెట్టే సమయం ఇది అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలేనని గుర్తుచేశారు. వైసీపీని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ బీజేపీ జనసేన కూటమిని ప్రజలు ఆశీర్వదిస్తారని తెలిపారు.

## గిరిజను అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



- లంబాడీల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జీవీ, లావు
- వైసీపీకి చెందిన కార్యకర్తలు టీడీపీలోకి చేరిక

**వినుకొండ (చైతన్యరథం):** గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేసింది టీడీపీ మాత్రమేనని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. బొల్లాపల్లి మండలం, గండిగనుముల గ్రామంలో నిర్వహించిన సుగాలి -లంబాడీల ఆత్మీయ సమావేశంలో నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయులతో కలిసి జీవీ అంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీకి చెందిన కార్యకర్తలు, నాయకులు టీడీపీలో చేరారు. వారికి జీవీ ఆంజనేయుల, లావు శ్రీకృష్ణదేవరాయులు పార్టీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... ఎన్టీఆర్ గిరిజనుల అభివృద్ధి కోసం ఐటీడీఏలు ఏర్పాటు చేశారని, చంద్రబాబు గిరిజన తాండాల రూపురేఖలు మార్చారని అన్నారు. తండాలలో సిసి రోడ్లు, తాగునీటి పథకాలు ఏర్పాటు చేయడంతో పాటు... అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాగునీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కరిస్తామని, వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తామని వెల్లడించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి మూడు ఏళ్లలో వరికపుడిసెల ప్రాజెక్టు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. ఖాళీగా ఉన్న అన్ని టీచర్ పోస్టులు భర్తీ చేయడంతో పాటు... ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేసిన చరిత్ర టీడీపీదేనన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని జగన్ రద్దు చేశాడని, జాతీయ విద్యా విధానం పేరుతో స్కూల్స్ మూసేస్తున్నాడు అని ధ్వజమెత్తారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాంతంలో గిరిజన గురుకుల పాఠశాల ఏర్పాటు చేస్తామని, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు భవిష్యత్తుకి గ్యారంటీ పేరుతో సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించారని లావు శ్రీకృష్ణ దేవరాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## 85శాతం హామీలు ఎగ్గొట్టిన జగన్‌రెడ్డిని ఓడించాలి

- రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు రాజ్యలక్ష్మి శిరిగినీడి



**నర్సాపురం (చైతన్యరథం):** సంపూర్ణ మద్యనిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న హామీపై మాట తప్పి మడం తిప్పి, నాసిరకం మద్యం పోసి 30 వేల మంది ప్రాణాలు తీసి, 35 లక్షల మంది ఆరోగ్యాన్ని నాశనం చేసి న జగన్ రెడ్డి పార్టీని ఓడించాలని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి మ్యానిఫెస్టో, పాదయాత్ర హామీల్లో 85 శాతం విఫలమయ్యాడంటూ నర్సాపురంలో గురువారం విలేఖరులతో మాట్లాడారు. జగన్‌రెడ్డి పోస్తున్న నాశిరకం మద్యం కారణంగా మహిళల మాంగల్యాలు మంటగలిసి కుటుంబాలు చితికిపోతున్నాయన్నారు. 'కరెంటు రేట్లు తొమ్మిది సార్లు పెంచి రూ.64 వేల కోట్లు భారం మోపారు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పాడు. మెగా డిఎస్సీని దగా డిఎస్సీ చేశాడు. ప్రతి జనవరి లో జాబ్ క్యాలండర్ హామీకి విరుద్ధంగా జాబ్ లెస్ క్యాలండర్ చేశాడని.. ఇసుక రేట్లు నాలుగు రెట్లు పంచి 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల ఉపాధి రెబ్బ తీశాడని రాజ్యలక్ష్మి మండిపడ్డారు. ఇసుక అక్రమ వ్యాపారంలో జగన్ రూ.50 వేల కోట్లు లూటీ చేశాడని, బూటకపు సంక్షేమ పథకాలతో పది రూపాయలు ఇచ్చి తొంబై రూపాయలు దోచుకుంటున్నాడని రాజ్యలక్ష్మి ఎద్దేవా చేశారు. వారంలో రద్దు చేస్తానన్న సి.పి.ఎస్ హామీపై మాట తప్పాడన్నారు. ఇలా 85% హామీలు అమలు చేయకపోగా.. 99% చేశానని జగన్‌రెడ్డి అబద్దాలు చెపుతున్నాడని రాజ్యలక్ష్మి ఆక్షేపించారు. 130కి పైగా సంక్షేమ పథకాలు రద్దు చేసిన పేదల ద్రోహి జగన్‌రెడ్డి అని.. అందుకే జగన్‌ని ఇంటికి పంపించడానికి ప్రతీ ఒక్కరు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా కార్యదర్శి తాయారు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చల్లా పద్మావతి, బండి స్వర్ణలత, తోట భారతి, సుంకర రాజకుమారి, తోట అరుణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీగూటికి చేరిన రామన్నగూడెం సర్పంచ్

- యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో పార్టీలోకి చేరిక



**గన్నవరం (చైతన్యరథం):** రామన్నగూడెం గ్రామ సర్పంచ్ రెడ్డి వీరాంజనేయులు తెలుగుదేశం గూటికి చేరారు. గురువారం ఉదయం బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వీరాంజనేయులతో పాటు 50 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. గన్నవరం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు వీరందరికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... ఐదేళ్లలో ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల వల్ల ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని వారంతా టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, ప్రజలకు సంక్షేమ పథకాల అందాలన్న టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అప్పుడే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. టీడీపీ - జనసేన - బీజేపీ ప్రకటించబోయే ఉమ్మడి మేనిఫెస్టో ప్రజల జీవన ప్రమాణాలను పెంచే విధంగా ఉంటుందన్నారు. రామన్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మూడు పార్టీలు నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి టీడీపీ అభ్యర్థి భారీ మెజార్టీ సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దయాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్, చలసాని శ్రీనివాసరావు, అట్లూరి శ్రీనివాస్, సర్పంచ్ విజయ్ భాస్కర్, కాటూరు తదితరులు పాల్గొన్నారు.

## హత్యా రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ జగన్



- సొంత చెల్లెలకు న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్రానికి ఏం చేస్తాడు?

**పెదన (చైతన్యరథం):** హత్యా రాజకీయాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నారని, తన సొంత బాబాయి వివేకానందరెడ్డి హత్య కేసులోని దోషుల్ని కాపాడుతున్నారని నియోజకవర్గ టీడీపీ నేత కాగిత కృష్ణప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తండ్రిని చంపిన వారిపై చర్యలు తీసుకోవాలని గత ఐదేళ్లుగా జగన్ సొంత చెల్లెలు సునీతరెడ్డి చేస్తున్న పోరాటం చేస్తున్నా ఆమెకు న్యాయం చేయలేని వాడు రాష్ట్రానికి ఏం న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. నాడు ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్... ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా గురువారం నిడమర్రు గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకుపోయారని అన్నారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క చంద్రబాబుకు మాత్రమే సాధ్యమని, రాష్ట్రం నుంచి సైకో పాలనను తరిమికొట్టేందుకే పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కృష్ణ ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల్లూరుకు చేసిన అభివృద్ధే నారాయణను గెలిపిస్తుంది

- నారాయణను విమర్శించడం అంటే ఆకాశం మీద ఉమ్మి వేసినట్టే..!
- 14 వ డివిజన్ ప్రచారంలో కోటంరెడ్డి



**నెల్లూరు (చైతన్యరథం):** నిస్వార్థ సేవకుడు పొంగూరు నారాయణ.. అయన నెల్లూరుకు చేసిన అభివృద్ధి అయనను గెలిపిస్తుందని.. 14 వ డివిజన్ లో తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నారాయణకు మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ.. నిస్వార్థ సేవకుడు పొంగూరు నారాయణ.. ఆయన నెల్లూరుకు చేసిన అభివృద్ధి ఆయనను గెలిపిస్తుందని అన్నారు. కొంతమంది పసలేని ఆరోపణలతో నారాయణను విమర్శించడాన్ని చూస్తే ఆకాశం మీద ఉమ్మి వేసిన చందంగా ఉందని ఎద్దేవా చేశారు. చదువు విలువ తెలిసిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.. మాజీ మంత్రి నారాయణ గురించి విమర్శలు చేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది. నారాయణకు సొంత విద్యాసంస్థలు ఉన్నప్పటికీ.. అవి ఏమైపోతాయని పట్టించుకోకుండా.. నారాయణ మాజీ మంత్రిగా ఉన్నప్పుడు నెల్లూరు మున్సిపల్ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా నడిపిన వ్యక్తి నారాయణ అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలకు బల్లలు కంప్యూటర్లు.. మౌలిక వస్తువులను కల్పించిన వ్యక్తి నారాయణ.. అక్కడ చదివిన విద్యార్థులు ఇప్పుడు విదేశాల్లో స్థిరపడి ఉద్యోగాలు చేస్తున్నారు ఐటీల్లో రాణిస్తున్నారు.. వీటన్నిటిని మరిచిపోయావా చంద్రశేఖర్ రెడ్డి.. మర్చిపోవడం అలవాటు చేసుకున్నావా? అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం పాఠశాలలు మూసేయించి విద్యార్థులను అనాథలను చేసినప్పుడు నీ నోరు ఏమైంది చంద్రశేఖర్ రెడ్డి అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదు ప్రభుత్వాన్ని అని ఎద్దేవా చేశారు.

నెల్లూరు సిటీలో నారాయణ చేయని పని అంటూ ఏదీ లేదు.. కబ్జాకి గురవుతున్న కోట్ల రూపాయల స్థలాలను కాపాడి.. వాటిని పార్కులుగా అభివృద్ధి చేసిన ఘనత నారాయణది.. ఈరోజు ప్రజలు పనులు ముగించుకుని పార్కుల్లో సేద తీరుతున్నారు.. ఇదంతా నారాయణ చేసిన అభివృద్ధి కాదా అని అన్నారు. చంద్రశేఖర్ రెడ్డి కి నారాయణ చేసిన అభివృద్ధి గురించి తెలుసు, కానీ వైసీపీ వాళ్ళిచ్చిన స్క్రిప్ట్ చదివాడా లేక ఓడిపోతామనే అభద్రతా భావంతో మాట్లాడాడా అర్థం కావడంలేదన్నారు.

నారాయణ చేసిన అభివృద్ధి గురించి అతనికి పూర్తిగా తెలిసినట్టు లేదు.. ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ చదువుతూ నారాయణపై నిందలు వేస్తున్నాడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు జిల్లా 14వ వార్డు.. ఎసి నగర్ లోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ టీడీపీ నేత, మాజీ నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాజీ మంత్రి నారాయణ చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ వచ్చే ఎన్నికల్లో టిడిపిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పసుపులేటి మల్లికార్జున, యెస్ కె సుభాన్ బాషా, ఉపాధ్యక్షుడు ఎల్లమందరెడ్డి, శేషయ్య నాయుడు, జలదంకి రమేష్, సుగుణమ్మ, గౌసియా, బూత్ కన్వీనర్లు, బి ఎల్ ఏ లు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిత్యం అందుబాటులో ఉండే గద్దెకే మా ఓటు.. అంటున్న తూర్పు ఓటర్లు

- పేదలకు సంక్షేమ పథకాలు... యువతకు ఉద్యోగాలు
- 14వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో గద్దె అనురాధ

**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3 వేలు ఉన్న ఫించను ఒకే సారి రూ.4 వేలు పెంచడమే కాకుండా అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లో మెగా డీఎస్సీ ప్రకటన చేస్తారని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 14వ డివిజన్ పరిధిలో కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత నెలకు రూ.4 వేలు ఫించను ఒకేసారి అందచేస్తామని చెప్పారు. జగన్మోహన్ పాలనలో సంవత్సరానికి రూ.250లు పెంచుతూ ఐదు సంవత్సరాల తర్వాత మూడు వేలు రూపాయలు ఇస్తున్నాడని అన్నారు. ఇప్పుడు రూ.3 వేలు ఉన్న ఫించను చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఒకే సారి రూ.4 వేలు ఇస్తామని చెప్పారు. ఫించను లబ్ధిదారుల్లో ఉన్న వృద్ధులు ఎవరైనా పిల్లలు దగ్గర ఉండటానికి వెళ్ళినా వారికి ఇబ్బంది లేకుండా వారు ఊరు నుంచి ఇంటికి వచ్చిన తర్వాత ఫించను మొత్తాన్ని వారి ఇంటికి వెళ్ళి సిబ్బంది అందచేస్తారని చెప్పారు. చాలా మంది తల్లితండ్రులు తమ పిల్లలకు చదువులు పూర్తి అయినా ఉద్యోగాలు రావడం లేదని చాలా ఆందోళనలో ఉన్నారని చెప్పారు. ఉద్యోగాలు కల్పిస్తానని అధికారంలోకి వచ్చిన జగన్ ఇప్పటికి ఒక్క ఉద్యోగం ఇచ్చిన దాఖాలు లేవన్నారు.



చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన 60 రోజుల వ్యవధిలో మెగా డీఎస్సీ ప్రకటన చేస్తానని చంద్రబాబు నాయుడు ప్రకటించారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ను తామంతా ఉదయం వాకింగ్ కలుస్తామని, నిత్యం తమకు ఆయన అందుబాటులో ఉ ంటున్నారని ఆయనకే మా ఓటు అని ప్రజలు చెబుతున్నారన్నారు. అందుబాటులో ఉండటమే కాకుండా సేవా భావం ఉన్న గద్దె రామమోహను గెలిపించుకుంటామని ప్రజలు తమతో అంటున్నారని అన్నారు. ప్రతి మహిళకు ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందచేయడమే కాకుండా, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు చొప్పున కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంత మందికి ఇస్తామని చెప్పారు. ఇంటింటికి ఉచిత నీటి కుళాయి కనెక్షన్ ఇస్తామని చెప్పారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల వల్ల ప్రతి కుటుంబానికి ఎంతోమేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నర్రా కిషోర్, గరికపాటి శ్రీనివాస్ (బద్రి), వీరంకి డాంగేకుమారి, చెరుకూరి సాంబయ్య, యద్లపల్లి శివనాగరాజు షేక్ ఫాతిమా, జ్యోతి, రేపాకుల రాఘవప్రసాద్ తదితరులు ఉన్నారు.

## రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయం!

- వ్యవస్థలో, విధానాల్లో మార్పు కోరుకుంటున్న ప్రజలు : శావల దేవదత్



**తిరువూరు (చైతన్యరథం):** రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని, ప్రజలు వ్యవస్థలలో, విధానాల్లో మార్పు కోరుకుంటున్నారని నియోజకవర్గ ఇన్చార్జి శావల దేవదత్ అన్నారు. శావల దేవదత్ కార్యాలయంలో ప్రజల గొంతుకు అయిన ప్రజాగళం మీద ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. దేవదత్ మాట్లాడుతూ..వైసీపీకి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో మనతో కలిసి వచ్చే ప్రజల గొంతుకే ప్రజాగళమని ఆయన అన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఏపీ ప్రజలు చాలా కష్టాలు పడ్డారు. 175 నియోజకవర్గాలలో ప్రజల ఆదరణ చూస్తుంటే కూటమి విజయం తథ్యంమని తెలుస్తుంది. ముఖ్యంగా వ్యవస్థలలో మార్పు, విధానాల మార్పును ఏపీ ప్రజలు కోరుకుంటున్నారు. రాష్ట్రాన్ని జగన్ అప్పుల పాలు చేశాడు. ఒకటో తారీకు నాటికి ఎవరికి జీతాలు అందడం లేదు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు అందే విధంగా చంద్రబాబు ప్రణాళికలు రచించారు. అలాగే పింఛను దారులకు ప్రతి నెల ఒకటో తారీకు నాటికి పెన్షన్ అందుతుందన్నారు. టీడీపీ, బిజెపి, జెఎస్పి చేతులు కలిపింది. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదు. దివాలా తీసిన రాష్ట్రానికి జవసత్వాలు అందించాలని లక్ష్యంతో మూడు పార్టీలు జతకట్టాయి.

మన యువత భవిత కావలసిన నమ్మకం, భరోసాని జగన్ రెడ్డి ఇవ్వలేదు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అంతేకాకుండా ఉద్యోగాలు వచ్చేవరకు ప్రతి నెల రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తాం. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ఇప్పటివరకు ఏడు సార్లు కరెంటు చార్జీలు పెంచారు. మన కూటమి అధికారంలోకి రాగానే కరెంటు చార్జీల పెంపు ఉండదని హామీ ఇస్తున్నామన్నారు. పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్లు అధికారంలోకి వచ్చిన తర్వాత తెరుస్తాం. గంజాయి, డ్రగ్స్ లేని రాష్ట్రముగా ఆంధ్రప్రదేశ్ ను నిలబెట్టే బాధ్యతను తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే నాసిరకం మద్యాన్ని నిర్మూలిస్తాం. ఎన్నో సాగు, తాగునీటి ప్రాజెక్టులను టీడీపీ ప్రారంభించింది. ఆర్థిక అవరోధాలు ఉన్నప్పటికీ విభజన తర్వాత 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాము. ఐదేళ్లలో టిడిపి సాగునీటి రంగానికి 68 వేల కోట్లు ఖర్చు చేసింది. నీటి లభ్యత ఉంటేనే ఏ ప్రాంతంలో అయినా పరిశ్రమలు వచ్చి అభివృద్ధి చెందుతాయన్నారు.

## అరాచకపాలనకు ముగింపు సమయం దగ్గరలో ఉంది : సౌమ్య

**నందిగామ (చైతన్యరథం) :** రాష్ట్రంలో అరాచక పాలన ముగింపునకు సమయం అతి దగ్గరలోనే ఉన్నదని.. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆ అరాచకపాలనకు స్వస్తి పలకాలని తెదేపా నేతలతో కలిసి సౌమ్య పిలుపునిచ్చారు.గురువారం నాడు నందిగామ పట్టణం కాకాని నగర్ నందు పట్టణ తెదేపా కౌన్సిలర్లు మరియు తెదేపా నేతలతో కలిసి ఎన్డీఏ కూటమి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య చేజర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేయగా వారిని వారి కార్యాలయంలో పార్టీ కండువా కట్టి కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు..

ఆమె మాట్లాడుతూ.. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాగానే 4000 రూపాయల పెన్షన్ పై తొలి సంతకం చేయనున్న నారా చంద్రబాబు నాయుడు 4 సంవత్సరాల 10 మాసాలలో రాష్ట్ర ప్రజానీకాన్ని జగన్మోహన్ రెడ్డి తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడు. మళ్లీ ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా చేస్తే రాష్ట్రంలో ఏ ఒక్కరు బ్రతికే పరిస్థితి లేదు.సంక్షేమం పేరిట రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల అప్పుల ఊబిలో తోసేసిన ఏకైక ముఖ్యమంత్రి ఈ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి లేదు పరిశ్రమలు, యువతకు ఉపాధి లేక రాష్ట్ర యువత భవిత పూర్తిగా అంధకారంలోకి వెళ్లిపోయింది. రానున్న ఎన్డీఏ ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు యువతకు పూర్తిస్థాయిలో ఉద్యోగాలు కల్పించి డీఎస్సీ ని కూడా ప్రకటిస్తారు. రాష్ట్ర ప్రజానీకం ఓటు అనే ఆయుధంతో మే 13న జరగనున్న ఎన్నికలలో వైసీపీని కూకటివేళ్ళతో సహా పేకలిద్దాం.. అంటూ సౌమ్య పిలుపునిచ్చారు.



## అవినీతి పాలనను అంతమొందించి
# సుపరిపాలన కోసం బాబు తలపెట్టినదే ప్రజాగళం!

- వింజమూరు ప్రజాగళం అదరాలి వైసీపీ బెదరాలి టిడిపి జెండా ఎగరాలి
- ఉదయగిరి ప్రజానీకం వేలాదిగా తరలివచ్చి ప్రజా గళం శంఖారావాన్ని పూరించండి
- ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్



ఉదయగిరి (చైతన్యరథం): అవినీతి పాలనను అంతమొందించి సుపరిపాలన కోసం తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన ప్రజా గళం సభను విజయవంతం చేయాలని ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వింజమూరు మండల కేంద్రంలోని బొమ్మరాజు చెరువు సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో చిత్తూరు జిల్లా పలమనేరు నుండి ప్రారంభించిన ప్రజా గళం యాత్ర శుక్రవారం అనగా 29వ తేదీ వింజమూరులోని ఆర్టీసీ బస్టాండ్ ప్రధాన రహదారి కూడలి యందు సాయంత్రం ఐదు గంటలకు సభ నిర్వహించడం జరుగుతుందని ఆ సభను ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా కావలిలో సభ ముగించుకొని హెలికాప్టర్ ద్వారా వింజమూరు సమీపంలోని శ్రీ రాఘవేంద్ర ఇంజనీరింగ్ కాలేజీ వద్ద ల్యాండ్ అయ్యి అక్కడినుండి కలిగిరి వింజమూరు రోడ్డు మీదుగా బంగ్లా సెంటర్ కు చేరుకొని అక్కడినుండి రోడ్ షో ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్దకు చేరుకుంటుందన్నారు. అక్కడ ప్రజలను ఉద్దేశించి అధినాయకుడు మాట్లాడతారని తెలిపారు. ఎనిమిది మండలాల నుండి వచ్చే నాయకులు కార్యకర్తలు ప్రజానీకానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాలుగు దిక్కుల వాహనాలకు పార్కింగ్ స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. సుమారు 500 మంది తెలుగుదేశం పార్టీ వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరిగిందని వారికి సహకరించాలని కోరారు. అదేవిధంగా సభ అనంతరం అందరికీ భోజన వసతి కల్పించడం జరిగిందని ఏ ప్రాంతం వారికి ఆ ప్రాంతంలో భోజన సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. కనుక ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా సహకరించాలన్నారు.

ప్రజాగళం సభ వింజమూరులో అదరాలని ఈ దెబ్బకు వైసిపి బెదరాలని ఉదయగిరి కోటపై టిడిపి జెండా ఎగరాలని ఈ ప్రాంత ప్రజల కల నెరవేరాలని కాకర్ల సురేష్ ఆకాంక్షించారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ పోలీస్ యంత్రాంగం అన్ని శాఖల అధికారులు ప్రజానీకం సహకరించి సభను విజయవంతం చేయాలని కోరారు.

అనంతరం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ రాజారెడ్డి రాజ్యాంగం పోవాలి అంబేద్కర్ రాజ్యాంగం రావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రావాలని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రం అప్పుల ఆంధ్రప్రదేశ్ గా తయారైందన్నారు. మద్యం, ఇసుక, మైనింగ్,డ్రగ్స్ , వ్యాపారాలు చేసి వేలకోట్లు అవినీతి చేసిన జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పరిశీలికులు వికాస్ హరికృష్ణ కాకర్ల వెంకట్ మాజీ ఏఎంసీ చైర్మన్ మస్నేటి వెంకటరెడ్డి జిల్లా అధికార ప్రతినిధి యారం కృష్ణయ్య ఉదయగిరి మండల కన్వీనర్ బయన్న కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి కాకు మహేష్ ఉదయగిరి మాజీ సర్పంచ్ షేక్ రియాజ్ చీమల తాతయ్య తదితరులు ఉన్నారు.

## నంద్యాలలో మహాశక్తి సమ్మేళనం

- ఫరూక్ , ఫిరోజ్ సమక్షంలో టీడీపీలో చేరిన 300 మంది మహిళలు



నంద్యాల (చైతన్యరథం): టౌన్ 24వ వార్డు టీడీపీ నాయకులు సాయిరాం రాయల్ ఆధ్వర్యంలో 300 మంది మహిళలు మాజీ మంత్రి నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో టీడీపీలో చేరారు వారికి టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఫరూక్ , ఫిరోజ్ మాట్లాడుతూ.. నంద్యాలలో రోజురోజుకు వైసీపీ గ్రాఫ్ పడిపోతుందని యువకులు విద్యార్థులు మహిళలు కార్మికులు, కర్షకులు, ప్రజలందరూ ఈ వైఎస్ఆర్సిపిపై విసుగు చెందారని, వైసీపీకి రోజులు దగ్గర పడ్డాయన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోలో పొందుపరిచిన పథకాలలో సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం , 18 నుంచి 59 సంవత్సరాల్లోపు ఉన్న మహిళలకు నెలకు 1500 రూపాయలు , ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే వారికి సంవత్సరానికి 15000 రూపాయలు , మహిళలు వారి జిల్లాలో ఎక్కడ తిరిగిన ఉచిత బస్సు ప్రయాణం , రైతుకు ఏటా 20 వేల రూపాయలు ఇలా ఎన్నో పథకాలకు ఆకర్షితులై ఈరోజు టీడీపీలో చేరడం చాలా సంతోషంగా ఉందని వారు తెలియజేశారు. ఇలాగే తెలుగుదేశం పార్టీకి మెజారిటీ తీసుకుని వచ్చి సీఎంగా చంద్రబాబు నాయుడుని నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్ ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని వారు మహిళలను కోరారు.

## బీసీల సంక్షేమం, ఆదరణ పథకాలను రద్దు చేసిన ఘనత జగన్‌రెడ్డిదే !

- జయహో బీసీ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నేతలు

నందికొట్కూరు (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బీసీలకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలే దని..సంక్షేమ, ఆదరణ పథకాలను రద్దు చేశాడని నియోజకవర్గ టీడీపీ నాయకులు మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నందికొట్కూరు పట్టణ జయహో బీసీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ అభ్యర్థి జయసూర్య, బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మాండ్ర శివానందరెడ్డి, జయసూర్య, బి.సి నాయకులు మాట్లాడుతూ .. వైసీపీ ప్రభుత్వం బీసీలకు ఎటువంటి ప్రాధాన్యతా ఇవ్వకుండా, బీసీలకు అందించే సంక్షేమ పథకాలు, ఆదరణ పథకాలను రద్దు చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుంది అని తెలపడం జరిగినది. ఈ ప్రభుత్వంలో దాదాపు 74 మంది బిసిలు హత్యగావించబడితే ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఎన్నికల మ్యానిఫెస్టోలో అనేక రకాల హామీలు ఇచ్చి ఏ ఒక్కటి పూర్తి చేయలేని దుర్మార్గపు పాలన ఈ వైసిపి ప్రభుత్వానిది అని తెలపడం జరిగినది. చెత్తపై కూడా పన్ను విధించిన ఘనత ఈ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వంలో బిసిలకు అనేకరకాల సంక్షేమ పథకాలు అందించి వారి అభివృద్ధికి తోడ్పడిన నాయకులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్రంలో బిసిలకు రాజ్యాధికారం అందించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలపడం జరిగినది. అలాగే రాబోయే ఎన్నికలలో టిడిపి ప్రభుత్వం ఏర్పడ్డాక బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామని టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ హామీ ఇవ్వడం జరిగిందన్నారు.



## ఓటమి భయంతోనే అవాకులు చెవాకులు

- ప్రజాగళం సభలకు స్వచ్ఛందంగా ప్రజలు...
- తస్సుమంటున్న జగన్ బస్సు యాత్రలు
- మందు, బిర్యానీ, డబ్బులు పంపిణీ చేసినా రానీ వైసీపీ కార్యకర్తలు

గుంటూరు (చైతన్యరథం): ఎన్నికల ముందే వైసీపీ ఓటమి ఖాయమైంది, అందుకే ఓటమి భయంతో ఫ్రస్టేషన్‌లో ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి అవాకులు-చెవాకులు పేలుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. ఈ మేరకు గురువారం గుంటూరులోని పార్టీ కార్యాలయం నుంచి ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. "చంద్రబాబు ప్రజాగళం సభకు వస్తున్న జనం స్పందన చూసి వైసీపీ నేతలు వణికిపోతున్నారు. పైకి మాత్రం చంద్రబాబు సభలకు జనం రావటం లేదని బుకాయిస్తున్నారు. సిద్ధం సభలకు మందు, బిర్యానీ డబ్బులిచ్చినా వైసీపీ కార్యకర్తలు కూడా రావటం లేదు. చంద్రబాబు సభలకు ప్రజలు స్వచ్ఛందంగా హాజరవుతున్నారు. ఐదేళ్లపాటు దోచిన సొమ్మంతా తాడేపల్లి ప్యాలెస్ నుంచి కంటెయినర్లలో తరలించి వైసీపీ అభ్యర్థులకు చేరవేసున్నారు. కానీ పైకి మాత్రం అది జగన్ సిద్ధం సభలకు పాంట్రీ కంటెయినర్ అని ఒకసారి... మరోసారేమో సిద్ధం సభలకు తీసుకున్న ఆర్టీసీ బస్సులకు చెల్లించాల్సిన అద్దె డబ్బులు అందులో తీసుకెళ్లారంటూ అబద్దాలు చెబుతున్నారు. సజ్జల చెబుతున్నట్లు పాంట్రీతో కూడిన కిచెన్ కంటెయినర్ అయితే అంత రహస్యంగా సీఎం క్యాంపు ఆఫీసులోకి వెళ్లాల్సిన అవసరం ఏంటి? ఏపీ 16 జెడ్ 0363 నెంబర్‌తో ఉన్న కంటెయినర్ తాడేపల్లి సీఎం క్యాంపు ఆఫీసుకుకి వెళ్లింది.? సాధారణంగా సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లే వాహనాలను ప్రధాన దారిలో ఉన్న మెయిన్ గేట్ వద్ద తనిఖీ చేసి వాహనం, అందులో ఉన్న వారి వివరాలు నమోదు చేస్తారు. లోపలికి వెళ్లాక అక్కడ మరో చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది ఈ వివరాలు సరిచూసుకుని



వాహనాన్ని స్కానర్ మీదుగా లోపలికి పంపుతారు. కానీ మెయిన్ గేట్ వద్ద ఈ కంటెయినర్‌కి సంబంధించిన ఎలాంటి వివరాలు నమోదు చేయలేదు. రెండో చెక్ పోస్టు ముందు వైపు స్కానర్ మీదుగా వెళ్లకుండా చెక్ పోస్ట్ వెనుక వైపు నుంచి ఈ కంటెయినర్‌ని క్యాంపు కార్యాలయంలోకి తీసుకెళ్లారు. అక్కడ ద్వారం వద్ద వాహనాన్ని వెనక్కి తిప్పి కంటెయినర్ బాగాన్ని సుమారు గంటసేపు లోపలివైపు తిప్పి ఉంచారు. సీఎం ఇంటిలోకి అన్ని నిబంధనలు అతిక్రమించి వెళ్లి వచ్చిన ఈ కంటైనర్ తనిఖీ ఎందుకు చేయలేదు? పాంట్రీ కంటెయినర్ అయితే అంత రహస్యంగా లోపలికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏంటి? ఈ కంటెయినర్ మధ్యాహ్నం 1 గంకి విజయవాడ బస్టాండ్ ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ముందు ఆగింది. దానిలో నుంచి కరెన్సీ కట్టలతో నిండిన అట్టపెట్టలను దింపి డిపో క్లర్క్ అధికారి చాంబర్‌లోకి తీసుకెళ్లారు. ఆర్టీసీని వాడుకుని కోట్లాది రూపాయలు అక్కడ నుంచి సులువుగా రాష్ట్రం మొత్తం తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ వాహనంలో నుంచి కరెన్సీ కట్టలు వచ్చాయో లేదో ఆర్టీసీ సమాధానం చెప్పాలి. తక్షణమే ఈసీ అధికారుల విజయవాడ బస్టాండ్, ఎన్టీఆర్ బ్లాక్ సీసీటీవీ ఫుటేజీలు పరిశీలించాలి. దీనిపైన ఈసీ,సీబీఐ విచారణ జరపించాలి. అప్పుడే వాస్తవాలు బయటకొస్తాయి. అని మన్నవ మోహనకృష్ణ అన్నారు.

## టీడీపీ కూటమిని గెలిపించండి

- ప్రజలకు ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): స్థానిక 23వ డివిజన్‌లో గురువారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచార కార్యక్రమం జరిగింది. ఉమా మార్కండేయ స్వామి ఆలయ మాజీ చైర్మన్ యిన్నమూరి దీపు, మాజీ కార్పొరేటర్ యిన్నమూరి రాంబాబు తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరై నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు తదితరులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో కూటమి ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందన్నారు. విజనరీ చంద్రబాబునాయుడి పాలనలో ప్రజలు ప్రశాంతమైన జీవితం గడుపుతారని, జగన్ పాలన వల్ల పడిన కష్టాలన్నీ తొలగిపోతాయన్నారు. దాని కోసం త్వరలో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ జనసేన- బీజేపీ కూటమిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి మ్యానిఫెస్టోను... జగన్ నియంత పాలనను ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ వెంకన్న, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఉత్కంఠ పోరులో ఢిల్లీపై రాజస్థాన్ విజయం

ఐపీఎల్ 17వ సీజన్లో రాజస్థాన్ వరుసగా రెండో విజయం సాధించింది. ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 12 పరుగుల తేడాతో గెలుపొందింది. 186 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసింది. డేవిడ్ వార్నర్ (49), స్టబ్స్ (44) చెలరేగి ఆడినప్పటికీ మిగతా వారు విఫలమయ్యారు. రాజస్థాన్ బౌలర్లలో బర్గర్, చాహల్ తలో రెండు వికెట్లు తీశారు.

అంతకుముందు బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది. రియాన్ పరాగ్ (84: 45 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్స్‌లు) విశ్వరూపం ప్రదర్శించాడు. అశ్విన్ (29), ధ్రువ్ జురెల్ (20) పరుగులు చేశారు. ఢిల్లీ బౌలర్లలో ఖలీల్ అహ్మద్, ముకేశ్ కుమార్, అన్రిచ్ నోర్జే, అక్షర్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీశారు.



### సహనం కోల్పోయిన రిషబ్

ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్ సహనం కోల్పోయాడు. తైటైన ఫ్రస్టేషన్‌లో బ్యాట్‌ను నేలకు కొట్టాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో రిషభ్ పంత్ దారుణంగా విఫలమయ్యాడు. 26 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్ సాయంతో 28 పరుగులే చేశాడు.

యుజ్వేంద్ర చాహల్ వేసిన 14వ ఓవర్ తొలి బంతికి రిషభ్ పంత్ కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. చాహల్ వేసిన ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్‌ను స్వీప్ షాట్ ఆడే ప్రయత్నంలో పంత్ వెనుదిరిగాడు. కీలక సమయంలో ఔటవ్వడంతో తీవ్ర అసహనానికి గురైన పంత్... మైదానం దాటి డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లే క్రమంలో బ్యాట్‌ను నేలకు కొట్టాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.



## రియాన్ పరాగ్ విధ్వంసం..

**- 6 బంతుల్లో 5 బౌండరీలు!**



ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 186 పరుగుల పోరాడే లక్ష్యాన్ని నమోదు చేసింది. స్లో వికెట్‌పై రియాన్ పరాగ్(45 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్స్‌లతో 84 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 185 పరుగులు చేసింది. రవిచంద్రన్ అశ్విన్(19 బంతుల్లో 3 సిక్స్‌లతో 29), ధ్రువ్ జురెల్(12 బంతుల్లో 3 ఫోర్లతో 20) మెరుపులు మెరిపించారు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో ఖలీల్ అహ్మద్, ముకేష్ కుమార్, అన్రిచ్ నోర్జే, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు.

# రెండుగా చీలిన ముంబై ఇండియన్స్..

## హార్దిక్ మాట వినని.. రోహిత్ గ్రూప్!



ఐపీఎల్ 2024 సీజన్‌లో ముంబై ఇండియన్స్ వరుసగా రెండో ఓటమి చవిచూసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో 31 పరుగుల తేడాతో చిత్తయ్యింది. పేలవ బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టుకు 277 పరుగులు సమర్పించుకున్న ఐపీఎల్ టీమ్‌గా అప్రతిష్టను మూటగట్టుకుంది. వరుసగా రెండు మ్యాచ్‌ల ఓడిన నేపథ్యంలో ముంబై ఇండియన్స్ రెండు గ్రూప్‌లుగా చీలిందనే ప్రచారం ఊపందుకుంది.



మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రస్తుత కెప్టెన్ హార్దిక్ పాండ్యాలు జట్టులో రెండు గ్రూప్‌లు మెయింటేన్ చేస్తున్నారని ఓ జాతీయ దిన పత్రిక ఓ కథనాన్ని ప్రచురించింది. హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా నియమించడాన్ని సహించలేని జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ రోహిత్ శర్మ గ్రూప్‌లో ఉన్నారని, హార్దిక్ పాండ్యా వైపు ఇషాన్ కిషన్‌తో పాటు మరికొందరు ఆటగాళ్లు ఉన్నారని తెలిపింది.

రోహిత్ శర్మ గ్రూప్.. కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు ఏ మాత్రం సహకరించడం లేదని, తొలి రెండు మ్యాచ్‌ల్లో వారి మధ్య ఉన్న విభేదాలు మైదానంలో స్పష్టంగా కనిపించాయని పేర్కొంది. హార్దిక్ సూచనలను బుమ్రా పట్టించుకోకపోవడం.. హార్దిక్‌తో కలిసి తిలక్ వర్మ సరైన సమన్వయంతో బ్యాటింగ్ చేయకపోవడం ఈ వాదనకు బలం చేకూరుస్తోందని తెలిపింది.

హార్దిక్ పాండ్యాకు టీమ్ మేనేజ్‌మెంట్ నుంచి పూర్తి సపోర్ట్ ఉందని, జట్టు లోని అంతర్గత విభేదాలు తొలగించేందుకు ప్రయత్నిస్తుందని కూడా రాసుకొచ్చింది. ఈ క్రమంలోనే హార్దిక్ పాండ్యా ఓ అడుగు వెనుకేసి రోహిత్ శర్మ సలహాలు కోరుతున్నాడని, ఫీల్డ్ సెటప్ విషయంలోనూ రోహిత్ సలహాలు తీసుకుంటున్నాడని పేర్కొంది.





## ఓటిటితోనే సగం బడ్జెట్ రాబట్టిన ప్రభాస్..

గత కొన్నేళ్ల నుంచి ఇండియన్ సినిమా దగ్గర పాన్ ఇండియా భాషల్లో భారీ మార్కెట్ ఉన్న ఏకైక హీరోగా అయితే రెబల్ స్టార్ ప్రభాస్ కొనసాగుతున్నాడు. బాహుబలి 1,2 తర్వాత సరైన హిట్ లేకపోయినప్పటికీ "సలార్" సినిమాతో హిట్ టాక్ వస్తే ఎలా ఉంటుందో చూపించాడు.

అంతే కాకుండా ఎలాంటి జానర్‌కి అయినా కూడా తాను ఫస్ట్ ఛాయిస్ లా తాను తప్ప మరో హీరో ఆ పాత్రని మోయలేడు అనే రేంజ్‌లో తన ఛరిష్మాని మార్చుకోగా అలా తాను తప్ప ఇంకో హీరో చేయలేడు అనే రేంజ్‌లో చేస్తున్న మరో సినిమానే 'కల్కి 2898ఎడి'.

దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా ఇండియా సినిమా హిస్టరీ లోనే హైయెస్ట్ బడ్జెట్ చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. అయితే ఈ చిత్రానికి సుమారుగా 600 కోట్లకి పైగా బడ్జెట్ పెడుతున్నారని టాక్ ఉంది. మరి ఇందులో సగానికి పైగా బడ్జెట్‌ని కేవలం ఓటిటి హక్కులతోనే రాబట్టేసినట్టుగా ఇప్పుడు టాక్.

హిందీ సహా సౌత్ భాషలు హక్కులు ఈ సినిమావి రికార్డు ధరకి అమ్ముడుపోయినట్టుగా బజ్ ఉంది. కేవలం ఈ రెండు మాత్రమే 300 కోట్లకి పైగానే దాటేశాయి. దీనితో ప్రభాస్ ప్రెజెన్స్ కి ఏ రేంజ్ మార్కెట్ ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ చిత్రాన్ని అసలే వరల్డ్ లెవెల్లో ప్లాన్ చేస్తున్నారు. ఇక థియేట్రికల్ బిజినెస్ ఏ లెవెల్లో ఉంటుందో అన్నీ సెట్ అయ్యి సరైన టాక్ పడితే మాత్రం గతంలో సలార్ కి మిస్ అయ్యిన 1000 కోట్ల గ్రాస్ మార్క్ ఖచ్చితంగా ఈ చిత్రానికి వచ్చి పడుతుంది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. మరి ఈ సెన్సేషనల్ ప్రాజెక్ట్ ఎలాంటి వండర్స్ సెట్ చేస్తుందో చూడాలి. ఈ చిత్రానికి టాలెంటెడ్ సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తుండగా దిగ్గజ నిర్మాత అశ్వనీదత్ భారీ వ్యయంతో నిర్మాణం వహిస్తున్నారు. అలాగే దిగ్గజ నటులు కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్ లు అత్యంత కీలక పాత్రలు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో నవీన్ పొలిశెట్టికి గాయాలు



యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి కెరీర్ ఆరంభంలో క్యారెక్టర్ రోల్స్ చేశాడు. ఆ తర్వాత హీరోగా మారి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నాడు. వైవిధ్యమైన కథలు ఎంచుకుంటూ తనకి మాత్రమే సాధ్యమైన కామెడీ టైమింగ్‌తో నవీన్ అలరిస్తున్నాడు. నవీన్ పోలిశెట్టి ఇప్పటి వరకు ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ, జాతిరత్నాలు, మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి లాంటి చిత్రాలతో సూపర్ హిట్స్ సొంతం చేసుకున్నాడు. ఇదిలా ఉండగా తాజాగా నవీన్ పోలిశెట్టి రోడ్డు ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నవీన్ యుఎస్‌లో ఉంటున్నాడు. అక్కడ బైక్ పై వెళుతూ స్కిడ్ కావడంతో కింద పడి గాయాల పాలయ్యాడట. చేతికి బలమైన గాయం కావడంతో ఫ్రాక్చర్ అయినట్లు తెలుస్తోంది. మూడు రోజుల క్రితం ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తోంది. నవీన్ ఇక్కడ ఉన్న తన టీంకి మెసేజ్ పంపాడట. గాయం నుంచి కోలుకోవడానికి రెండు మూడు నెలల సమయం పడుతుందని అప్పటి వరకు ఎలాంటి షూటింగ్‌లో పాల్గొనలేనని నవీన్ మెసేజ్ పెట్టాడట. నవీన్ మెసేజ్‌తోనే ఈ న్యూస్ బయటకి వచ్చింది. నవీన్ కేవలం చేతి గాయంతో బయట పడడంతో ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకుంటున్నారు. త్వరగా కోలుకోవాలని కోరుతున్నారు.

## అమెరికాలో 'టిల్లు స్క్వేర్' బుకింగ్స్ అదుర్స్..



టాలీవుడ్ ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న క్రేజీ ఎంటర్‌టైనర్ చిత్రం "టిల్లు స్క్వేర్". సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా దర్శకుడు మల్లిక్ రామ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ నటించింది. అయితే ఈ చిత్రం డీజే టిల్లుకి సీక్వెల్‌గా వస్తుండగా దానికి డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌ని జోడించి మేకర్స్ తీసుకొస్తున్నట్టుగా తెలుపుతున్నారు.

ఇక అమెరికాలో కూడా సాలిడ్ బుకింగ్స్ రిజిస్టర్ చేస్తుంది. మరి లేటెస్ట్‌గా అయితే ఈ సినిమా జస్ట్ ప్రీ సేల్స్‌లోనే 2 లక్షల డాలర్స్‌కి పైగా రాబట్టేయడం విశేషం. దీనితో ఈ చిత్రం పట్ల యూఎస్ ఆడియెన్స్ మంచి ఆసక్తిగానే ఎదురు చూస్తున్నారు అని చెప్పాలి. మరి టోటల్ ప్రీమియర్ నంబర్స్ ఎంత వరకు వెళ్తాయో చూడాలి. గతంలో మొదటి పార్ట్‌కి యూఎస్‌లో భారీ వసూళ్లు నమోదు అయ్యాయి.మరి ఈ చిత్రానికి ఎలాంటి వసూళ్లు వస్తాయో చూడాలి. ఇక ఈ చిత్రానికి రామ్ మిర్యాల, భీమ్స్‌లు సంగీతం అందించగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ 4 సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు. ఈ మార్చ్ 29న సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుంది.

# ఆకట్టుకుంటున్న 'ఫ్యామిలీ స్టార్' ట్రైలర్..

విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు పరశురామ్ పెట్ల దర్శకుడు. 'గీత గోవిందం' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత విజయ్, పరశురామ్ కాంబినేషన్ లో వస్తున్న సినిమా కావడంతో.. 'ఫ్యామిలీ స్టార్'పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలే ఉన్నాయి. ఈ సినిమా ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కి మంచి స్పందన లభించింది. తాజాగా మూవీ ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్.

'గీత గోవిందం' తరహాలోనే సింపుల్ అండ్ బ్యూటీఫుల్ అన్నట్టుగా 'ఫ్యామిలీ స్టార్' ట్రైలర్ ఉంది. మిడిల్ క్లాస్ యువకుడిగా విజయ్‌ని పరిచయం చేసిన తీరు.. కుటుంబ సభ్యులతో, చిన్న పిల్లలతో, ఆఫీస్‌లో ఎలా ఉంటాడో చూపించిన తీరు మెప్పించింది. ఇక విజయ్, మృణాల్ మధ్య సన్నివేశాలు కొంచెం క్యూట్, కొంచెం ఎమోషనల్ అన్నట్టుగా ఉన్నాయి. విజయ్ మార్క్ యాక్షన్ సన్నివేశాలు కూడా ఉన్నాయి. అసలు మృణాల్ పాత్ర ఏంటి? ఆమె విజయ్ జీవితంలోకి ఎలా వచ్చింది? వచ్చాక విజయ్ జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది అనే ఆసక్తిని రేకెత్తిస్తూ ట్రైలర్‌ను రూపొందించారు. ట్రైలర్‌లో విజువల్స్, మ్యూజిక్ ఆకట్టుకున్నాయి. గోపీసుందర్ సంగీతం అందించిన ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా కేయూ మోహనన్, ఆర్ట్ డైరెక్టర్‌గా ఏఎస్ ప్రకాష్, ఎడిటర్‌గా మార్తాండ్ కె వెంకటేష్ బాధ్యతలు నిర్వహించారు.



# ఇతరులను వేధించడం కాంగ్రెస్ సంస్కృతి

## - లాయర్ల లేఖపై ప్రధాని మోదీ



న్యాయవాదులు తమ లేఖలో కోరారు.

**న్యూఢిల్లీ:** దేశంలో న్యాయవ్యవస్థ సమగ్రతను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ 600 మందికి పైగా లాయర్లు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు లేఖ రాసిన విషయం తెలిసిందే. రాజకీయ నేతలకు సంబంధించిన కేసుల్లో కోర్టు తీర్పులను ప్రభావితం చేసేందుకు కొన్ని స్వార్థమూకలు ఒత్తిడి వ్యూహాలను అమలుచేస్తున్నాయని అందులో ప్రస్తావించారు. ఈ వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ... ఇతరులను వేధించడం, వారిపై కన్నెర్ర చేయడం కాంగ్రెస్ సంస్కృతి అని విమర్శించారు. "అయిదు దశాబ్దాల క్రితం వారే (కాంగ్రెస్) కేంద్రానికి కట్టుబడి ఉండే న్యాయవ్యవస్థ కోసం పిలుపునిచ్చారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఇతరుల నుంచి నిబద్ధతను కోరుకుంటారు. కానీ... దేశంపై మాత్రం ఎటువంటి నిబద్ధతను చాటుకోరు. 140 కోట్ల మంది భారతీయులు వారిని ఎందుకు దూరం పెడుతున్నారో ఆశ్చర్యపోనవసరం లేదు" అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

"రాజకీయ అజెండాతో స్వార్థ ప్రయోజనాలను ఆశించే కొన్ని గ్రూప్‌లు న్యాయవ్యవస్థపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నాయి. కోర్టులపై ప్రజల్లో విశ్వాసాన్ని తగ్గించేందుకు కీలక తీర్పులపై తప్పుడు కథనాలు సృష్టిస్తున్నాయి. వ్యక్తిగత, రాజకీయ కారణాలతో కోర్టు ప్రతిష్ఠను దెబ్బతీసే ఇలాంటి ప్రయత్నాలను అనుమతించకూడదు. ఇలాంటి వాటిపై మౌనంగా ఉంటే. హాని చేయాలనుకునేవారికి మరింత బలం ఇచ్చినట్లే. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టును కోరుతున్నాం" అని

## రెండో విడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

### - 88 స్థానాలకు ఏప్రిల్ 26న పోలింగ్

**న్యూఢిల్లీ:** సార్వత్రిక సమరంలో రెండో విడుత ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. సుదీర్ఘంగా సాగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే మొదటి విడుత నామినేషన్ల గడువు ముగిసింది. గురువారం ఉదయం రెండో దశ ఎన్నికల్లో భాగంగా 88 స్థానాలకు నోటిఫికేషన్‌ను ఈసీ విడుదల చేసింది. వెంటనే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. రెండో విడుతలో ఔటర్ మణిపూర్‌లోని ఒక సీటుతోపాటు దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఎంపీ స్థానాల్లో ఏప్రిల్ 26న పోలింగ్ జరుగనుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. జమ్ము కశ్మీర్ మినహా 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన నామినేషన్ల పరిశీలన ఏప్రిల్ 5న జరుగనుంది. జమ్ములో మాత్రం ఏప్రిల్ 6న నామపత్రాలను పరిశీలించనున్నారు. రెండో విడతలో అస్సాం, బీహార్, ఛత్తీస్‌గఢ్, జమ్ముకశ్మీర్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్తాన్, త్రిపుర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మణిపూర్‌లో ఎన్నికలు జరుగనున్నాయి. వీటితోపాటు మహారాష్ట్రలోని అకోలా పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గం, రాజస్తాన్‌లోని భాగిడోరా అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు జరుగుతాయి. కాగా, మొదటి విడుత నోటిఫికేషన్‌ను మార్చి 20న విడుదల చేసిన విషయం తెలిసిందే. మొత్తం 102 ఎంపీ స్థానాలకు ఏప్రిల్ 19న ఎన్నికలు జరుగనున్నాయి.

## తాజ్‌మహల్‌ను శివాలయంగా ప్రకటించండి

### – యూపీ కోర్టులో పిటిషన్ దాఖలు



**ఆగ్రా:** ప్రేమకు ప్రతిరూపమైన పాలరాతి కట్టడం తాజ్‌మహల్‌పై మరోసారి వివాదం నెలకొంది. తాజ్ మహల్‌ను తేజో మహాలయగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఉత్తరప్రదేశ్ కోర్టులో కొత్త పిటిషన్ దాఖలైంది. తాజ్ మహల్‌ను తేజో మహాలయ (శివాలయం)గా ప్రకటించాలని కోరుతూ ఆగ్రా కోర్టులో బుధవారం పిటిషన్ దాఖలైంది. యోగేశ్వర్ శ్రీకృష్ణ జన్మస్థాన్ సేవా సంఘ్ ట్రస్ట్, క్షత్రియ శక్తిపీఠ్ వికాస్ ట్రస్ట్ అధ్యక్షుడిగా ఉన్న న్యాయవాది అజయ్ ప్రతాప్ సింగ్ ఈ దావా వేశారు. ప్రస్తుతం తాజ్ మహల్‌లో నిర్వహిస్తున్న అన్ని ఇస్లామిక్ కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని ఆయన తన పిటిషన్ ద్వారా కోర్టును కోరారు. తాజ్‌మహల్‌గా గుర్తించబడక ముందే ఈ నిర్మాణానికి చరిత్ర ఉందని పేర్కొంటూ పిటిషనర్ వివిధ చారిత్రక పుస్తకాలను ఉదహరించారు. ఈ పిటిషన్‌పై ఏప్రిల్ 9న విచారణ జరగనుంది. ఇదిలాఉంటే.. తాజ్ మహల్‌ను శివాలయంగా ప్రకటించాలని కోరుతూ ఇప్పటికే పలుమార్లు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిలో కొన్ని పిటిషన్లు కొట్టివేయగా, మరికొన్ని పెండింగ్‌లో ఉన్నాయి.

## జైలు నుండి ప్రభుత్వాన్ని నడపడాన్ని అడ్డుకోలేమన్న ఢిల్లీ హైకోర్టు

### – సీఎం కేజ్రీవాల్‌కు ఊరట

**ఢిల్లీ:** ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు న్యాయస్థానంలో ఊరట లభించింది. జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడాన్ని అడ్డుకోలేమని ఢిల్లీ హైకోర్టు చెప్పింది. అందుకు న్యాయపరంగా ఉన్న అడ్డంకులు ఏంటని ప్రశ్నించింది. ఈడీ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్‌ను ముఖ్యమంత్రిగా తొలగించాలని దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. మద్యం కేసులో కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసినందున ఆయన్ను సీఎం పదవి నుంచి తొలగించాలని సుర్జీత్ సింగ్ యాదవ్ అనే వ్యక్తి ఢిల్లీ హైకోర్టులో ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిని విచారించిన తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్ నేతృత్వంలోని ధర్మాసనం.. పాలనాపరమైన విషయాల్లో జోక్యం చేసుకోలేమని తెలిపింది.

ఆచరణాత్మక ఇబ్బందులు ఉండవచ్చు... కానీ, సీఎంగా కొనసాగడానికి ఉన్న న్యాయపరమైన అడ్డంకి ఏంటని పిటిషనర్‌ను ప్రశ్నించింది. ఇదిలాఉంటే, ఢిల్లీ మద్యం విధానానికి సంబంధించి మనీలాండరింగ్ కేసులో అరెస్టైన కేజ్రీవాల్... జైలు నుంచే ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈడీ కస్టడీలో ఉన్నప్పటికీ... ఢిల్లీ సీఎంగా కేజ్రీవాల్ కొనసాగుతారని ఆప్ నేతలు చెబుతున్నారు. ఇలా ఢిల్లీ ప్రభుత్వం జైలు నుంచి నడవదు అని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా పేర్కొన్నారు.

## కేజ్రీవాల్‌కు నాలుగు రోజుల పాటు ఈడీ కస్టడీ పొడగింపు



**ఢిల్లీ:** మద్యం విధానం కేసులో అరెస్టయిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈడీ కస్టడీని ఢిల్లీ న్యాయస్థానం మరో నాలుగు రోజుల పాటు పొడిగించింది. ఏప్రిల్ 1వరకు ఆయన్ను ఈడీ కస్టడీకి అప్పగిస్తూ నిర్ణయం వెల్లడించింది. గతంలో విధించిన ఏడు రోజుల కస్టడీ నేటితో ముగియడంతో ఈడీ అధికారులు ఆయన్ను రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ఎదుట హాజరుపరిచారు. మద్యం కేసులో కేజ్రీవాల్‌ను ఇంకా విచారించేందుకు మరో ఏడు రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని ఈడీ కోరగా... నాలుగు రోజుల పాటు కస్టడీకి అనుమతించారు. ఏప్రిల్ 1వ తేదీన ఉదయం 11గంటలకు తమ ఎదుట హాజరు పరచాలని ఆదేశించారు. కేజ్రీవాల్‌ను విచారించే సమయంలో ఐదు రోజులు స్టేట్‌మెంట్‌లను రికార్డు చేశామని... ఆయన దాటవేత సమాధానాలను చెబుతున్నారని ఈడీ ఆరోపించింది. డిజిటల్ పరికరాల పాస్‌వర్డ్‌లను ఆయన వెల్లడించలేదని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. అదే సమయంలో మరో ముగ్గురు వ్యక్తుల వాంగ్మూలాలను సైతం రికార్డు చేసినట్లు తెలిపింది. అంతకముందు కేజ్రీవాల్ స్వయంగా కోర్టులో తన వాదనలు వినిపించారు. ఈ కేసులో తన పేరును నలుగురు సాక్షులు మాత్రమే ప్రస్తావించారని.. ఒక సీఎంను అరెస్టు చేసేందుకు ఆ వాంగ్మూలాలే సరిపోతాయా? అని ఈడీని ఉద్దేశించి ప్రశ్నించారు. దేశం ముందు "ఆప్ ఓ అవినీతి పార్టీగా చిత్రీకరించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఈడీ విచారణను ఎదుర్కొనేందుకు తాను సిద్ధమేనని ఈ సందర్భంగా కేజ్రీవాల్ అన్నారు. మార్చి 21న కేజ్రీవాల్‌ను 'ఈడీ' అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం విధానం కేసు 'రాజకీయ కుట్ర' అని... దీనికి ప్రజలే సమాధానం చెబుతారని సీఎం కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈడీ కస్టడీలో ఉన్న ఆయన్ను రౌస్ అవెన్యూ కోర్టులో నేడు హాజరుపరిచారు. కోర్టు ప్రాంగణంలోకి వెళ్తున్న సమయంలో అక్కడున్న విలేకరులతో ఆయన ఈవిధంగా వ్యాఖ్యానించారు.

## ఎంపీగా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటా

### – వరుణ్‌గాంధీ భావోద్వేగపూరిత లేఖ





Varun Gandhi

**ఢిల్లీ:** సొంత పార్టీపైనే విమర్శలు చేసి వార్తల్లో నిలిచిన భాజపా ఎంపీ వరుణ్ గాంధీకి తాజా ఎన్నికల్లో టికెట్ దక్కలేదు. ఉత్తరప్రదేశ్‌లో ఆయన ప్రాతి నిధ్యం వహిస్తున్న పీలీభీత్ స్థానం లో ఈసారి రాష్ట్ర మంత్రి జితిన్ ప్రసాదను నిలబెట్టింది కాషాయ పార్టీ. దీంతో వరుణ్‌గాంధీ భవిష్యత్తు కార్యాచరణపై ఆసక్తి రేగింది. ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారా? లేదా కాంగ్రెస్‌లో చేరతారా? అనే ఉత్కంఠ నెలకొంది. ఈ పరిణామాల వేళ తన నియోజకవర్గ ప్రజలకు ఆయన భావోద్వేగ పూరితమైన లేఖను రాశారు. ఈ ప్రాంతంతో తన బంధం విడదీయరానిదని చెప్పారు. "1988లో మూడేళ్ల వయసులో మా అమ్మ వేలు పట్టుకొని ఈ ప్రాంతంలో అడుగుపెట్టడం ఇప్పటికీ నాకు గుర్తే. ఈ ప్రజలంతా నా కుటుంబమే. ఎంపీగా నా పదవీకాలం ముగిసినా... మీతో (ప్రజలనుద్దేశించి) నా బంధం చివరిశ్వాస వరకు కొనసాగుతుంది. పీలీభీత్ ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. ఇక్కడి ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు నేను ఎల్లప్పుడూ పనిచేస్తా.

ఎంపీగా లేకపోయినా... ఒక కుమారుడిగా మీకు సేవ చేస్తా. మీకోసం మా ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. సామాన్యుల తరపున గళమెత్తేందుకే రాజకీయాల్లోకి వచ్చా. ఎట్టిపరిస్థితుల్లోనూ అది కొనసాగించేందుకు మీ ఆశీర్వాదం కావాలి" అని వరుణ్ రాసుకొచ్చారు. కొంతకాలంగా భాజపా కేంద్ర, రాష్ట్ర నాయకత్వాల తీరుపై వరుణ్‌గాంధీ విమర్శలు గుప్పిస్తున్నారు. ఈక్రమంలోనే గతేడాది కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆయన కేదార్‌నాథ్‌లో కలుసుకోవడం ఆసక్తికర చర్చకు దారితీసింది. భాజపాకు దూరంగా ఉంటున్న ఆయన పార్టీ మారే అవకాశం ఉందంటూ అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఈనేపథ్యంలో తాజాగా ఆయనకు కమలదళంలో టికెట్ దక్కకపోవడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు, వరుణ్ తల్లి మేనకాగాంధీని యూపీలోని సుల్తాన్‌పూర్ నుంచి భాజపా మరోసారి బరిలోకి దించింది.

## 'చేతులు నరకండి' అన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే... కేసు నమోదు



**భోపాల్:** 'చేతులు నరకండి' అని కాంగ్రెస్ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యం లో ఆయనపై కేసు నమోదైంది. మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్ సింగ్ భూరియా మంగళవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రత్లాం-జాబువా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాంతిలాల్ బహూరియాకు మద్దతుగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థిని అనితా చౌహాన్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. ఆమె కు చెందిన భిలాలా వర్గాన్ని దొంగలు, దోపిడీ దారులుగా అభివర్ణించారు. 'ఓట్లు చీల్చేవారు, జేవైఏస్ (జై ఆదివాసీ యువశక్తి సంఘటన్) గురించి ఎవరైనా మాట్లాడితే, వారి చేతులు నరికి వేయండి. వారిని విడిచిపెట్టవద్దు. వారితో అలాగే ప్రవర్తించండి. అప్పుడే వారు మిమ్మల్ని గుర్తిస్తారు' అని అన్నారు. కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్ సింగ్ భూరియా చేసిన ఈ వివాదస్పద వ్యాఖ్యల వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఆయన ఉల్లంఘించి నట్లు ఆరోపణలు వచ్చాయి. బీజేపీ నేతల ఫిర్యాదుపై ఈసీ స్పందించింది. దీంతో పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

# భారత్‌తో వాణిజ్యంపై మాట మార్చిన పాకిస్థాన్



ఇస్లామాబాద్: భారత్‌తో వాణిజ్య సంబంధాలపై పాకిస్థాన్ మాట మార్చింది. వీటి పునరుద్ధరణ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని వారం క్రితం చెప్పిన దాయాది దేశం... తమ విధానంలో ఎటువంటి మార్పు లేదని తాజాగా ప్రకటించింది. దానిని పునరుద్ధరించే ప్రణాళిక లేదని పేర్కొంది. జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలకు బ్రేక్ పడిన విషయం తెలిసిందే. 2019లో జమ్మూ కాశ్మీర్‌పై భారత్ నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ విషయంలో పాకిస్థాన్ వైఖరిలో ఎటువంటి మార్పు లేదు' అని పాకిస్థాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ముంతాజ్ జహ్రా బలోచ్ పేర్కొన్నారు. పొరుగు దేశాలతో సంబంధాల పునరుద్ధరణ పై అడిగిన ప్రశ్నకు ఇలా స్పందించారు. భారత్‌తో వాణిజ్య సంబంధాల పునరుద్ధరణ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని పాకిస్థాన్ నూతన విదేశాంగ మంత్రి ఇస్హాక్ దార్ ఇటీవల పేర్కొన్నారు. లండన్ పర్యటనలో భాగంగా మార్చి 23న స్థానిక మీడియాతో మాట్లాడుతూ... పొరుగు దేశాల పట్ల తమ వైఖరిలో మార్పు ఉంటుందని సంకేతాలు ఇచ్చారు. తమ దేశ వ్యాపారవేత్తలు భారత్‌తో వ్యాపారాన్ని మళ్లీ కొనసాగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇలా పేర్కొన్న కొన్ని రోజులకే... అటువంటిదీ ఏమీ లేదంటూ పాక్ విదేశాంగ కార్యాలయం క్లారిటీ ఇవ్వడం గమనార్హం. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత భారత్‌తో వాణిజ్య సంబంధాలను పాక్ రద్దు చేసింది. భారత్ తన చర్యను 'ఉపసంహరించుకుంటేనే చర్చలు మొదలు పెడతామని షరతులు విధించింది. దీనికి భారత్ ఏమాత్రం తలొగ్గలేదు. ఇటీవల పాకిస్థాన్ రెండోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన షెహబాజ్ షరీఫ్ కూడా కశ్మీర్‌పై తన అక్కసు వెళ్లగక్కుతూనే ఉన్నారు.

# మళ్లీ నోరు పారేసుకున్న కెనడా ప్రధాని

### నిజ్జర్ హత్యపై పాత పాటే పాడిన ట్రూడో



ఒట్టావా: అఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసు నేపథ్యంలో భారత్, కెనడా మధ్య దౌత్య విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ హత్యలో భారత ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ కేసు దర్యాప్తుపై తాజాగా స్పందించిన ట్రూడో... మరోసారి భారత్ పై నోరుపారేసుకున్నారు. ఈ దర్యాప్తులో భారత ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కోరుకుంటున్నామన్న ఆయన... కేసులో ఢిల్లీ ప్రమేయాన్ని తేలిగ్గా తీసుకోలేమంటూ వ్యాఖ్యలు చేశారు. కెనడాకు చెందిన కేబుల్ పబ్లిక్ అఫైర్స్ మీడియా ఛానల్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ట్రూడో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిజ్జర్ హత్య కేసు దర్యాప్తులో భారత్ సహకారంపై అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ... "కెనడా గడ్డపై మన పౌరుడి హత్య జరగడం అత్యంత తీవ్రమైన అంశం. ఇందులో భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందని విశ్వసనీయ ఆరోపణలు వచ్చాయి. దీన్ని మేం తేలిగ్గా కొట్టిపారేయలేం. విదేశీ ప్రభుత్వాల చట్టవిరుద్ధమైన చర్యల నుంచి కెనడా పౌరులను కాపాడుకునే బాధ్యత మాపై ఉంది. అందుకే దీన్ని మేం తీవ్రంగా పరిగణిస్తున్నాం" అంటూ మళ్లీ పాత పాటే పాడారు. "ఈ కేసులో కెనడా ప్రభుత్వం తగిన దర్యాప్తు చేస్తోంది. ఈ ఘటన ఎలా జరిగిందన్నది మరింత లోతుగా తెలుసుకునే విషయమై... భారత ప్రభుత్వంతో కలిసి నిర్మాణాత్మకంగా పనిచేసేందుకు మేం ఎదురుచూస్తున్నాం. మా పౌరులు ఏ అంతర్జాతీయ శక్తుల జోక్యానికీ గురికాకుండా చూసుకోవడం మా కర్తవ్యం" అని వ్యాఖ్యానించారు. గతేడాది జూన్ లో ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ కెనడాలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్యలో భారత ఏజెంట్ల పాత్ర ఉందంటూ ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు భగ్గుమన్నాయి. ఆయన ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలను సమర్థించే ఆధారాలు ఇవ్వాలని... వాటిని పరిశీలించిన తర్వాతే ఈ కేసుపై తదుపరి చర్యలు తీసుకుంటామని భారత్ ఇప్పటికే పలుమార్లు కెనడాకు స్పష్టం చేసింది.

### నాటో దేశాలపై దాడి చేయం..

# కానీ ఎఫ్-16 విమానాలను కూల్చేస్తాం: పుతిన్



మాస్కో: నాటో దేశాలపై రష్యా దాడి చేస్తుందనే వాదనను ఆ దేశాధ్యక్షుడు పుతిన్ ఖండించారు. కానీ, ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాలు ఎఫ్-16 యుద్ధ విమానాలను అందజేస్తే మాత్రం వాటిని కూల్చేస్తామని స్పష్టం చేశారు. బుధవారం టోర్జోక్ ప్రాంతంలో ఉన్న రష్యా వైమానిక స్థావరాన్ని ఆయన సందర్శించారు. అక్కడి పైలట్లతో ముచ్చటించిన ఆయన కొద్దిసేపు సైనిక 'హెలికాప్టర్‌లోని సిమ్యులేటర్‌లో కూర్చుని దాన్ని పరిశీలించారు. "1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైన తర్వాత అమెరికా నాయకత్వంలోని సైనిక కూటమి రష్యా వైపుగా విస్తరించింది. కానీ, నాటో దేశాలపై దూకుడుగా వ్యవహరించాలనే ఆలోచన మాకు లేదు. పోలండ్, చెక్ రిపబ్లిక్‌లపై రష్యా దాడి చేస్తుందని పశ్చిమ దేశాలు పిచ్చి వాదన చేస్తున్నాయి. వాషింగ్టన్‌తో మాస్కో సంబంధాలు ఇంతవరకూ దిగజారలేదు. ఒకవేళ ఉక్రెయిన్‌కు మద్దతుగా అమెరికా సైన్యాన్ని పంపినా, ఎఫ్-16లను ఇచ్చినా వాటిని కూల్చివేయడం ఖాయం. పొరుగు దేశాల నుంచి రష్యాను లక్ష్యంగా చేసుకున్నా... అమెరికా కోసం ఆ దేశాలు మూల్యం చెల్లించుకోవాల్సిందే" అని పుతిన్ వెల్లడించారు. దాదాపు రెండేళ్ల నుంచి రష్యాతో ఉక్రెయిన్ యుద్ధం చేస్తోంది. మాస్కోతో పోరాటంలో ఎఫ్-16ల అవసరం ఉందని కీవ్ చెబుతోంది. పొరుగున ఉన్న బెల్జియం, డెన్మార్క్ నార్వే, నెదర్లాండ్స్ దేశాలు వాటిని తమకు అందజేయాలని కోరింది. ఎఫ్-16లను ఉక్రెయిన్‌కు ఇచ్చేందుకు అమెరికా అంగీకరించడంతో నెదర్లాండ్స్, డెన్మార్క్‌లు ముందుకొచ్చాయి. త్వరలో ఉక్రెయిన్ పైలట్లు శిక్షణ తీసుకోనున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి దిమిత్రో కులేబా తెలిపారు. ఈ నేపథ్యంలోనే పుతిన్ వ్యాఖ్యలు చేశారు.

# కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాల స్తంభనపై స్పందించిన అమెరికా



న్యూయార్క్: ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టుపై స్పందించి భారత్ నుంచి సమన్లు అందుకున్న అమెరికా తాజాగా కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలపైనా అనవసర వ్యాఖ్యలు చేసింది. కేజ్రీవాల్ అరెస్టు విషయంలో స్పందించడంపై భారత్ అభ్యంతరం వ్యక్తం చేయడం పట్ల మాట్లాడుతూ ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ కాంగ్రెస్ ప్రస్తావననూ తీసుకొచ్చారు. ఈ కేసుల్లో నిష్పాక్షిక, పారదర్శక, కాలావధితో కూడిన విచారణను తాము కోరుకుంటున్నామంటూ మన దేశ అంతర్గత విషయాల్లో అనవసరంగా జోక్యం చేసుకునే ప్రయత్నం చేశారు. "ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకునేలా తమ బ్యాంకు ఖాతాలను పన్ను విభాగం స్తంభింపజేసిందంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలూ మా అవగాహనలో ఉన్నాయి. అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు సహా ఈ కేసులన్నింటిలో తీసుకుంటున్న చర్యలను మేం నిశితంగా గమనిస్తాం" అని మిల్లర్ వ్యాఖ్యానించారు. కేజ్రీవాల్ అరెస్టుపై వాషింగ్టన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం భారత్ తీవ్ర నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ఢిల్లీలోని అమెరికా తాత్కాలిక డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ గ్లోరియా బెర్బేనాకు విదేశీ వ్యవహారాల శాఖ ఈ మేరకు సమన్లు జారీ చేసింది. దక్షిణ బ్లాకులోని విదేశాంగశాఖ కార్యాలయంలో 80 నిమిషాల పాటు అధికారులతో ఆమె సమావేశమయ్యారు. దౌత్య సంబంధాల్లో ఆయా దేశాలు ఇతరుల సార్వభౌమాధికారం, అంతర్గత వ్యవహారాలను గౌరవించాలని తాము భావిస్తున్నామని భారత్ తెలిపింది. దీనిపై అమెరికా తిరిగి స్పందిస్తూ కాంగ్రెస్ ఖాతాల ప్రస్తావననూ తీసుకురావడం గమనార్హం. భారత్‌లోని ప్రతిపక్ష నేత అరెస్టుకు సంబంధించిన నివేదికలను నిశితంగా పరిశీలిస్తున్నామని, ఈ కేసులో పారదర్శక విచారణను ప్రోత్సహిస్తున్నామని అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మంగళవారం ఓ ప్రశ్నకు బదులిచ్చారు. అంతకు ముందు జర్మనీ సైతం కేజ్రీవాల్ అరెస్టుపై ఓ ప్రకటన విడుదల చేసింది. తాజాగా కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలపైనా అగ్రరాజ్యం స్పందించింది. ఇలా మన అంతర్గత వ్యవహారాలపై ఇతర దేశాలు స్పందించడాన్ని ఢిల్లీ తీవ్రంగా పరిగణిస్తోంది. ఎప్పటికప్పుడు దీటుగా బదులిస్తోంది.

# అర్జెంటీనాలో 70 వేల మంది ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు

- ప్రభుత్వ ఖర్చుపైనా కోతలు
- ఆర్థిక వ్యవస్థ మెరుగుదలకు అధ్యక్షుడి కఠిన నిర్ణయాలు



దిగజారిన ఆర్థిక వ్యవస్థను మెరుగుపరించేందుకు అర్జెంటీనా అధ్యక్షుడు జెవియర్ మెయిలీ కఠిన నిర్ణయాల బాట పట్టాడు. ప్రభుత్వ ఉద్యోగాల్లో 70వేల మందిని ఒకేసారి తొలగించాలని నిర్ణయించారు. అర్జెంటీనాలో మొత్తం ప్రభుత్వ ఉద్యోగులు 35లక్షల మంది ఉండగా అందులో 70వేల మంది తక్కువ సంఖ్యే అయిన ప్పటికీ ఒక్కసారిగా ఇంతమందిని తొలగించడంపై వ్యతిరేకత వ్యక్తమౌతోంది. ఉద్యోగ సంఘాలు ఇప్పటికే ఆందోళన బాట పట్టాయి. ఉద్యోగులను తొలగించడం తోపాటు ప్రభుత్వ ఖర్చుపైనా కోతలు విధించారు. అవినీతి మయంగా మారాయంటూ దాదాపు 2 లక్షల ప్రభుత్వ ప్రణాళికలను రద్దు చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వాల్సిన నిధులను నిలిపేశారు.

# భారత సంతతి వైద్యురాలికి బాసటగా ఎలన్ మస్క్

### కోర్టు ఫీజులు చెల్లిస్తామని వెల్లడి

వాషింగ్టన్: కరోనా మహమ్మారి తీవ్ర స్థాయిలో విజృంభిస్తున్న రోజులవి. ప్రపంచమంతా స్తంభించిపోయింది. దీంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారి కష్టాలను చూసి కెనడాలోని ఓ వైద్యురాలు అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పారు. దీంతో ఆమె తీవ్ర విమర్శలపాలయ్యారు. వైద్యవర్గాలు సైతం ఆమెను తప్పుబట్టాయి. కోర్టులో దావా వేశాయి. ఫలితంగా ఇప్పుడామె ఆ ఫీజులు భరించలేక నిధులను సమీకరించాల్సిన దుస్థితి తలెత్తింది. ఆమెకు బిలియనీర్ ఎలాన్ మస్క్ మద్దతుగా నిలిచారు.

### ఇంతకీ ఎవరామె?

కరోనా వ్యాప్తిని అరికట్టడంలో భాగంగా కెనడా ప్రభుత్వం 2020లో కఠిన లాక్‌డౌన్లు విధించింది. అనంతరం వ్యాక్సినేషన్‌ను తప్పనిసరి చేసింది. దీంతో సామాన్యులు ఇబ్బంది పడటంతో భారత సంతతి వైద్యురాలు కుల్విందర్ కౌర్ గిల్ ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించారు. ఎక్స్ వేదికగా ఆమె అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దీంతో వైద్యవర్గాలు, మీడియా ఆమెపై కోర్టుకు వెళ్లాయి. దీన్ని సవాల్ చేసిన కుల్విందర్... తనపై కావాలనే కుట్రపూరితంగా బురద జల్లుతున్నారని న్యాయస్థానంతో దావా వేరు. దీనిపై విచారణ జరిపిన కోర్టు ఆమెను తప్పుబట్టింది. విమర్శకుల గళాన్ని ఆమె అణచివేసేలా ఉందంటూ దావాను కొట్టివేసింది. వారి లీగల్ ఖర్చులన్నీ కలిపి మూడు లక్షల కెనడా డాలర్లు (సుమారు రూ.1.85 కోట్లు) చెల్లించాలని ఆదేశించింది. దీనికి ఈ మార్చి 31 గడువుగా విధించింది. ఇప్పటి వరకు న్యాయపరమైన చిక్కులు ఎదుర్కోవడానికే తాను సంపాదించిందంతా ఖర్చయిపోయిందని కుల్విందర్ వాపోయారు. పైగా అప్పులు కూడా చేయాల్సి వచ్చిందని తెలిపారు. కోర్టు విధించిన జరిమానా చెల్లించడానికి ఆన్‌లైన్ వేదికగా నిధుల సమీకరణను ప్రారంభించారు. ఆమెకు దాతలు మద్దతుగా నిలిచారు. ఇప్పటి వరకు రెండు లక్షల కెనడా డాలర్లకు పైగా సమకూర్చారు. ఈ విషయం ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్ దృష్టికి వెళ్లింది. వాక్ స్వాతంత్ర్యాన్ని రక్షించడంలో భాగంగా ఆమెకు సాయం చేస్తానని ముందుకొచ్చారు. మిగిలిన మొత్తాన్ని





తాను అందజేస్తానని హామీ ఇచ్చారు.తమ ప్లాట్‌ఫామ్‌పై ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకించిన కుల్విందర్‌కు వేధింపులు ఎదురవుతున్నాయని ఎక్స్ ఓ ప్రకటనలో పేర్కొంది. పైగా తమ పాత యాజమాన్యం ఆమె అభిప్రాయాలను సెన్సార్ చేసిందని తెలిపింది. "కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ అండ్ సర్జన్స్ ఆఫ్ ఓంటారియో' విచారణ, క్రమశిక్షణా చర్యల వల్ల ఆమె వృత్తిగత జీవితం పైనా ప్రతికూల ప్రభావం పడిందని చెప్పింది. ఈ నేపథ్యంలో మూడు లక్షల కెనడా డాలర్లు చెల్లించడానికి కావాల్సిన మిగిలిన సొమ్మును అందజేస్తామని హామీ ఇచ్చింది.


హామీలు తప్పిన జగన్‌ను ప్రశ్నించే...
ప్రజాగళం
మార్చి 29, 2024 తేదీన
నంద్యాల, నెల్లూరు జిల్లాలలో
ప్రజాగళం సభలు
ఉదయం 11 గంటలకు
బనగానపల్లె
మధ్యాహ్నం 2 గంటలకు
కావలి
సాయంత్రం 5 గంటలకు
ఉదయగిరి
రండి...
తరలిరండి!
ప్రజాగళం సభలను విజయవంతం చేయండి!!